నిజం చెపుతాం

Nijam Cheputham

తెలుగు దినపత్రిక

సూర్యాపేట | శుక్రవారం | 27-09-2024 | ఎడిటర్: కామళ్ల కాంతయ్య | సంపుటి: 3 | సంచిక: 214 | పేజీలు: 4 | వెల: రూ.1/-

బీజేపీ, కాంగ్రెస్‌లపై అరవింద్ కేజ్రీవాల్ తీవ్ర విమర్శలు

బీజేపీ, కాంగ్రెస్ పార్టీలపై ఆమ్ ఆద్మీ పార్టీ అధినేత, మాజీ సీఎం కేజ్రీవాల్ తీవ్రస్థాయిలో మండిపడ్డారు. త్వరలో ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలు ఉన్నాయి. ఇప్పటికే బీజేపీ 29 మందితో తొలి జాబితాను విడుదల చేసింది. అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో కేజ్రీవాల్ సంచలన ఆరోపణలు చేశారు. అసెంబ్లీ ఎన్నికల్లో రెండు జాతీయ పార్టీలు కుమ్మక్కయ్యాయని ఆరోపించారు. పంజాబ్‌లో ఆమ్ ఆద్మీ ప్రభుత్వం.

తమిళనాడులో ఘోర ప్రమాదం...

తమిళనాడులో ఘోర ప్రమాదం జరిగింది. బాణసంచా ఫ్యాక్టరీలో పేలుడు సంభవించింది. శనివారం తెల్లవారుజామున జరిగిన ఈ పేలుడులో ఆరుగురు కార్మికులు అక్కడికక్కడే చనిపోయారు. మరికొంతమంది కార్మికులు గాయపడ్డారు. విదుర్ నగర్ జిల్లాలోని సాతూర్ గ్రామంలో చోటుచేసుకుందీ ఘోర ప్రమాదం.

8న ఏపీలో ప్రధాని మోదీ పర్యటన

- విశాఖలో ఏయూ ఇంజినీరింగ్ కాలేజి మైదానంలో సభకు హాజరు
- వివిధ ప్రాజెక్టులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేయనున్న ప్రధాని

జనవరి04,(నిజం చెపుతాం) ప్రధాని నరేంద్ర మోదీ ఏపీకి రానున్నారు. ఈ నెల 8న మోదీ విశాఖలో పర్యటించనున్నారు. జనవరి 8 సాయంత్రం 4.15 గంటలకు ఆయన విశాఖ చేరుకుంటారు. సిరిపురం నుంచి ఆంధ్రా యూనివర్సిటీ ఇంజినీరింగ్ కాలేజి మైదానం వరకు నిర్వహించే రోడ్ షోలో పాల్గొంటారు. అనంతరం, ఏయూ ఇంజినీరింగ్ కాలేజ గ్రౌండ్ లో నిర్వహించే భారీ సభలో పాల్గొంటారు. ఈ సభ గంట పాటు జరగనుంది. ఈ సందర్భంగా వివిధ ప్రాజెక్టులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేయనున్నారు. అనంతరం, అదే రోజు రాత్రి 7 గంటలకు విశాఖ నుంచి భువనేశ్వర్ బయల్దేరనున్నారు.

ప్రతి సోమవారం ఫిర్యాదులు స్వీకరిస్తాం...

- ఆధారాలతో రావాలి: హైడ్రా కమిషనర్ రంగనాథ్
- ఉదయం 11 నుంచి సాయంత్రం 5 వరకు ఫిర్యాదులను స్వీకరిస్తామని వెల్లడి
- మధ్యలో 2 నుంచి 3 గంటల వరకు బ్రేక్!
- ప్రాధాన్యతా క్రమంలో సమస్యలను పరిష్కరిస్తామని హామీ

హైదరాబాద్,జనవరి04,(నిజం చెపుతాం) అక్రమ నిర్మాణాలకు సంబంధించి హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ కీలక నిర్ణయం తీసుకున్నారు. ఇక నుంచి ప్రతి సోమవారం హైదరాబాద్ నగర ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరించనున్నారు. హైదరాబాద్‌లోని హైడ్రా కార్యాలయం ఉన్న బుద్ధ భవన్‌లో ప్రతి సోమవారం ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు, ఆ తర్వాత 3 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఫిర్యాదులు స్వీకరించనున్నట్లు తెలిపారు. అయితే ఫిర్యాదుదారుడు ఫిర్యాదు చేసే ముందు పూర్తి ఆధారాలు, వివరాలతో రావాలని సూచించారు. ఈ విషయంలో అనుమానాలు ఉంటే హైడ్రా కార్యాలయాన్ని సంప్రదించవచ్చని చెప్పారు. 040-29565758, 040-29560596 నెంబర్లకు ఫోన్ చేసి కూడా అనుమానాలు నివృత్తి చేసుకోవచ్చన్నారు. ప్రాధాన్యతా క్రమంలో సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తామన్నారు.

సంక్రాంతికి ప్రత్యేక బస్సులు..

ఆ బస్సుల్లో మాత్రమే ఉచిత ప్రయాణం: టీజీఆర్టీసీ

హైదరాబాద్,జనవరి04,(నిజం చెపుతాం) సంక్రాంతి పండుగ సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం 6,432 ప్రత్యేక బస్సులను నడపనుంది. ఈ మేరకు టీజీఎస్ఆర్టీసీ నిర్ణయించింది. పండుగ సందర్భంగా సొంతూళ్లకు వెళ్లే వారి కోసం టీజీఎస్ఆర్టీసీ ప్రత్యేక ఏర్పాట్లు చేసింది. 557 సర్వీసులకు ముందస్తు రిజర్వేషన్ సౌకర్యం కల్పించింది. ఈ పండుగ రోజుల్లో పల్లె వెలుగు, ఎక్స్‌ప్రెస్, సిటీ ఆర్డినరీ, మెట్రో ఎక్స్‌ప్రెస్ బస్సుల్లో మహాలక్ష్మి పథకంలో భాగంగా మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం అమల్లో ఉంటుందని టీజీఎస్ఆర్టీసీ తెలిపింది. సంక్రాంతి ప్రత్యేక బస్సుల్లో మాత్రం 50 శాతం అదనపు ఛార్జీలు వసూలు చేయనున్నట్లు తెలిపింది. రోజువారీ బస్సుల్లో అదనపు ఛార్జీలు ఉండవని స్పష్టం చేసింది.

- మూడు గంటల పాటు తెలంగాణ కేబినెట్ సమావేశం
- వ్యవసాయ యోగ్యత కలిగిన భూములకు రైతు భరోసా ఇస్తామని వెల్లడి
- వ్యవసాయ యోగ్యత లేని భూములకు ఇవ్వబోమని స్పష్టీకరణ
- భూమి లేని రైతు కుటుంబాలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ఇస్తామన్న సీఎం రేవంత్ రెడ్డి

వ్యవసాయ యోగ్యత కలిగిన భూములకు రైతు భరోసా

హైదరాబాద్,జనవరి04,(నిజం చెపుతాం) రాళ్లు, రప్పలు, గుట్టలు, రోడ్లు, పరిశ్రమలకు ఇచ్చిన భూములు, రియల్ ఎస్టేట్ వెంచర్లు కలిగిన భూములకు రైతు భరోసా ఇవ్వబోమని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ఈరోజు సచివాలయంలో సీఎం అధ్యక్షతన తెలంగాణ కేబినెట్ సమావేశం జరిగింది. సచివాలయంలో మూడు గంటల పాటు ఈ కేబినెట్ సమావేశం జరిగింది. అనంతరం నిర్వహించిన పత్రికా సమావేశంలో రైతు భరోసాపై సీఎం రేవంత్ రెడ్డి కీలక ప్రకటన చేశారు. స్పష్టంగా చెబుతున్నామని, వ్యవసాయ యోగ్యత లేని భూములకు మాత్రం రైతు భరోసా వర్తించదన్నారు. వ్యవసాయ భూములకు మాత్రం ఎలాంటి షరతులు లేకుండా రైతు భరోసా ఇవ్వనున్నట్లు చెప్పారు.

భూమి లేకుంటే ఇందిరమ్మ ఆత్మీయ భరోసా..

రైతు భరోసా కింద సంవత్సరానికి ఎకరాకు రూ.12 వేలు ఇస్తామన్నారు. వ్యవసాయ యోగ్యం కలిగిన భూములన్నింటికి రైతు భరోసా కింద నిధులు ఇస్తామని స్పష్టం చేశారు. భూమిలేని వ్యవసాయ కుటుంబాలకు ఏడాదికి రూ.12 వేల సాయం అందిస్తామన్నారు. భూమిలేని రైతు కుటుంబాలకు 'ఇందిరమ్మ ఆత్మీయ భరోసా' కింద రూ.12 వేలు ఇవ్వాలని కేబినెట్ నిర్ణయించిందన్నారు. గతంలో పరిశ్రమలకు భూములు ఇచ్చి ధరణి లోపాల కారణంగా రైతుబంధు తీసుకున్న సందర్భాలు ఉన్నాయని... కానీ వారే ముందుకు వచ్చి వివరాలు చెప్పాలన్నారు. కొన్నేళ్లుగా రేషన్ కార్డు సమస్యగా మారిందన్నారు. రేషన్ కార్డులు లేని వారికి కొత్త రేషన్ కార్డులు ఇవ్వాలని కేబినెట్ నిర్ణయించినట్లు చెప్పారు. ఈ కేబినెట్ సమావేశం ప్రధానంగా మూడు అంశాలపై చర్చించిందని... వాటికి సానుకూలంగా నిర్ణయం తీసుకుందన్నారు. ఈ మూడు అంశాలను ప్రజలకు చేరవేయాలన్నారు. జనవరి 26 నుంచి అన్ని పథకాలను అమలు చేస్తామని హామీ ఇచ్చారు.

కొత్త సంవత్సరంలో ఇదే మొదటి మీడియా సమావేశం..

2025 కొత్త సంవత్సరంలో ఇదే మొదటి పత్రికా సమావేశమని రేవంత్ రెడ్డి తన మీడియా సమావేశం ఆరంభంలో అన్నారు. అందరికీ కొత్త సంవత్సర శుభాకాంక్షలు చెప్పారు. రైతులకు కొత్త ఏడాదిలో మంచి జరగాలని కోరుకుంటున్నామని, వారిని ఆదుకోవాలని నిర్ణయించామన్నారు. వ్యవసాయం దండగ కాదని... పండుగ చేయాలని తమ ప్రభుత్వం పని చేస్తోందన్నారు.

అందుకే అసెంబ్లీ ఎన్నికల్లో ఓడిపోయాం..

కేసీఆర్ దేశాన్ని శాసించే రోజులు వస్తాయి: కేటీఆర్

- పరిపాలన చేతకాక తెలంగాణ దివాళా తీసిందంటున్నారని ఆగ్రహం
- దెబ్బతిన్నది మేడిగడ్డ బ్యారేజీ కాదు... రేవంత్ రెడ్డి బుర్ర అని మండిపాటు

హైదరాబాద్,జనవరి04,(నిజం చెపుతాం) అతి విశ్వాసం, చిన్న చిన్న తప్పిదాల కారణంగా అసెంబ్లీ ఎన్నికల్లో ఓడిపోయామని, కేసీఆర్ దేశాన్ని శాసించే రోజులు వస్తాయని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ఏడాది అవుతున్నా... కాంగ్రెస్ నేతలు ఇంకా కేసీఆర్ పేరే తలుస్తున్నారని విమర్శించారు. పరిపాలన చేయడం చేతకాక... రాష్ట్రం దివాళా తీసిందని కాంగ్రెస్ నేతలు అంటున్నారని ధ్వజమెత్తారు. కాంగ్రెస్ పార్టీకి పరిపాలన చేతకావడం లేదన్నారు. మేడిగడ్డ బ్యారేజీ దెబ్బతిన్నదని అంటున్నారని... కానీ అసలు దెబ్బతిన్నది రేవంత్ రెడ్డి బుర్ర అన్నారు. సిరిసిల్లలో ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... కాంగ్రెస్ ఆరు గ్యారంటీల్లో అర గ్యారంటీ మాత్రమే అమలు అయిందన్నారు. రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ వంద శాతం అమలైతే రాజకీయ సన్యాసం తీసుకుంటానని అసెంబ్లీ సాక్షిగా చెప్పానని గుర్తు చేశారు. కానీ రుణమాఫీ కాలేదన్నారు. సర్వశిక్షా అభియాన్ ఉద్యోగులు రెగ్యులరైజేషన్ కోసం వేచి చూస్తున్నారని తెలిపారు.

ఆస్తి హక్కుపై సుప్రీంకోర్టు తీర్పు

- తల్లిదండ్రులను నిర్లక్ష్యం చేస్తే వారి ఆస్తిని పొందలేరని వ్యాఖ్య
- వృద్ధుల రక్షణ కోసం 2007లో 'తల్లిదండ్రుల, వృద్ధుల సంరక్షణ, పోషణ చట్టం'
- ఓ కేసులో కుమారుడికి ఇచ్చిన గిఫ్ట్ డీడ్ ను రద్దు చేసిన సుప్రీం

న్యూఢిల్లీ,జనవరి04,(నిజం చెపుతాం) తల్లిదండ్రుల నుంచి వారసత్వంగా ఆస్తులు తీసుకునే హక్కుతో పాటు వృద్ధాప్యంలో వారి బాగోగులు చూసుకోవాల్సిన బాధ్యత కూడా బిడ్డలకు ఉంటుందని అత్యున్నత న్యాయస్థానం స్పష్టం చేసింది. బాధ్యతను విస్మరిస్తే హక్కును పొందజాలరని తేల్చిచెప్పింది. జన్మనిచ్చిన వారిని నిర్లక్ష్యం చేసే బిడ్డలు ఆస్తి పొందలేరని చెప్పింది. వృద్ధుల సంరక్షణ కోసం 'తల్లిదండ్రుల, వృద్ధుల సంరక్షణ, పోషణ చట్టం 2007' ప్రకారం ట్రైబ్యునళ్లు ఏర్పాటయ్యాయని సుప్రీం గుర్తుచేసింది. బిడ్డల నిరాదరణకు గురైన తల్లిదండ్రులకు సంబంధించిన కేసులను ఈ ట్రైబ్యునళ్లు సత్వర విచారణ జరుపుతాయని పేర్కొంది. ఆస్తిపై హక్కులను తిరిగి కన్నవారికి దక్కేలా ఆదేశించే అధికారం కూడా ఈ ట్రైబ్యునళ్లకు ఉంటుందని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది.

తెలంగాణలో మరో కాలేజీలో అమ్మాయిల వాష్‌రూంలో వీడియో రికార్డింగ్ కలకలం

- మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని పాలిటెక్నిక్ కాలేజీలో ఘటన
- మొబైల్‌తో వీడియోలు రికార్డ్ చేస్తున్నట్లు గుర్తించిన విద్యార్థినులు
- విచారణ జరిపి నిందితుడిని అదుపులోకి తీసుకున్న పోలీసులు

మహబూబ్ నగర్,జనవరి04,(నిజం చెపుతాం) తెలంగాణలో మరో కాలేజీలో అమ్మాయిల వాష్ రూంలో వీడియో కలకలం చెలరేగింది. ఇప్పటికే హైదరాబాద్‌లోని కండ్లకోయ నీఎంఆర్ కాలేజీలో బాత్రూంలో వీడియోల చిత్రీకరణ సంచలనం రేపింది. తాజాగా, మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కాలేజీలో కెమెరా కలకలం సృష్టించింది. ఈ కాలేజీలోని గర్ల్స్ టాయిలెట్‌లో మొబైల్ కెమెరాను పెట్టారు.

➢ మిగతా 4వ పేజీలో..

మంచు తెరల చాటున ఉత్తర భారతం..



న్యూఢిల్లీ,జనవరి04,(నిజం చెపుతాం) గత రెండు రోజులుగా మంచు తెరల చాటున ఉన్న ఉత్తర భారతదేశంలో పరిస్థితులు అదే విధంగా కొనసాగుతున్నాయి. ఇవాళ (శనివారం) కూడా తీవ్రమైన చలితో పాటు దట్టమైన పొగమంచు కురుస్తోంది. శనివారం ఉదయం విజిబిలిటీ కనిష్ఠ స్థాయికి పడిపోయింది. రెండు మూడు మీటర్ల దూరం కూడా స్పష్టంగా కనిపించే పరిస్థితి లేదు. దీంతో ఉత్తర భారత రాష్ట్రాలలో రవాణా వ్యవస్థ అస్తవ్యస్తమైంది. ఎయిర్‌పోర్టులో రన్‌వేపై విజిబిలిటి మూడు మీటర్ల కంటే ఎక్కువ లేకపోవడంతో వందలాది విమాన సర్వీసులు రద్దవుతున్నాయి.

చైనాలో కొత్త వైరస్ వ్యాప్తి...

➢ తెలంగాణ ప్రభుత్వం కీలక ప్రకటన

- ఫ్లూ లక్షణాలు ఉంటే మాస్కులు ధరించాలని సూచన
- ఇప్పటి వరకు ఎలాంటి హెచ్ఎంపీవీ వైరస్ కేసులు నమోదు కాలేదని వెల్లడి
- జలుబు, దగ్గు లక్షణాలు ఉంటే సమూహాలకు దూరంగా ఉండాలని సూచన

హైదరాబాద్,జనవరి04,(నిజం చెపుతాం) చైనాలో హెచ్ఎంపీవీ వైరస్ వ్యాపిస్తోందంటూ కథనాలు వస్తున్న నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వం అప్రమత్తమైంది. ఫ్లూ లక్షణాలు ఉన్నవారు మాస్కులు ధరించాలని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ సూచించింది. ఇప్పటి వరకు రాష్ట్రంలో ఎలాంటి హెచ్ఎంపీవీ వైరస్ కేసులు నమోదు కాలేదని తెలిపింది. జలుబు, దగ్గు లక్షణాలు ఉన్నవారు సమూహాలకు దూరంగా ఉండాలని సూచన చేసింది.

నారాయణపురం మండల ఎస్పై జగన్ కి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన ఐఎన్టియుసి నాయకులు

సంస్థాన్ నారాయణపురం,జనవరి4,(నిజంచెపుతాం): సంస్థాన్ నారాయణపురం మండలం ఐఎన్టియుసి మండల కమిటీ ఆధ్వర్యంలో స్థానిక ఎస్పై జగన్ కి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతు అనంతరం ఎస్పై జగన్ కి ఐఎన్టీయూసి నాయకులు శాలువాతో సత్కరించడం జరిగింది.ఎస్పై జగన్ నాయకులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఐఎన్టీయూసీ మండల శాఖ అధ్యక్షులు చెక్క నరసింహ మునుగోడు నియోజకవర్గం అధ్యక్షులు ఎస్కే బడే సాబ్,నారయణపూరం మండలం కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు నయీం షరీఫ్,కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు షేక్ కైసర్,మాజీ ఉప సర్పంచ్ మైలారం రాములు,మాజీ ఐఎన్టీయూసీ మాజీ గ్రామ శాఖ అధ్యక్షులు చెక్క విజయ్,ముకేష్ యాదవ్, కిరణ్,నవీన్,కిరణ్,తదితరులు పాల్గొన్నారు.

విద్యారంగ సమస్యలు పరిష్కరించడంలో ప్రజల ప్రజాపాలన ప్రభుత్వం విఫలమైంది...

- ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి లావుడియా రాజు

చౌటుప్పల్,జనవరి 4(నిజం చెపుతాం):కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది గడుస్తున్న విద్యారంగ సమస్యలను పరిష్కరించకుండా, రాష్ట్రంలో విద్యాశాఖ మంత్రిని కేటాయించకుండా కాలయాపన చేస్తుందని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి లావుడియా రాజు డిమాండ్ చేశారు.. శనివారం రోజున చౌటుప్పల్ మండలంలోని కందాల రంగారెడ్డి భవనంలో ఎస్ఎఫ్ఐ చౌటుప్పల్ మండల కమిటీ సమావేశం మండల కమిటీ మధు అధ్యక్షతన నిర్వహించారు. సమావేశానికి ముఖ్యఅతిథిగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి లావుడియా రాజు హాజరై మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం గడుస్తున్నా గాని ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్నట్లుగా ఉన్నది రాష్ట్రంలో విద్యాశాఖ మంత్రిని కేటాయించకుండా కాలయాపన చేస్తుందని, అదేవిధంగా మండలానికి ఇంటిగ్రేషన్ పాఠశాలను ఏర్పాటు చేస్తామన్నారు.దాని ఊసు ఎత్తడం లేదు అదేవిధంగా పెండింగ్ లో ఉన్నటువంటి 8300 కోట్లు పెండింగ్ లో ఉన్నాయన్నారు. విడుదల చేయడంలో పూర్తిగా విఫలమైందని, చౌటుప్పల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల కలగానే మిగిలిపోయిందని, అదేవిధంగా గురుకులాల్లో ప్రభుత్వ హాస్టల్లో రోజుకో ఫుడ్ పాయిజన్ జరుగుతున్నా గాని ప్రభుత్వం చూసి చూడనట్లు వివరిస్తున్నారు పేరుకే కాస్మోటిక్ చార్జీలు పెంచినమని చెప్పుకుంటారా?ప్రభుత్వం ఆచరణ చూసుకుంటే ఎక్కడ కూడా అమలయ్యే పరిస్థితి లేదు, ప్రభుత్వ విద్యారంగాన్ని బలోపేతం చేయాలని,రాష్ట్రంలో నూతన విద్యా విధానాన్ని రద్దుచేసి అసెంబ్లీలో తీర్మానం చేయాలని,అసెంబ్లీ సమావేశంలో విద్యారంగానికి 15 శాతం నిధులు కేటాయించాలని, ప్రభుత్వ పాఠశాల సమస్యలను పరిష్కరించాలని, ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయాలని,20 రోజులుగా ధర్నాలు చేస్తున్న సమగ్ర విద్య ఉద్యోగుల సమస్యలను త్వరగా పరిష్కరించి, విద్యార్థులకు చదువుకు ఆటంకం కలగకుండా చూడాలని విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.చౌటుప్పల్ లో డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయబోతే జిల్లా మంత్రి అయినటువంటి కోమటిరెడ్డి వెంకటరెడ్డిని అడ్డుకుంటామని హెచ్చరించారు. ప్రభుత్వం వెంటనే స్పందించి విద్యాసంగా ఉన్నటువంటి సమస్యలను పరిష్కరించాలని లేనియెడల

జిల్లా వ్యాప్తంగా విద్యార్థులను సమీకరించి పెద్ద ఎత్తున నిరసనలు చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు పల్లె శివకుమార్,మండల ఉపాధ్యక్షులు శ్రీనివాస్,మండల కమిటీ సభ్యులు మధు,మనోజ్, ప్రకాష్,శ్రవణ్,వరుణ్,తదితరులు పాల్గొన్నారు.

జిల్లా కలెక్టర్ కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన పగడాల సైదులు యాదవ్

తిరుమలగిరి(సాగర్): జనవరి 4(నిజం న్యూస్) నల్లగొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి కి నూతన సంవత్సర సందర్భంగా తిరుమలగిరి సాగర్ మండల కేంద్రానికి చెందిన ప్రజా సేవకుడు, సామాజిక కార్యకర్త పగడాల సైదులు యాదవ్(సైదన్న) కలెక్టర్ కి మొక్కను అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం తిరుమలగిరి సాగర్ నూతన మండలం అయినందున ప్రభుత్వ కార్యాలయాలకు, గురుకుల పాఠశాలలకు, హాస్టళ్లకు స్థలాలు లేనందున వెంటనే చొరవ తీసుకొని స్థలాలను కేటాయించి భవనాలను నిర్మించాలని కలెక్టర్ కి విజ్ఞప్తి చేశారు.

విద్యా వైద్యానికే మా మొదటి ప్రాధాన్యత..

- ప్రతి గ్రామంలో సబ్ సెంటర్ ఊరి మధ్యలో ఉంటే ప్రజలకు అందుబాటులో ఉంటుంది
- ప్రజలు ప్రైవేటు ఆసుపత్రులు ఆర్ఎంపీలను ఆశ్రయించడం వల్ల ఆర్థికంగా నష్టపోతున్నారు
- ఈ సంవత్సరం నుండి సబ్ సెంటర్లు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో పేషంట్ల సంఖ్య పెరగాలి
- బిఆర్ఎస్ ప్రభుత్వం పేదల ఆరోగ్యాన్ని గాలికి వదిలేసింది
- ప్రభుత్వ వైద్యం అంటే ప్రజల్లో నమ్మకం పోతుంది ప్రజలకు నమ్మకం కలిగేలా పనిచేయాలి
- మీకు కావలసిన అన్ని రకాల సదుపాయాలు మంజూరీలు(శాంక్షన్స్) నేను చూసుకుంటాను

- వైద్యశాఖ సమీక్షలో కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి

మునుగోడు జనవరి 04 (నిజం న్యూస్): విద్యా వైద్యానికి మా మొదటి ప్రాధాన్యత అని మునుగోడు నియోజకవర్గ వ్యాప్తంగా ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రాలు , ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, కమ్యూనిటీ హెల్త్ సెంటర్స్, ఏరియా ఆసుపత్రులలో మెరుగైన వైద్య సేవ అందేలా చూడాలన్నారు మునుగోడు శాసనసభలు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి. మునుగోడు లోని తన వ్యక్తిగత క్యాంపు కార్యాలయంలో భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి తో కలిసి నల్గొండ యాదాద్రి భువనగిరి జిల్లాల వైద్యాధికారులతో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు.. మునుగోడు నియోజకవర్గంలో ఉన్న ఉన్న 52 ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రాలను పటిష్టపరిచి ప్రజలకు అందుబాటులోకి ప్రజా వైద్యాన్ని తీసుకురావాలన్నారు... వీటిని పటిష్టపరచడానికి కావలసిన మౌలిక సదుపాయాలను తాను కల్పిస్తానని.. ప్రజల్లో ప్రభుత్వ వైద్యంపై నమ్మకం కలిగేలా డాక్టర్లు వైద్యాధికారులు పనిచేయాలన్నారు... మునుగోడు నియోజకవర్గ వైద్యాన్ని మునుగోడు మోడల్ వైద్యం గా తీర్చిదిద్దాలని రాష్ట్రమంతా మునుగోడు మోడల్ వైద్యం గురించి చర్చించేలా పనిచేయాలన్నారు... దీనికిగాను నా వైపు నుండి నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న 52 ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రాలను పటిష్టపరచడంతో పాటు, నారాయణపూర్ నాంపల్లి మునుగోడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను కమ్యూనిటీ ఆరోగ్య కేంద్రాలుగా అప్గ్రేడ్ చేయడం, చండూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఏరియా ఆసుపత్రిగా మార్చడం, మర్రిగూడెం చౌటుప్పల్ లో ఉన్న కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ని పటిష్ట పరిచే విధంగా అన్ని రకాల అనుమతులు నిధులు తీసుకొస్తామన్నారు... రాబోయే కాలంలో మునుగోడు మోడల్ వైద్యం గురించి చర్చించుకునేలా ప్రతి ఒక్క వైద్య సిబ్బంది పనిచేయాలన్నారు....ప్రతి నెలలో ఒకసారి వైద్యం పై సమీక్ష చేస్తానని ప్రజా వైద్యం వైపు ప్రజలు మళ్లేలా చూడాలన్నారు..ఈ సమీక్ష సమావేశంలో నల్గొండ డిఎంహెచ్ఓ పుట్ల మధు, యాదాద్రి డిఎంహెచ్ఓ మనోహర్, నల్గొండ డి సి హెచ్ డాక్టర్ మాతృ, చండూరు డిప్యూటీ డిఎంహెచ్వో కళ్యాణ్ చక్రవర్తి, కమ్యూనిటీ హెల్త్ సెంటర్స్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల డాక్టర్లు పాల్గొన్నారు...

మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో ముఖ్యమంత్రి సహాయ నిధి

- కాంగ్రెస్ పార్టీ నాయకులు పగిల్ల శేఖర్

సంస్థాన్ నారాయణపురం,జనవరి 4,(నిజం చెపుతాం):సంస్థాన్ నారాయణపురం మండల పరిధిలోని లచ్చమ్మగూడెం గ్రామంలో జింకల శంకర్,లక్ష్మి కి మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో సిఎం రిలీఫ్ ఫండ్ చెక్ 49000,రూపాయలు స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పగిళ్ల శేఖర్,అలుగువెల్లి సుధాకర్ రెడ్డి,జక్కలి విక్రమ్,పాశం శంకర్ రెడ్డి, వి,యద్దయ్యరెడ్డి,వి.జంగయ్య,సిహెచ్ శివాజీ,కె.యాదగిరి రెడ్డి,సిహెచ్ యాదయ్య,తదితరులు,పాల్గొన్నారు.

రాష్ట్రంలో విద్యాశాఖ మంత్రిని కేటాయించాలి : జగన్ నాయక్

తుర్కపల్లి, జనవరి 04(నిజం చెపుతాం) : విద్యారంగ సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలమైందని, విద్యాశాఖ మంత్రిని కేటాయించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు ధర జగన్నాథ్ డిమాండ్ చేశారు.శనివారం తుర్కపల్లి మండలంలోని రాంపూర్ లో ప్రభుత్వ ఆదర్శ పాఠశాలలో ఎస్ఎఫ్ఐ సభ్యత నమోదు కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు దరావత్ జగన్ నాయక్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ... ప్రజాపాలన పేరుతో అధికారం వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం విద్యారంగంలో ఉన్నటువంటి సమస్యలు పరిష్కరించడంలో పూర్తిగా విఫలమైందని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో వచ్చి ఏడాది గడుస్తున్నా గాని రాష్ట్రంలో విద్యాశాఖ మంత్రి కేటాయించకుండా కాలయాపన చేస్తుందని అదేవిధంగా పెండింగ్లో ఉన్నటువంటి 8300 కోట్ల స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలని రాష్ట్రంలో విద్యారంగా సమస్యలను పరిష్కరించాలని ఖాళీగా ఉన్నటువంటి ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయాలని అదేవిధంగా రెగ్యులర్గా పాఠశాలకు హాజరు కాని ఉపాధ్యాయులపై చర్యలు తీసుకోవాలని, ప్రభుత్వ ఆదర్శ పాఠశాలలో సమస్యలను పరిష్కరించాలని, రెగ్యులార్ ఎంఈఓ ను కేటాయించాలని, రెగ్యులర్గా

హాస్టల్ కు తనిఖీ చేయని హాస్టల్ వార్డెన్ సస్పెండ్ చేయాలని అదేవిధంగా తుర్కపల్లి మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు అదేవిధంగా రాష్ట్రంలో నూతన విద్యా విధానాన్ని రద్దు చేసి అసెంబ్లీలో తీర్మానం చేయాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల కమిటీ సభ్యులు లావుడియ వెంకటేష్,రాంచరణ్,అభినష్,మనోజ్ శివ,అర్చన,మమత,సోనీ,చైతన్య,జైశ్రీ,కీర్తన,ప్రవలిక తదితరులు పాల్గొన్నారు.

సంక్రాంతి నుంచి రైతుల ఖాతాల్లో పెట్టుబడి సాయం

- కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు మునగాల రమణారెడ్డి

సంస్థాన్ నారాయణపురం,జనవరి 4,(నిజం చెపుతాం): సంక్రాంతి నుంచి రైతుభరోసా పెట్టుబడి సాయం స్కీమ్అమలు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం రెడీ అయింది అని కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు మునగాల రమణారెడ్డి ఒక ప్రకటనలో తెలియజేశారు.ఇందుకోసం రైతుల నుంచి దరఖాస్తులు స్వీకరించనుంది.మూడు రోజుల పాటు గ్రామ సభలు ఏర్పాటు చేసి అప్లికేషన్లను తీసుకోనున్నారు.రైతుభరోసా విధి విధానాలు ఖరారు చేసి రైతులకు పెట్టుబడి సాయం అందించనున్నారు అని ఆయన తెలియజేశారు.కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలన్నీ అమలు చేస్తుందని ప్రతిపక్షాలు అనవసర విమర్శలు చేస్తున్నారని ఆయన తెలియజేశారు.

పాఠశాల పూర్తి స్థాయి నిర్మాణానికి సహకారం కోరిన ఇబ్రహీంపూర్ గ్రామస్థులు

తుర్కపల్లి, జనవరి 04(నిజం చెపుతాం) : ఆలేరు ఎమ్మెల్యే,తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య ని కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపి,ఇబ్రాహీంపూర్ గ్రామ పాఠశాల భవనం పూర్తిస్థాయి నిర్మాణానికి సహకరించాలని కోరారు.దీనికి ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించినట్టు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపూర్ గ్రామ శాఖ అధ్యక్షులు నాగాయపల్లి శివరాములు, ఇబ్రహీంపూర్ గ్రామస్తులు కొండల్, కాంగ్రెస్ నాయకులు సామల శివప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ప్రీమియర్ ఎక్స్ ప్లోజివ్స్ కంపెనీలో భారీ పేలుడు

-ఒకరి మృతి, ముగ్గురికి తీవ్ర గాయాలు

-ఘటనా స్థలాన్ని పరిశీలించిన ప్రభుత్వ బీర్ల ఐలయ్య

-పూర్తిస్థాయి విచారణ చేసి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించిన ప్రభుత్వ ప్రభుత్వ విప్

యాదగిరిగుట్ట,జనవరి4(నిజంచెపుతాం)యాదగిరిగుట్ట మండలం పెద్ద కందుకూరు గ్రామం శివారులో ప్రీమియర్ ఎక్స్ ప్లోజివ్స్ కంపెనీలో ఘోర ప్రమాదం చోటుచేసుకుంది. శనివారం ఉదయం 9:40 ప్రాంతంలో భారీ పేలుడు సంభవించింది. ఈ ఘటనలో ఒక కార్మికుడు మృతి చెందగా మరో ముగ్గురికి తీవ్ర గాయాలు అయ్యాయి. మృతి చెందిన వ్యక్తి జనగామ జిల్లా బచ్చన్నపేట గ్రామానికి చెందిన కనకయ్య (50) మరణించారు మిగతా ముగ్గురిని ఆసుపత్రికి తరలించారు.మిగతా ఇద్దరికి భువనగిరిలో ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స అందిస్తున్నారు. విలేకరుల సమావేశంలో కంపెనీ డైరెక్టర్ దుర్గాప్రసాద్ వెల్లడించిన వివరాల ప్రకారం ఇవాళ ఉదయం 9:45 నిమిషాలకు ఘటన జరిగిందని ఘటన జరిగిన సమయంలో నలుగురు కార్మికులు ఉన్నారని ఈ బిల్డింగ్ లో ఎక్స్ ప్లోజివ్స్ వెమెంట్ విభాగంలో జరిగిందని భావిస్తున్నామని. ప్రెస్సింగ్ ఆపరేషన్ పూర్తిగా రిమోట్ ఆపరేషన్, వెమెంటు చేసే ప్రదేశంలోజరిగి అది మిగతా రూములకు వ్యాపించి పేలుడు సంభవించిందని అన్నారు. దురదృష్టవశాత్తు కనకయ్య ఆసుపత్రికి చేరే లోపే మృతి చెందాడని, మిగతా ముగ్గురు కార్మికులు ప్రకాష్,నరసింహులు, వేణుగోపాల్ స్వల్ప గాయాలతో ఉన్నారు వీరిలో ప్రకాష్ ని హైదరాబాద్ యశోద ఆసుపత్రికి తరలించమని మిగతా ఇద్దరిని భువనగిరి ఆసుపత్రిలో చికిత్స అందిస్తున్నామని అవసరాన్ని బట్టి మెరుగైన వైద్యం కోసం తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. కార్మిక సంఘం నాయకులతో మాట్లాడి బాధిత కుటుంబాలను ఆదుకుంటామన్నారు. ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు చేపడతామన్నారు. సమాచారం తెలుసుకున్న ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య సంఘటన స్థలాన్ని పరిశీలించి. కంపెనీ యాజమాన్యం పై తీవ్రస్థాయిలో మండిపడ్డారు. పూర్తిస్థాయి విచారణ చేసి బాధ్యులైన యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని పోలీస్ అధికారులను ఆదేశించారు. అనంతరం భువనగిరి ప్రభుత్వ ఆసుపత్రిలో కనకయ్య మృతదేహాన్ని చూసి కుటుంబ సభ్యులను ఓదార్చారు. ప్రభుత్వంతరపున బాధిత కుటుంబానికి అండగా ఉంటామని తెలిపారు.

బిఎల్ఆర్ బ్రదర్స్ ఆధ్వర్యంలో ముగిసిన అన్నదాన కార్యక్రమం

అడవిదేవులపల్లి:జనవరి 04(నిజం న్యూస్)అడవిదేవులపల్లి మండల కేంద్రంలో శ్రీ దాస ఆంజనేయ స్వామి వారి దేవాలయంలో మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి బి ఎల్ ఆర్ బ్రదర్స్ వారి ఆధ్వర్యంలో మాల ధరించిన స్వాములందరికీ డిసెంబర్ 4వ తారీఖున అన్నదాన కార్యక్రమం మొదలుపెట్టి జనవరి 4వ తారీఖు వరకు 32 రోజులపాటు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమాన్ని శనివారం రోజున ముగించడం జరిగింది. అనంతరం మిర్యాలగూడ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పొదిల శ్రీనివాస్ మాట్లాడుతూ మాల ధరించిన స్వాములందరికీ ప్రతి సంవత్సరం అన్నదాన కార్యక్రమం నిర్వహించడం ఎంతో సంతోషకరమని అన్నారు. అన్నదాన కార్యక్రమానికి సహకరించిన దాతలకు మాల ధరించిన స్వాములందరి తరపున కృతజ్ఞతలు తెలియజేస్తూ బండి నాగేశ్వరరావు (గురు స్వామి) మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఇట్టి కార్యక్రమాన్ని ఇలాగే కొనసాగించాలని కోరుతూ శ్రీ ధర్మశాస్త్ర హరిహర పుత్రుడు అయ్యప్ప స్వామి వారి ఆశీస్సులు వారికి ఎల్లవేళలా ఉండాలని పూజా కార్యక్రమం నిర్వహించడం జరిగింది కార్యక్రమంలో మాల ధరించిన స్వాములు మండల కాంగ్రెస్ నాయకులు బి ఎల్ ఆర్ అభిమానులు పాల్గొన్నారు.

మోటార్ సైకిళ్లు ఆపి వాహనదారులకు ఉచితంగా హెల్మెట్లు పంపిణీ

- సుశీలమ్మ ఫౌండేషన్ ద్వారా వాహనదారులకు 300 హెల్మెట్లను పంపిణీ చేసిన రాజ్ గోపాల్ రెడ్డి

- మునుగోడు నియోజకవర్గ కేంద్రంలో హెల్మెట్ ధరించి రోడ్డు భద్రతపై బైకులపై అవగాహన ర్యాలీ

మునుగోడు జనవరి 04(నిజం న్యూస్): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రవాణా శాఖ ఆధ్వర్యంలో జనవరి మాసమంతా రోడ్డు భద్రతపై అవగాహన కల్పించే కార్యక్రమాలు చేపడుతున్న సందర్భంగా మునుగోడు నియోజకవర్గ కేంద్రంలో రోడ్డు భద్రతపై అవగాహన బైక్ ర్యాలీని నిర్వహించారు మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి తన మాతృమూర్తి సుశీలమ్మ ఫౌండేషన్ ద్వారా పోలీస్ శాఖ, స్థానిక నాయకులతో కలిసి వాహనదారులకు 300 హెల్మెట్లను ఉచితంగా పంపిణీ చేశారు. మునుగోడు లోని తన వ్యక్తిగత క్యాంపు కార్యాలయం నుండి హెల్మెట్ ధరించి మునుగోడు పట్టణ కేంద్రంలో ర్యాలీ నిర్వహించారు. మునుగోడు పట్టణంలో హెల్మెంట్ లేకుండా ప్రయాణం చేస్తున్న వాహనదారులను ఆపి తానే స్వయంగా హెలిమెంట్ తొడిగారు.. ప్రమాదాల బారిన పడి యువకులు ప్రాణాలు పోగొట్టుకుంటున్నారని ఆవేద వ్యక్తం చేశారు...ఉపాధి నిమిత్తం మునుగోడు పట్టణం నుండి వివిధ ప్రాంతాలకు వెళ్లే సందర్భంలో చాలా జాగ్రత్తగా ప్రయాణం సాగేలా హెల్మెట్ ధరించాలని ప్రతి ఒక్క వాహనదారున్ని కోరారు.. రాబోయే రోజుల్లో రోడ్డు భద్రతపై పెద్ద ఎత్తున అవగాహన కార్యక్రమం చేపడతామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నల్గొండ జిల్లా డిసిసిబి చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి, యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు మేకల ప్రమోద్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భీమనపల్లి సైదులు, పాల్వాయి జితేందర్ రెడ్డి, పాల్వాయి చెన్నారెడ్డి, వేమిరెడ్డి జితేందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు...

పద్మశాలి సంఘం నూతన కార్యవర్గాన్ని ఘనంగా సన్మానించిన బుడిగె పెంటయ్య గౌడ్

రాజపేట,జనవరి4(నిజంచెపుతాం)రాజపేట మండలం రఘునాథపురం గ్రామ శ్రీ రఘునాథ మార్కండేయ పద్మశాలి సంఘం నూతన అధ్యక్షుడిగా ఇటీవల ఎన్నికైన బింగి బాలరాజు,ప్రధాన కార్యదర్శి కటకం నగేష్,ఉపాధ్యక్షులు అడెపు సత్యనారాయణ,బింగి నగేష్,కార్యదర్శులు గంజిపాండు,అడెపు భాస్కర్, మరియు కార్యవర్గ సభ్యులను శనివారం కిసాన్ సెల్ రాష్ట్ర కార్యదర్శి బుడిగె పెంటయ్యగౌడ్ చేనేత శాలువాలతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ శ్రవణ్ కుమార్,కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షుడు బింగి రమేష్, కటకం పెద్ద వెంకటేశం,బల్ల మురళి,బొమ్మ నరేష్, బింగి శివరాజ్,సత్యనారాయణ, గణేష్, శ్యామల భాస్కర్, కటకం పాండు,వంగ వాసు,గుర్రం సిద్ధిములు,బొద్దులవెంకటేష్ కటకం శివ,గోలి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం

- వ్యవసాయ కూలీలకు సంవత్సరానికి 12 వేల రూపాయలు ఇస్తాము అని హామీ ఇచ్చిన ప్రభుత్వం

- కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరం అయ్యిన ఇప్పటి వరకు అమలు చేయలేదు.

యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో జనవరి 04(నిజం చెపుతాం)తెలంగాణ రాష్ట్రంలోని నిరుపేదలైన వ్యవసాయ కూలీలకు ఎన్నికల ముందు సంవత్సరానికి 12 వేల రూపాయలు ఇస్తానని మాట ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరం అయ్యిన ఇప్పటి వరకు అమలు చేయకపోవడం వ్యవసాయ కూలీలను మోసం చేయడమేనని కల్లు గీత కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బొలగాని జయరాములు అన్నారు. ఈరోజు భువనగిరి పట్టణ కేంద్రంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ...ఇప్పటికైనా ప్రభుత్వం వ్యవసాయ కూలీలకు ఇస్తామన్న సంవత్సరానికి 12 వేల రూపాయలను వెంటనే ఇవ్వాలని రాష్ట్రంలో గీత కార్మిక కుటుంబాలలోని కార్మికులు.మహిళలు సెంటు భూమి లేకుండా వ్యవసాయ కూలీలగా పని చేస్తున్నారని ఇస్తామన్న మాటను తక్షణమే అమలు చేసి అన్ని వర్గాలలోని పేద కూలీలను ఆదుకోవాలని అన్నారు.ఈ రౌండ్ టేబుల్ సమావేశం వ్య.కా.స జిల్లా కార్యదర్శి కొండమడుగు నరసింహ అధ్యక్షతన జరిగింది.పలు ప్రజా సంఘాల జిల్లా నాయకులు పాల్గొన్నారు.

పద్మశాలి నూతన కార్యవర్గం ను సన్మానించిన మాజీ ఎంపీటీసీ జూకంటి అనురాధ అనిల్

ఆలేరు జనవరి 4 (నిజం చెపుతాం) యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలోని స్థానిక అతిథి గృహంలో టంగుటూరు గ్రామ మాజీ ఎంపీటీసీ జూకంటి అనురాధ అనిల్ ఆధ్వర్యంలో ఆలేరు మండల మరియు టంగుటూరు గ్రామ పద్మశాలి సంఘం నూతన కార్యవర్గం లను సన్మానించడం జరిగింది.ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం ఆలేరు మండల అధ్యక్షులు సామల సత్యనారాయణ,ఉపాధ్యక్షులు అమృతం నరసింహులు,చింతకింది బలరాం,గుండు బిక్షపతి,ప్రధాన కార్యదర్శి అంకం రాజు,కోశాధికారి అంకం మల్లేశం,కార్యదర్శులు ఎలగందుల రామబుషి,కుర్రి మార్కండేయ,ప్రచార కార్యదర్శి,ఎలగందుల సిద్దులు,కార్యవర్గ సభ్యులు బేతి నరేందర్,రచ్చ ఆంజనేయులు,చింత కింది నరసింహులు,మడూరి యాదగిరి,మడూరు పుండరీకం,ఎలగందుల రాజు,గౌరవ సలహాదారులు దాని శంకర్ రిపోర్టర్,కటకం వెంకటేష్,సీసా శ్రీహరి,ఎలగందుల లక్ష్మీ నరసయ్య,నోముల వాసుదేవ్,రచ్చ రాంనర్సయ్యలు అలాగే టంగుటూరు గ్రామ పద్మశాలి సంఘ గ్రామ కమిటీ అధ్యక్షులు ఎలగందుల లక్ష్మీనారాయణ,ఉపాధ్యక్షులు అందే రాములు,ప్రధాన కార్యదర్శి ఎలగందుల వెంకటేశ్వర్లు,కోశాధికారి సామల సత్యబుషి,సహాయకార్యదర్శి దాని ఏసుబుషి,డైరెక్టర్లు ఎలగందుల ఉమాబుషి,ఎలగందుల విష్ణు,చింతకింది రమేష్,గణపురం నరసింహులు,ఎలగందుల వెంకటేశ్వర్లు,ఎలగందుల నాగరాజులు పాల్గొన్నారు.ఈ కార్యమంలో ఎంపీటీసీ అనురాధ అనిల్ తో పాటు టంగుటూరు ఉప సర్పంచ్ నిల రామన్న,కేశవులు,శ్రవణ్,శేఖర్,రమేష్,శ్రీను గ్రామ పెద్దలు మరియు పద్మశాలి సంఘం జిల్లా నాయకులు బేతి రాములు,బింగి నర్సింహులు,పశికంటి శ్రీను తదితరులు పలుగొన్నారు.

మున్సిపల్ పట్టణ ప్రాంతాల్లో ఉపాధి హామీ పథకము అమలు చేయాలి

- సిపిఎం పట్టణ కార్యదర్శి మాయ కృష్ణ

యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో జనవరి 04(నిజం చెపుతాం)కేరళ రాష్ట్రం మాదిరిగా మున్సిపల్ పట్టణ ప్రాంతాల్లో జాతీయ గ్రామీణ ఉపాధి పథకం ప్రవేశపెట్టి వ్యవసాయ కూలీలకు,పేదలకు పనులు కల్పించాలని సిపిఎం భువనగిరి పట్టణ కార్యదర్శి మాయ కృష్ణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం స్థానిక సుందరయ్య భవన్లో భువనగిరి పట్టణ కమిటీ సమావేశం పట్టణ కార్యదర్శివర్గ సభ్యులు గంధమల్ల మాతయ్య అధ్యక్షతన జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...అనేక పోరాటాల ఫలితంగా ఆనాటి యూపీఏ ప్రభుత్వం వందరోజుల పని గ్యారంటీ పథకం ద్వారా జాతీయ గ్రామీణ ఉపాధిహామీ చట్టాన్ని తెచ్చి అందరికీ పనులు కల్పించిందానిన్నారు.అనేక మంది పేదలు 100 రోజుల పని గ్యారంటీ కల్పించడంతో పనులకు పోయి తమ కుటుంబాలను పోషించుకుంటున్న పరిస్థితి ఉందన్నారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అన్ని మున్సిపల్ కేంద్రాలలో నేటికీ వ్యవసాయం మీద ఆధారపడిన కూలీలు, ఉపాధి లేని పేదలు అనేకమంది ఉన్నారని వారందరికీ సరైన ఉపాధి పనులు లేక పెద్ద పెద్ద పట్టణాలకు వలసలు పోతున్న పరిస్థితి ఉందన్నారు.కాంగ్రెస్ ఎన్నికల్లో మేనిఫెస్టోలో మున్సిపల్ పట్టణాలకు ఉపాధి హామీ పథకాన్ని వర్తింప చేస్తామని తెలిపారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా కేరళ రాష్ట్రం మాదిరిగా మున్సిపల్ పట్టణాలలో జాతీయ గ్రామీణ ఉపాధి పథకము కింద పనులు కల్పించి అందరికీ ఉపాధి కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ సమావేశంలో పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు బందెల ఎల్లయ్య,వనం రాజు, పట్టణ కమిటీ నాయకులు వల్దాస్ అంజయ్య,బర్ల వెంకటేష్,దాసరి మంజుల,చింతల శివ పాల్గొన్నారు.

సైనోప్సిస్ వారి సహకారంతో చేనేత మహిళలకు శిక్షణా కార్యక్రమం

ఆలేరు జనవరి 4 (నిజం చెపుతాం) ఉమ్మడి నల్లగొండ జిల్లా పుట్టపాక గట్టుప్పల్ గ్రామాల చేనేత ఆలేరు నుండి 50 మంది చేనేత సోదరీ సోదరీమణులు చేనేత మహిళ ప్రావీణ్యత శిక్షణ కార్యక్రమంలో భాగంగా సైనోప్సిస్ సహకారంతో యునైటెడ్ వే వారి ద్వారా నిర్వహించబడుతున్న చేనేత మహిళ శిక్షణ కార్యక్రమంలో భాగంగా ఉమ్మడి నల్లగొండ జిల్లా పుట్టపాక గట్టుప్పల్ గ్రామంలో తోటి నేత సోదరీమణులకు కలిసి వారు చేస్తున్న డిజైన్ చీరల రకాలను దారం క్వాలిటీని క్వాలిటీ రంగులు అద్దే విధానాన్ని బట్టల,క్వాలిటీని తెలియజేశారు.ఇక్కత్ పరిశ్రమకు మార్కెట్ పోచంపల్లి లో కూడా పలు గ్రామాల్లో వివిధ రకాలుగా నేస్తుంటారు గట్టుప్పల్ గ్రామంలో పెద్ద పెద్ద డిజైన్స్ నేస్తుంటారు.చండూరులో జాకాట్ ఇక్కత్ కలిసి నేస్తుంటారు.పుట్టపాక గ్రామంలో వార్పు డిజైన్ మరియు డబల్ ఇక్కత్ నేచురల్ రంగులు పోచంపల్లి అన్ని రకాలు భువనగిరి నుంచి జనగాం బచ్చన్నపేట గ్రామం మీడియాలో డిజైన్ బార్డర్ డిజైన్ సెమి రాజ్కోట్ ఇలా నేస్తుంటారు కాబట్టి అన్ని గ్రామాలను పరిశీలించి మేము మా వృత్తిలో ముందుకు పోవాలనుకుంటున్నాం అని వారు తెలిపారు.నేతన్నల ఆత్మహత్యలు మనం వింటున్నాం కానీ మన వృత్తిలో కూడా ఆదర్శ మిత్రులు ఉన్నారని,వారిని ఆదర్శంగా తీసుకొని తాము కళా నైపుణ్యం పెంచుకొని తమ వృత్తిలోనే జీవనం సాగించాలని అనుకొని నేతన్నల దగ్గరికి ప్రయాణ చేస్తున్నాం అన్నారు.ఈ కార్యక్రమంలో పద్మశ్రీ చింతకింది మల్లేశం ఆధ్వర్యంలో యాత్ర కొనసాగుతుంది.ఈ కార్యక్రమాన్ని ముందుండి నడిపినందుకు వారు ధన్యవాదాలు తెలియజేశారు.

మధ్యాహ్న భోజన కార్మికులకు పదివేల రూపాయల ఫిక్స్డ్ వేతనం ఇవ్వాలి మొరిగాడి రమేష్

ఆలేరు జనవరి 4 (నిజం చెపుతాం) మధ్యాహ్న భోజన కార్మికుల సమావేశం యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణంలో ఆర్యవైశ్య భవనంలో నిర్వహించడం జరిగింది.ఈ సమావేశంలో ఉదయ భాగ్య మాట్లాడుతూ మధ్యాహ్న భోజన కార్మికులకు ఫిక్సుడు వేతనం పదివేల రూపాయలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.మధ్యాహ్న భోజన కార్మికులు వండుతున్నటువంటి మెనూకు చార్జీలు పెంచాలని పెండింగ్లో ఉన్న బిల్లులను వెంటనే ఇవ్వాలని అన్నారు.ఎండా కాలం సెలవులలో సగం పూట పిల్లలకు భోజనం అందరికీ పెట్టిన బిల్లు మాత్రం సగం బిల్లే కట్ చేయడం జరుగుతుంది.మొత్తం బిల్లులు వెంటనే ఇవ్వాలని అన్నారు.మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిశీలించే విధంగా అధికారులు ఉండాలని అన్నారు.రాజకీయ నాయకుల వేధింపులు ఉండద్దని ఈ సమస్యలు పరిష్కారం కానీ యడల మధ్యాహ్న భోజన కార్మికులను చైతన్యవంతం చేసి ఉద్యమాలు చేపడతామని వారు హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి జూగంటి పవన్,సిఐటియు నాయకులు బాలరాజు,బందరు రాములమ్మ,విజయ,సంపత్,పద్మ,పుట్టల రాణి,చిలుక రేణుక,తాడూరు సంపూర్ణ,గ్యార రమాదేవి,మహమ్మద్ ఆసియా,గంజి విజయ తదితరులు పాల్గొన్నారు.

పాఠశాల పూర్తి స్థాయి నిర్మాణానికి సహకారం కోరిన ఇబ్రహీంపూర్ గ్రామస్థులు

తుర్కపల్లి, జనవరి 04(నిజం చెపుతాం) :ఆలేరు ఎమ్మెల్యే,తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య ని కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపి,ఇబ్రాహీంపూర్ గ్రామ పాఠశాల భవనం పూర్తిస్థాయి నిర్మాణానికి సహకరించాలని కోరారు.దీనికి ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించినట్టు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపూర్ గ్రామ శాఖ అధ్యక్షులు నాగాయపల్లి శివరాములు, ఇబ్రహీంపూర్ గ్రామస్తులు కొండల్, కాంగ్రెస్ నాయకులు సామల శివప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

పెన్షనర్స్ స్కాండము ఎస్బిఐ మేనేజర్ కు అందజేసిన పెన్షనర్లు

ఆలేరు జనవరి 4 (నిజం చెపుతాం) యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలోని స్థానిక ఎస్.బి.ఐ బ్యాంక్ నందు (తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్) సంఘ నూతన సంవత్సర 2025 డైరీ మరియు క్యాలెండర్ లను ఎస్.బీ.ఐ మేనేజర్ చంద్రశేఖర్ కు అందించి అనంతరం వారికి నూతన సంవత్సర శుభా కాంక్షలు తెలియజేశారు.అనంతరం యాదాద్రి భువనగిరి జిల్లా ప్రధాన కార్యదర్శి బొమ్మకంటి బాలరాజు మాట్లాడుతూ పెన్షనర్ల సమస్యలను ఏ.టి.ఎం,మెసేజ్ అలర్ట్ తదితర సమస్యలను ఎప్పటికప్పుడు బ్యాంకు అధికారుల దృష్టికి తీసుకువెళ్లి,బుణాలు తీసుకోనే విషయంలో,త్వరితంగా మంజూరి అయ్యేటట్లు కృషి చేస్తామన్నారు.ఈ సమావేశంలో నీ.వి.రామనర్సయ్య,లక్ష్మీనారాయణ,కిష్టయ్య ,యాదగిరి,రాజమల్లయ్య,యాదగిరి, ఎండి.అజిముద్దీన్,చింతకింది రామానుజం,బిక్షపతి,రాజ మలయ్య,బుర్ర ఆంజనేయులు,జంపయ్య మరియు విశ్రాంత ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.జిల్లా కార్యవర్గం డైరీ పంపిణీ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన పెన్షనర్ మిత్రులందరికీ ధన్యవాదములు తెలిపారు.

ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన

- కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉప్పల లింగస్వామి

సంస్థాన్ నారాయణపురం,జనవరి04,(నిజం చెపుతాం):మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి వ్యక్తిగత క్యాంప్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉప్పల లింగస్వామి.ఈ నేపథ్యంలోనారాయణపూర్ మండల కేంద్రానికి చెందిన ఆర్టిస్ట్ శ్రీనివాస్ ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి చిత్రపటాన్ని పెన్సిల్ ఆర్ట్ వేసి ఎమ్మెల్యే కి బహుకరించారు. ఈ కార్యక్రమంలో నారాయణపూర్ మండల పార్టీ అధ్యక్షుడు కరెంటోత్ శ్రీనివాస్ నాయక్,జిల్లా ఉపాధ్యక్షులు మంధుగుల బాలకృష్ణ,జిల్లా కార్యదర్శి ఏపూరి సతీష్,మాజీ ఎంపీపీ వాంకుడోత్ బుజ్జి,మాజీ సర్పంచ్ కొండ్రెడ్డి నరసింహ్మ,చిలువేరు అంజయ్య,జక్కలి విక్రం,తదితరులు,పాల్గొన్నారు

ప్రీమియర్ కంపెనీ యాజమాన్య నిర్లక్ష్యం వల్లే ప్రమాదం.. సుబ్బురు శ్రీనివాస్

యాదగిరిగుట్ట,జనవరి4(నిజంచెపుతాం)యాదగిరిగుట్ట మండలం పెద్ద కందుకూరు గ్రామం శివారులో ప్రీమియర్ ఎక్స్ ప్లోజీవ్స్ కంపెనీ యాజమాన్యం నిర్లక్ష్యం కారణంగా శనివారం ఉదయం కంపెనీలో పేలుడు సంభవించి కార్మికుడు కనకయ్య మృతి చెందడం,మరో ముగ్గురు కార్మికులకు తీవ్రగాయాలు కావడం బాధాకరమని కాంగ్రెస్ సేవాదళ్ రాష్ట్ర కార్యదర్శి సుబ్బురు శ్రీను అన్నారు. గతంలో ఇలాంటి ఘటనలు ఎన్నో జరిగిన యాజమాన్యం మాత్రం కార్మికుల భద్రత విషయంలో ఏమాత్రం పట్టించుకోకపోవడం శోచనీయమన్నారు. మృతిచెందిన కార్మికుని కుటుంబానికి కోటి రూపాయల ఎక్స్ గ్రేషియా, కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని, గాయపడిన కార్మికులకు25 లక్షల పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా కంపెనీ యాజమాన్య పై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

యూట్యూబ్ న్యూస్ ఛానల్ జర్నలిస్టులపై దాడులకు పాల్పడితే రౌడీ షీట్ తో పాటు పీడీ యాక్ట్ కేసులు నమోదు చేయాలి

- టైగర్ పురం సంతోష్ కుమార్

మునుగోడు నల్గొండ జిల్లా,జనవరి 04 (నిజం న్యూస్): వచ్చేనెల ఫిబ్రవరి మొదటి వారంలో తెలంగాణ రాష్ట్రం తో పాటు పన్నెండు రాష్ట్రాల యూట్యూబ్ న్యూస్ చానల్స్ సీఈఓ, ఎండి,ఛైర్మెన్ లతో పాటు రిపోర్టర్లు కూడా పెద్ద ఎత్తున హాజరు అవుతున్నట్లు పవర్ ఆఫ్ యూట్యూబ్ న్యూస్ చానల్స్ అసోసియేషన్ అంతర్జాతీయ అధ్యక్షులు టైగర్ పురం సంతోష్ కుమార్ శనివారం రోజున విడుదల చేసిన ఒక ప్రకటనలో ఆయన తెలిపారు.ఈ సందర్భంగా హైద్రాబాద్ మహానగరం కేంద్రంలోని ఉప్పల్ ప్రాంతం ఓ పెద్ద ఫ%శీ%క్షన్ హాల్లో ఈ "భారీ బహిరంగ"సభను నిర్వహిస్తున్నామని,అదే విధంగా యూట్యూబ్ న్యూస్ చానల్స్ జర్నలిస్టు మీద దాడులు,దౌర్జన్యాలు,బెదిరింపులు,హత్య ప్రయత్నలకు పాల్పడితే అన్ని రాష్ట్ర ప్రభుత్వాలు దాడి చేసిన వారిపై వెంటనే క్రిమినల్ కేసులు,రౌడి షీట్,పిడియాక్టు కేసులు నమోదు చేయాలని ఆయా ప్రభుత్వాలను కోరారు.

యాదాద్రి స్వర్ణ గోపురం మహా కుంభ అభిషేకానికి రావాలని ముఖ్యమంత్రి కి ఆహ్వానం

యాదగిరిగుట్ట,జనవరి4 (నిజంచెపుతాం) యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి దివ్య అభిమాన స్వర్ణ గోపురం మహా కుంభ అభిషేకం వచ్చేనెల 23న నిర్వహించే కార్యక్రమానికి రావాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ ఆధ్వర్యంలో ప్రిన్సిపల్ సెక్రెటరీ శైలజ రామయ్యర్,దేవదాయ శాఖ కమిషనర్ శ్రీధర్,దేవస్థానం ఈవో భాస్కరరావు,ఆలయ అర్చకులు కలిసి స్వామివారి శేష వస్త్రం,ప్రసాదం అందజేసి ఆహ్వానించారు.

తెలంగాణలో మరో కాలేజీలో అమ్మాయిల వాష్‌రూంలో వీడియో రికార్డింగ్ కలకలం

మొదటిపేజీ తరువాయి..

తమ వాష్‌రూంలో మొబైల్‌తో వీడియోలు రికార్డ్ చేస్తున్నట్లు గుర్తించిన విద్యార్థినులు నేడు కాలేజీ ఎదుట నిరసనకు దిగారు. ఈ ఘటనకు సంబంధించి ప్రిన్సిపల్‌కు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని ఆరోపించారు. ఈ ఘటనకు బాధ్యులను వెంటనే అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. విద్యార్థినుల ఆందోళనకు పలు విద్యార్థి సంఘాలు మద్దతు పలికాయి.విషయం తెలియడంతో పోలీసులు ఘటనాస్థలికి చేరుకున్నారు. విచారణ జరిపిన పోలీసులు నిందితుడిని గుర్తించారు. వీడియో తీసిన వ్యక్తిని అదే కాలేజీలో చదువుతున్న థర్డ్ ఇయర్ విద్యార్థి సిద్దార్థ్‌గా గుర్తించారు. బ్యాక్ లాగ్ రాసేందుకు వచ్చిన సమయంలో వాష్‌రూంలో మొబైల్ కెమెరా పెట్టినట్లు నిందితుడు ఒప్పుకున్నట్లు పోలీసులు తెలిపారు. నిందితుడి నుంచి పోలీసులు వీడియోను స్వాధీనం చేసుకున్నారు. విద్యార్థుల స్టేట్‌మెంట్ రికార్డ్‌ను పోలీసులు రికార్డ్ చేశారు.

పారిశుద్ధ్య నిర్వహణ పకడ్బందీగా.. పర్యవేక్షించాలి

నిజం చెపుతా%శీ%. రామగుండం జనవరి 4.పెద్దపెల్లి జిల్లా అదనపు కలెక్టర్సూపర్ వైజరీ సిబ్బంది క్షేత్ర స్థాయిలో అందుబాటులో ఉంటూ..పారిశుద్ధ్య నిర్వహణ పకడ్బందీగా పర్యవేక్షి%శీ%చాలని,పెద్దపల్లి జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు),కమిషనర్ (ఎఫ్ ఎ సి) జె.అరుణ శ్రీ ఆదేశించారు.శనివారం రామగుండం నగర పాలక సంస్థ పరిధిలోని వివిధ ప్రాంతాలను సందర్శించి,పారిశుద్ధ్య నిర్వహణ,అభివృద్ధి పనులను పరిశీలించారు. మల్కాపూర్ లోని ఎనిమల్ బర్త్ కంట్రోల్ సెంటర్ భవనాన్ని సందర్శించారు.రెండవ డివిజన్ ఇందిరమ్మ కాలనీ సందర్శించి ఇందిరమ్మ ఇళ్ల సర్వే నమోదు, రా%శీ%డమ్ చెక్ చేశారు. రెండు రోజుల్లో సర్వే ప్రక్రియ పూర్తి చేయాలని ఆదేశించారు. అనంతరం లక్ష్మీ నగర్ , కళ్యాణ్ నగర్ లలో జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా నాణ్యతతో త్వరితగతిన పూర్తి చేయాలని అన్నారు. ఈ సందర్భంగా రామగుండం నగర పాలక సంస్థ ఎస్ ఇ శివానంద్,అసిస్టెంట్ కమిషనర్ రాయలి%శీ%గు,ఇ ఇ రామన్ తదితరులు వెంట ఉన్నారు.

రోడ్డు ప్రమాదాల నియంత్రణకు పటిష్ట చర్యలు...

- రాష్ట్ర బీసి, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్.
- రోడ్డు భద్రత ప్రమాణాలపై విస్తృత ప్రచారం కల్పించాలి
- జిల్లా హెడ్ క్వార్టర్ లో పిల్లలచే రోడ్డు భద్రతా ప్రమాణాల పై భారీ ర్యాలీ.
- గురుకులాలో పిల్లలకు అందించే ఆహార నాణ్యత పై తనిఖీలు నిర్వహించాలి.
- రోడ్డు భద్రత ప్రమాణాల అవగాహన పై జిల్లా కలెక్టర్లతో వీడియో - కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన మంత్రి పొన్నం ప్రభాకర్.

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, జనవరి 4,(నిజం న్యూస్)రాష్ట్రంలో రోడ్డు ప్రమాదాలను నియంత్రించేందుకు పటిష్ట చర్యలు తీసుకోవాలని, ప్రతి ఒక్కరికి రోడ్డు భద్రత ప్రమాణాలపై అవగాహన కల్పించేలా రోడ్డు భద్రత మాసోత్సవాలనువిజయవంతంగా నిర్వహించాలని రాష్ట్ర బీసీ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు.శనివారం రాష్ట్ర బీసీ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ హైదరాబాద్ నుంచి రోడ్లు భవనాల శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ వికాస్ రాజ్ తో కలిసి రోడ్డు భద్రత మాసోత్సవాల నిర్వహణ పై జిల్లా కలెక్టర్లు, ఎస్పీ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ, గతంలో కేంద్ర ప్రభుత్వం రోడ్డు భద్రత వారోత్సవాలు నిర్వహించేదని, దీని ప్రాధాన్యతను దృష్టిలో ఉంచుకొని నేడు రొడ్డు భద్రతా మాసోత్సవం చేపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రతి శాఖను భాగస్వామ్యం చేస్తూ వినూత్నంగా ప్రజలకు చేరేలా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. రోడ్డు భద్రత ప్రమాణాల పై వేడుకలను ప్రతి గ్రామంలో జరగాలని అన్నారు. పిల్లల్లో రొడ్డు భద్రతా ప్రమాణాల పై అవగాహన కల్పించేందుకు ప్రైవేట్, ప్రభుత్వ పాఠశాలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. సంక్రాంతి సెలవుల తర్వాత విద్యార్థులచే ప్రతి జిల్లా , మండల హెడ్ క్వార్టర్ లో భారీ ర్యాలీ చేపట్టాలని అన్నారు. ఆర్ అండ్ బీ, పంచాయతీ రాజ్ శాఖ తమ పరిధిలో రొడ్డు భద్రతా ప్రమాణాల కార్యక్రమాలు జరగాలని అన్నారు. రవాణా శాఖ, పోలీస్ శాఖ, విద్యాశాఖ, రొడ్డు భవనాలు, పంచాయతీ రాజ్ శాఖ అధికారులు సమన్వయంతో పనిచేస్తూ రోడ్డు భద్రత కార్యక్రమాలు విజయవంతం చేయాలని అన్నారు. భారీ తుఫాన్లు, వరదలు, రోగాల వల్ల పోయే ప్రాణాల కంటే ప్రమాదంలో అధికంగా ప్రాణాలు కోల్పోతున్నామని, రొడ్డు ప్రమాదాల నియంత్రణకు మనమంతా కలిసి పని చేయాలని అన్నారు. రొడ్డు భద్రతా ప్రమాణాలను పిల్లల సిలబస్ లో కూడా పెట్టెలా చూస్తామని అన్నారు. రోడ్డు భద్రత నియమాలను పాటించని వారి లైసెన్స్ రద్దు చేసి భవిష్యత్తులో జారీ చేసేందుకు వీలు లేకుండా సాఫ్ట్వేర్ రూపొందించేందుకు ప్రయత్నిస్తున్నామని, ప్రతి ఒక్కరు నిబంధనలు పాటించాలని అన్నారు. రోడ్డు భద్రత ప్రమాణాల కార్యక్రమాలకు విస్తృత ప్రచారం ఉండాలని, స్థానిక మంత్రులు, ప్రజాప్రతినిధులను భాగస్వామ్యం చేయాలని అన్నారు. రోడ్డు భద్రత ప్రమాణాల అవగాహన కార్యక్రమాల్లో హెల్మెట్ వినియోగం వల్ల కలిగే లాభాలను విస్తృతంగా ప్రచారం చేయాలని, ద్విచక్ర వాహన దారులు హెల్మెట్ వినియోగించేలా ప్రోత్సహిస్తూ కొంతమందికి హెల్మెట్ పంపిణీ చేయాలని, ఈ కార్యక్రమాలను సామాజిక మాధ్యమాల ద్వారా విస్తృత ప్రచారం కల్పించాలని అన్నారు. మహిళల ప్రయాణికుల సంఖ్య పెరిగిన మార్గాలలో బస్సులు పెరిగే విధంగా చర్యలు తీసుకోవాలని మంత్రి అన్నారు. రవాణా శాఖ అధికారులు రొడ్డు భద్రతా కార్యక్రమాలను ముందుండి నిర్వహించాలని, పాఠశాలలో రోడ్డు భద్రత ప్రమాణాలపై పోటీ పరీక్షలు నిర్వహించాలని అన్నారు. రెసిడెన్షియల్ పాఠశాలలో పిల్లలకు మెస్ చార్జీలు పెంచామని, వారికి రుచికరమైన నాణ్యమైన ఆహారం అందే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. పిల్లలకు అందించే ఆహార నాణ్యతను కలెక్టర్లు , ఉన్నతాధికారులు తనిఖీ చేయాలని, ఆహార సరఫరా చేసే కాంట్రాక్టర్లకు బిల్లులు త్వరగా చెల్లిస్తున్నామని , నాణ్యత అంశంలో ఎక్కడ రాజీ ఉండవద్దని అన్నారు. రోడ్డు భవనాల శాఖ స్పెషల్ సీఎస్ వికాస్ రాజ్ మాట్లాడుతూ, జనవరి నెల మొత్తం రోడ్డు భద్రత ప్రమాణాల కార్యక్రమాలను నిర్వహించాలని అధికారులకు తెలిపారు. ప్రస్తుత సమాజంలో జరిగే రొడ్డు ప్రమాదాలలో 75% డ్రైవర్ తప్పులవల్లజరుగుతున్నాయని అన్నారు. రాష్ట్రంలోని వాహనాలు నడిపే ప్రతి ఒక్కరికి రోడ్డు భద్రత ప్రమాణాలు, పాటించాల్సిన నియమ నిబంధనల పై అవగాహన కల్పించాలని అన్నారు.రోడ్ల పై ప్రమాదాలు జరిగినప్పుడు అంబులెన్స్ ఏ ఆసుపత్రికి తీసుకుని రావాలి ఒక ప్రణాళిక ఉండాలని, దిని పై అవగాహన కల్పించాలని అధికారులకు ఆయన సూచించారు. ప్రతి జిల్లా స్థాయిలో ఉన్న రోడ్ సేఫ్టీ కౌన్సిల్ సమావేశం నిర్వహించి, ఆక్సిడెంట్ ప్రోన్ ఏరియా గుర్తించాలని, అక్కడ అవసరమైన చర్యలు చేపట్టాలని అన్నారు.ప్రతి పాఠశాల పరిసరాలలో ఎటువంటి ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు పాటించాలని అన్నారు. పాఠశాలల్లో విద్యార్థులకు చిన్నతనం నుంచి ట్రాఫిక్ రూల్స్ పై అవగాహన ఉండాలని అన్నారు. రోడ్డు భద్రత ప్రమాణాలపై లోకల్ ఎఫ్.ఎం రేడియో, కేబుల్ చానల్స్ లో టెలికాస్ట్ అయ్యేలా చూడాలని అన్నారు. రోడ్లు భవనాల శాఖ, పంచాయతీ రోడ్లు, జాతీయ రహదారుల్లో అవసరమైన సైన్ బోర్డులు ఉండేలా జిల్లా రవాణా శాఖ అధికారి పర్యవేక్షించాలని సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్లో జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్, ఎస్పీ సుధీర్ నాథన్ కెకన్, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కె.వీరబ్రహ్మచారి, ఈఈ రోడ్లు భవనాల భీమ్లా నాయక్, రవాణా శాఖ అధికారి జైపాల్ రెడ్డి, బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ నరసింహస్వామి, జిల్లా విద్యాశాఖ అధికారి ఏ.రవీందర్ రెడ్డి, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్, సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు, జిల్లాలో ప్రమాద స్థలాలను గుర్తించాలని, రోడ్డు భద్రత మాస ఉత్సవాలపై క్షేత్రస్థాయిలో విద్యాసంస్థలు , బహిరంగ ప్రదేశాలు, డ్రైవర్స్ యూనియన్ స్వచ్ఛంద సంస్థలు, తదితరులతో కలిసి విస్తృత ప్రచారం నిర్వహించేందుకు పక్క ప్రణాళికలు సిద్ధం చేయాలని సూచించారు,

కోర్ట్ డ్యూటీ ఆఫీసర్స్ మరియు కోర్టు లైసెన్ ఆఫీసర్స్ తో.. సమీక్షా సమావేశం ఏర్పాటు చేసిన సిపి

నిజం చెపుతా%శీ%.రామగుండం జనవరి 4.నిందితులకు శిక్ష పడటం లో కోర్టు కానిస్టేబుల్ బాధ్యత చాలా కీలకమైనదికన్వెక్షన్ రేట్ పెంచాలి :పోలీస్ కమీషనర్ ఎం.శ్రీనివాస్ ఐపిఎస్,కోర్టు డ్యూటీ ఆఫీసర్ లు నేరస్థులు శిక్షల నుండి తప్పించుకోకుండా బాధ్యతాయుతంగా వ్యవహరించి నేరస్తులకు శిక్షలు పడుటకు కృషి చేయాలని రామగుండము పోలీస్ కమీషనర్ ఎం.శ్రీనివాస్ ఐపిఎస్,(ఐజి) అన్నారు. రామగుండము పోలీస్ కమీషనరేట్ పరిదిలోని పెద్దపల్లి,మంచిర్యాల జోన్ పరిదిలోని పోలీస్ స్టేషన్ లలో పనిచేస్తున్న కోర్ట్ డ్యూటీ ఆఫీసర్స్ మరియు కోర్టు లైసెన్ ఆఫీసర్స్ తో కమీషనరేట్ లో సిపి సమీక్షా సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా సిపి మాట్లాడుతూ ... కోర్ట్ లలో అండర్ ట్రయల్ ఖైదీలని జైలు నుండి పోలీసు ఎస్కార్ట్ ద్వారా తగు జాగ్రత్తలు తీసుకొని మరియు జైల్ అథారిటీస్, కోర్టు స్టాఫ్ మరియు సంబధిత అధికారులతో సమన్వయ%శీ% తో.. కోర్ట్ లో యందు ప్రవేశపెట్టాలని, అదేవిధంగా నేరస్థులకు శిక్ష పడే విధంగా సాక్షలను ప్రవేశపెట్టి, ట్రయల్ సజావుగా జరిగే విధంగా చూడాలని సిపి, కోర్టు లైజన్ మరియు కోర్టు డ్యూటీ అధికారులకు సూచించడం జరిగింది. నిందితులకు శిక్షలు పడేటట్లు సాక్షులను మోటివేషన్ చేయాలన్నారు. ప్రతీ కేసులో క్వాలిటీ ఇన్వెస్టిగేషన్ ఉండాలని, షెడ్యూల్ ప్రకారం సాక్షులను కోర్టులో హాజరుపర్చాలని సూచించారు. పెండింగ్, పెట్టి కేసులు వెంటనే డిస్పోజల్ చేయాలని, నేరస్తులకు శిక్షలు పడితే నేరాలు తగ్గుముఖం పడతాయన్నారు. నేరస్తులకు శిక్షలు పడేవిధంగా కృషిచేయాలని, కన్విక్షన్ రేటును పెంచాలని అన్నారు. కోర్టు నందు ఎఫ్ఐఆర్ లను సరైన సమయంలో అందించాలని కేసుల్లో ఉన్నటువంటి ప్రాపర్టీని సరైన సమయంలో కోర్టు నందు డిపాజిట్ చేయాలి. కోర్టులో బాధితులకు న్యాయం జరిగే విధంగా నేరస్తులకు శిక్ష పడే విధంగా కృషిచేయాలని, నేరస్తులకు వారంట్స్, సమన్స్, సత్వరమే ఎగ్జిక్యూటివ్ అయ్యే విధముగా చర్యలు తీసుకోవాలని, కోర్టు ప్రాసిక్యూషన్ కు సంబంధించిన సమాచారం ఎప్పటికప్పుడు సంబంధిత స్టేషన్ హౌస్ ఆఫీసర్ కు తెలియజేయాలని, కేసు ట్రయల్స్ సమయములో పబ్లిక్ ప్రాసిక్యూటర్ యొక్క సలహాలు సూచనలు పాటించాలని,కోర్టు పెండింగ్ ట్రయల్ కేసులు, వారెంట్స్, సమన్స్, సి.సి.టి.యన్.యస్ లో (కోర్ట్ మానిటరింగ్ సిస్టమ్) లో డాటా ఎంటర్ చేయాలని సూచించారు.కోర్టులో డిస్పోజలైన కేసులను (యాక్చువల్ అబౌటేట్ కాంప్రమైజ్ %ఖాఎనబఖ్ఖ్రీ%, అడల్ట్ కన్వర్జేషన్ పర్టికులర్ డిశ్చార్జ్ క్యూషెడ్ విత్ ట్రావెల్స్ ,) సి ఓ ఈ (సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్) లింకు నందు, తప్పకుండ అప్లోడ్ చేయవలెను. కోర్టు నందు ట్రయల్ జరిగిన కేసులు ఎంటర్ చేసినచో పెండింగ్ లేకుండా వుంటుందని తెలిపారు. భాదితులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని, భాదితులకు మరింత నమ్మకం పెరిగేలా ప్రతి ఒక్క అధికారి పనిచేయాలని సూచించారు.అదనపు డిసిపి అడ్మిన్ సి.రాజు, స్పెషల్ బ్రాంచ్ ఎసిపి రాఘవేంద్ర రావు , ఎసిపి ప్రతాప్, సురేంద్ర, లీగల్ సెల్ ఇన్స్పెక్టర్ కృష్ణ, సిసి ఆర్ బి ఇన్స్పెక్టర్ సతీష్, పెద్దపల్లి, మంచిర్యాల జోన్ ల కోర్ట్ డ్యూటీ ఆఫీసర్స్ పాల్గొన్నారు.

కొనసాగుతున్న సివిల్ సప్లై హమాలీ కార్మికుల సమ్మె...

డోర్నకల్ నియోజకవర్గ ఇన్చార్జి మరిపెడ జనవరి 04 నిజం న్యూస్ మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండల కేంద్రంలో సివిల్ సప్లై హమాలీ కార్మికుల నిరవధిక సమ్మె కొనసాగుతుంది.తమ డిమాండ్ల ను పరిష్కరించాలని సివిల్ సప్లై హమాలీ యూనియన్ (ఏఐటియుసి అనుబంధం) ఆద్వర్యంలో హమాలీ కార్మికులు మరిపెడ మండల కేంద్రంలోని సివిల్ సప్లై గోదాం ఎదుట చేపట్టిన నిరవధిక సమ్మె శనివారం నాలుగో రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా సివిల్ సప్లై హమాలీ యూనియన్ అధ్యక్షులు వెల్లుట్ల నారాయణ మాట్లాడుతూ సివిల్ సప్లై హమాలీల సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు.పెంచిన హమాలీ రేట్ల జీఓను వెంటనే అమలు చేయాలని,410 జిఓ ప్రకారం హమాలి కార్మికులను 4వ తరగతి ఉద్యోగులుగా గుర్తించాలన్నారు. ప్రతి హమాలి కార్మికుడికి ఈఎస్ఐ కార్డు వెంటనే ఇవ్వాలని,దిగిపోయిన హమాలికి వెంటనే పించన్ ఇవ్వాలన్నారు.గోదాంలో పనిచేసే హమాలికి ఏదైనా దెబ్బ తగిలితే వెంటనే భీమా అమలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ ఉపాధ్యక్షుడు పి.వెంకన్న,కార్యదర్శి మల్లెపాక యాకన్న,ఉపాధ్యక్షుడు ఎం. వెంకన్న, కోశాధికారి అంజి,సభ్యులు కార్తీక్, వెంకటేష్, వెంకన్న,బద్రు,హనుమంతు, వెంకన్న, వీరన్న,రమేష్,మధు,రమేష్, ఎల్. వెంకన్న,సైదులు,వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

సొసైటీ చైర్మన్ కు కృతజ్ఞతలు తెలిపిన రైతులు...

బయ్యారం:జనవరి. 04.(నిజం చెపుతాం)ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం బయ్యారంలో గత మూడు రోజులుగా ఎరువుల ఈ పాస్ మిషన్ సర్వర్ పనిచేయక రైతులు యూరియా తీసుకెళ్లడానికి అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలుసుకున్న సహకార సంఘ చైర్మన్ మూల మధుకర్ రెడ్డి ఈ పాస్ మిషన్ లో ఆధార్ ఎంటర్ చేస్తేనే ఎరువులు ఇవ్వాలని ప్రభుత్వ నిబంధనలు ఉన్నప్పటికీ రైతుల ఇబ్బందులను వ్యవసాయ అవసరాలను దృష్టిలో ఉంచుకొని సంబంధిత వ్యవసాయ శాఖ అధికారులతో మాట్లాడి సహకార సంఘంలో ఎరువుల పంపిణీకి ఎలాంటి ఆటంకం లేకుండా చేశారు.దీంతో రైతులు వారి ఆధార్ కార్డులను ఇచ్చి మాన్యువల్ బిల్లులు రాయించుకొని ఎరువులను తీసుకెళుతున్నారు.ఎరువుల పంపిణీకి ఎలాంటి ఆటంకం లేకుండా చేసిన సొసైటీ చైర్మన్ మూల మధుకర్ రెడ్డి కి రైతులు కృతజ్ఞతలు తెలియజేశారు.

రోడ్డు విస్తరణ కోసం మార్కింగ్ పనులు ప్రారంభం...

బయ్యారం:జనవరి. 04.(నిజం చెపుతాం)ముత్యాలమ్మగూడెం నుంచి బయ్యారం మెయిన్ రోడ్డు వరకు రహదారి విస్తరణ పనులు చేపడుతున్న సందర్భంగా రోడ్డు విస్తరణకు ఆర్ అండ్ బి డిఇ ,ఏఇ తమ సిబ్బందితో కలిసి రోడ్డు విస్తరణకు అడ్డంకులు ఎక్కడ ఉన్నాయో, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం రోడ్డు ,ఎస్ సి కాలనీ మీదుగా గాంధీ సెంటర్ , యూనియన్ బ్యాంక్ మీదుగా కొలతలతో మార్కింగ్ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆర్ అండ్ బి అధికారులు మాట్లాడుతూ,రోడ్డు పనులలో భాగంగా ప్రస్తుతం ఉన్న 12 అడుగుల మేర ఉన్న రోడ్డును 40 అడుగులకు విస్తరించనున్నట్లు, ప్రధాన కూడలి సెంటర్ లో రోడ్డు 50 అడుగుల వరకు రోడ్డు విస్తరణ చేయనున్నట్లు డిఇ శ్యామ్ తెలిపారు.ఈ విస్తరణ కార్యక్రమంలో ఏఈ అనిల్,కలిసి సొసైటీ చైర్మన్ మూల మధుకర్ రెడ్డి,తిరుమల ప్రభాకర్ రెడ్డి,తమ్మిశెట్టి వెంకటపతి,విరబోయిన సంపత్, పగడాల శ్రీనివాస్, సూరం సుధాకర్ రెడ్డి,మండ నాగరాజు,చెరుకుపల్లి నర్సయ్య,గుంజ వీరస్వామి,బరిగేలా ఉపేందర్,ఇతర కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నర్సంపేట ఆర్డిఓ ఉషారాణి కి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన టీఎన్జీఓ నాయకులు

నర్సంపేట టౌన్ రిపోర్టర్ జనవరి 4(నిజం న్యూస్) నర్సంపేట ఆర్డిఓ ఉషారాణి కి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన టీఎన్జీఓ నాయకులు.ఈ సందర్భంగా ఆర్డీఓ ఉషారాణి మాట్లాడుతూ నూతన సంవత్సరం లో కొత్త ఉత్సాహం తో టీఎన్జీఓ ఉద్యోగులు కష్టపడి పని చేసి ప్రజల మెప్పుపొంది ప్రభుత్వానికి మంచి పేరు తేవాలని కోరారు.ఈ కార్యక్రమం లో అధ్యకులు కదారి సురేష్ రెడ్డి, కార్యదర్శి హర్షవర్ధన్ రెడ్డి, జాయింట్ సెక్రేటరీ లక్ష్మణ్,యాకుబ్ పాషా, పబ్లిక్ సెక్రటరీ కుసుమ శివ, ఈసి మెంబర్ మీనా, అరుణ, మల్లిఖార్జున్ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి టాలెంట్ టెస్ట్ కు గండి సాయి ఎంపిక ..

-మరిపెడ మోడల్ స్కూల్ విద్యార్థి అత్యుత్తమ ప్రతిభ

-జిల్లాస్థాయి పోటీల్లో తృతీయ స్థానంలో విజయం..

డోర్నకల్ నియోజకవర్గ ఇన్చార్జి మరిపెడ జనవరి 04 నిజం న్యూస్ మరిపెడ మోడల్ స్కూలుకు చెందిన పదవ తరగతి విద్యార్థి గండి సాయి గౌడ్ రాష్ట్రస్థాయి సోషల్ టాలెంట్ టెస్టులో ఎంపికయ్యాడు. మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో శనివారం నిర్వహించిన సోషల్ టాలెంట్ టెస్టులో గండి సాయి గౌడ్ అత్యుత్తమ ప్రతిభ కనబరిచాడు. ఈ సందర్భంగా జిల్లా స్థాయి టాలెంట్ టెస్టులు తృతీయ స్థానంలో విజయం సాధించి రాష్ట్రస్థాయి సోషల టాలెంట్ టెస్ట్ కి ఎంపికైనట్లు మరిపెడ ఎంఈఓ అనితా దేవి తెలిపారు. మరిపెడ ఉన్నత పాఠశాలలో బహుమతులను ప్రకటించారు. ఇటీవల మండల స్థాయిలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలు, ప్రైవేటు పాఠశాలల విద్యార్థులకు టాలెంట్ టెస్ట్ నిర్వహించినట్లు తెలిపారు. టాలెంట్ టెస్ట్ నిర్వహించడంలో భవిష్యత్ తరాలకు ఇది ఎంతో ఉపయోగమన్నారు. అంతేగాక ఇలాంటి టెస్టుల ద్వారా వార్షిక పరీక్షలు తదితర ఎంట్రెన్స్ టెస్టులకు ఇది ఎంతో విద్యార్థులకు ఉపయోగకరమన్నారు.

ఐసిడిఎస్ సిబ్బంది అందరూ క్షేత్రస్థాయి లో అంకితభావంతో లబ్దిదారులకు నాణ్యమైన సేవలు అందించి ములుగు జిల్లాను అన్ని అంశాల్లో ముందంజలో నిలపాలి

- జిల్లా సంక్షేమ అధికారిణి కూచన శిరీష.

ఏటూరునాగారం(ములుగు) జనవరి04 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో:ములుగు జిల్లా కేంద్రం లోని జిల్లా సంక్షేమ శాఖ కార్యాలయం లో జిల్లాలోని 4 ఐసిడిఎస్ ప్రాజెక్టుల పరిధిలోని అన్ని సెక్టార్ల సూపర్వైజర్లు, జిల్లా ఐసిడిఎస్ ప్రాజెక్టు ఆఫీస్ లో పనిచేయుచున్న కార్యాలయ సిబ్బంది, ఐటి వింగ్ జిల్లా కోఆర్డినేటర్ మరియు పోషణ్ అభియాన్ సిబ్బందితో ఐసిడిఎస్ ద్వారా జిల్లాలో జరుగుతున్న వివిధ కార్యక్రమాలపై సమీక్షా సమావేశము నిర్వహించారు. ఈ సందర్భంగా గతనెల నిర్వహించిన సమీక్షా సమావేశంలో తీసుకున్న నిర్ణయాలు వాటి అమలు స్థితిగతులను పరిశీలించారు. అనంతరం జిల్లా సంక్షేమ అధికారిణి కే. శిరీష మాట్లాడుతూ రాష్ట్ర స్థాయిలో ఐసిడిఎస్ సేవలను మరింత పటిష్టంగా అమలుచేయడం పై మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ (సీతక్క) రాష్ట్ర స్థాయి లో సమీక్షా సమావేశంను నిర్వహించారని తెలిపారు. ఎలాంటి లోటుపాట్లు లేకుండా లబ్దిదారులకు ఐసిడిఎస్ ద్వారా సమగ్రమైన సేవలను ఎలా అందించాలని అన్ని జిల్లాల జిల్లా సంక్షేమ అదికారులకు దిశా నిర్దేశం చేశారని తెలిపారు. అందులో భాగంగానే జిల్లాలో ఈ సమీక్షా సమావేశాన్ని నిర్వహించడం జరిగిందని అన్నారు. లబ్దిదారులకు సకాలంలో నాణ్యమైన సేవలు అందాలంటే జిల్లాలో ఉన్న సీడీపీవో లు మరియు వివిధ సెక్టార్ల సూపర్వైజర్లు, పోషణ్ అభియాన్ సిబ్బంది మరియు కార్యాలయ సిబ్బంది అందరు సమన్వయముతో పని చేయాలని సూచించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలో గర్భిణీలు, బాలింతలు మరియు 3 నుండి 6 సం.ల లోపు వయస్సున్న పిల్లలు అందరూ ప్రతీ రోజు అంగన్వాడీ కేంద్రానికి హాజరయ్యేలా చూడాలని, లబ్దిదారులకు అక్కడే నాణ్యమైన పౌష్టికాహార%శీ% అందించాలని సూచించారు. 3 నుండి 6 సం.ల వయస్సున్న పిల్లలకు కార్పోరేట్ కీ దీటుగా తెలంగాణ ప్రభుత్వం ప్రత్యేక చొరవతో అమ్మ మాట %-% అంగన్వాడీ బాట అనే వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం జరిగిందని, దాన్ని పూర్తి స్థాయిలో విజయవంతం చేసేందుకు జిల్లాలోని అంగన్వాడీ టీచర్లకు ప్రత్యేక శిక్షణను కూడా అందించడం జరిగిందని గుర్తుచేశారు. కావున ఈ అంగన్వాడీ కేంద్రాలకు హాజరయ్యే 3 నుండి 6 సం.ల వయస్సున్న చిన్నారులకు తప్పనిసరిగా ఆట పాటలతో కూడిన పూర్వప్రాథమిక విద్యను అందించాలని సూచించారు. అలాగే మన శాఖ ద్వారా లబ్దిదారులకు అందించే వివిధ రకాల సేవలను ఎప్పటికప్పుడు ఆన్లైన్ లో నమోదు చేసి వాటిని నిరంతరం సులభరీతిలో పర్యవేక్షించేలా వివిధ యాప్ లను ప్రారంభించడం జరిగిందని ఈ కార్యక్రమాన్ని కూడా విజయవంతంగా నిర్వహించేందుకు అంగన్వాడీ టీచర్లకు అందరికీ స్మార్ట్ ఫోన్ లు కూడా అందించడం జరిగిందని అన్నారు. కాగా అంగన్వాడీ టీచర్లు తమ అంగన్వాడీ కేంద్రాల ద్వారా లబ్ది దారుల నమోదు, వారి హాజరు, వారికి అందిస్తున్న సేవలకు సంబందించిన వివిధ వివరాలను పోషణ్ ట్రాకర్ యాప్ లలో విధిగా నమోదు చేసేలా సెక్టార్ స్థాయి లో సూపర్వైజర్లు, ప్రాజెక్టు స్థాయి లో సీడీపీవో నిరంతరం పర్యవేక్షి%శీ%చాలని సూచించారు. ఏమైనా సాంకేతిక సమస్యలు ఉంటే ప్రతీ ప్రాజెక్టు కుఅందుబాటులో ఉన్న పోషణ్ అభియాన్ సిబ్బంది సేవలను వినియోగి%శీ%చుకోవాలని సూచించారు. కావున, క్షేత్రస్థాయి నుండి జిల్లా స్థాయి వరకు ఉన్న అధికార యంత్రాంగం అందరూ అంకితభావంతొ మరియు సమన్వయము తో పనిచేసి మన జిల్లా కలెక్టర్ దివాకర మార్గదర్శకత్వం లో మన మంత్రి దనసరి అనసూయ (సీతక్క) ఆలోచనలకు అనుగుణంగా మన ములుగు జిల్లాను అన్ని అంశాల్లో ముందజలో ఉంచేలా కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ములుగు, తాడ్వాయి, ఏటూరునాగారం, వెంకటాపురం ప్రాజెక్టుల పరిధిలోని అన్ని సెక్టార్ల సూపర్వైజర్లు, జిల్లా ఐసిడిఎస్ ప్రాజెక్టు ఆఫీస్ లో పనిచేయుచున్న కార్యాలయ సిబ్బంది,ఐటి వింగ్ జిల్లా కోఆర్డినేటర్ మరియు పోషణ్ అభియాన్ సిబ్బందితో తదితరులు పాల్గొన్నారు.

మెగా జాబ్ మేళా సద్వినియోగం చేసుకోవాలి

- జాబ్ మేళా పోస్టర్ల ఆవిష్కరణ.

- జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.

ఏటూరునాగారం (ములుగు) జనవరి04 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో:జిల్లా గ్రామీణాభివృద్ధి - ఈజీ ఎం ఎం హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మెగా జాబ్ మేళా సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. తెలుపుతూ శనివారం కలెక్టర్ తన ఛాంబర్లో జాబ్ మేళా పోస్టర్లను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రసిద్ధిగాంచిన 50 ప్రైవేటు కంపెనీల నుండి ఈనెల 7న పి ఎస్ ఆర్ గార్డెన్స్ చల్వాయి నందు నిర్వహిస్తున్న మెగా జాబ్ మేళాకు నిరుద్యోగ యువతీ యువకులు హాజరై వివిధ కంపెనీ లలో ఉద్యోగం పొంది విధంగా, మెగా జాబ్ మేళా సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు ఇంచార్జీ ఎం. సంపత్ రావు, కలెక్టరేట్ ఏవో రాజ్ కుమార్, డిపిఆర్ఓ రఫిక్, డిపిఎం ఏ.సతీష్ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదాల నియంత్రణకు పటిష్ట చర్యలు...

- రాష్ట్ర రవాణా, బిసి సంక్షేమ శాఖల మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్.

- రోడ్డు భద్రత ప్రమాణాల అవగాహనపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన మంత్రి పొన్నం ప్రభాకర్.

ఏటూరునాగారం(ములుగు) జనవరి04 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో:రాష్ట్రంలో రోడ్డు ప్రమాదాలను నియంత్రించేందుకు పటిష్ట చర్యలు తీసుకోవాలని, ప్రతి ఒక్కరికి రోడ్డు భద్రత ప్రమాణాలపై అవగాహన కల్పించేలా రోడ్డు భద్రతా మాసోత్సవాలను విజయవంతంగా నిర్వహించాలని రాష్ట్ర రవాణా, బిసి సంక్షేమ శాఖల మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ అన్నారు.శనివారం మంత్రి, హైదరాబాద్ నుంచి రోడ్లు, భవనాల శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ వికాస్ రాజ్ తో కలిసి రోడ్డు భద్రత మాసోత్సవాల నిర్వహణపై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., ఎస్పి షభరిష్, ఆర్డీఓ కే. వెంకటేష్ లతో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, గతంలో కేంద్ర ప్రభుత్వం రోడ్డు భద్రత వారోత్సవాలు నిర్వహించేదని, దీని ప్రాధాన్యతను దృష్టిలో ఉంచుకొని జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవం చేపడుతున్నట్లు అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రతి శాఖను భాగస్వామ్యం చేస్తూ వినూత్నంగా ప్రజలకు చేరేలా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. రోడ్డు భద్రత ప్రమాణాలపై అవగాహన కార్యక్రమాలు ప్రతి గ్రామంలో జరగాలని అన్నారు. పిల్లల్లో రోడ్డు భద్రతా ప్రమాణాల పై అవగాహన కల్పించేందుకు ప్రైవేట్, ప్రభుత్వ పాఠశాలల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. సంక్రాంతి సెలవుల తర్వాత ప్రతి జిల్లా, మండల హెడ్ క్వార్టర్ లో భారీ ర్యాలీ చేపట్టాలని అన్నారు.ఆర్ అండ్ బీ, పంచాయతీ రాజ్ శాఖ తమ పరిధిలో రోడ్డు భద్రతా ప్రమాణాల కార్యక్రమాలు జరగాలని అన్నారు. రవాణా శాఖ, పోలీస్ శాఖ, విద్యాశాఖ, రోడ్డు భవనాలు, పంచాయతీ రాజ్ శాఖ అధికారులు సమన్వయంతో పనిచేస్తూ రోడ్డు భద్రత కార్యక్రమాలు విజయవంతం చేయాలని, రోడ్డు ప్రమాదాల నియంత్రణకు మనమంతా కలిసిపని చేయాలని అన్నారు. రోడ్డు భద్రత ప్రమాణాల కార్యక్రమాలకు విస్తృత ప్రచారం ఉండాలని, స్థానిక మంత్రులు, ప్రజాప్రతినిధులను భాగస్వామ్యం చేయాలని అన్నారు. రోడ్డు భద్రత ప్రమాణాల అవగాహన కార్యక్రమాల్లో హెల్మెట్ వినియోగం వల్ల కలిగే లాభాలను విస్తృతంగా ప్రచారం చేయాలని, ద్విచక్ర వాహన దారులు హెల్మెట్ వినియోగించేలా ప్రోత్సహిస్తూ కొంతమందికి హెల్మెట్ పంపిణీ చేయాలని, ఈ కార్యక్రమాలను సామాజిక మాధ్యమాల ద్వారా విస్తృత ప్రచారం కల్పించాలని అన్నారు. మహిళల ప్రయాణికుల సంఖ్య పెరిగిన మార్గాలలో బస్సులు పెరిగే విధంగా చర్యలు తీసుకోవాలని మంత్రి అన్నారు. రవాణా శాఖ అధికారులు రోడ్డు భద్రతా కార్యక్రమాలను ముందుండి నిర్వహించాలని, పాఠశాలల్లో రోడ్డు భద్రత ప్రమాణాలపై పోటీ పరీక్షలు నిర్వహించాలని అన్నారు. రెసిడెన్షియల్ పాఠశాలల్లో పిల్లలకు మెస్ చార్జీలు పెంచామని, వారికి రుచికరమైన నాణ్యమైన ఆహారం అందే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. పిల్లలకు అందించే ఆహార నాణ్యతను కలెక్టర్లు, ఉన్నతాధికారులు తనిఖీ చేయాలని, కాంట్రాక్టర్లకు బిల్లులు త్వరగా చెల్లిస్తున్నామని , నాణ్యత అంశంలో ఎక్కడ రాజీ ఉండవద్దని అన్నారు. రోడ్డు భవనాల శాఖ స్పెషల్ సీఎస్ వికాస్ రాజ్ మాట్లాడుతూ, జనవరి నెల మొత్తం రోడ్డు భద్రత ప్రమాణాల కార్యక్రమాలను నిర్వహించాలని అధికారులకు తెలిపారు. ప్రస్తుత సమాజంలో జరిగే రోడ్డు ప్రమాదాలలో 75 శాతం డ్రైవర్ తప్పుల వల్ల జరుగుతున్నాయని అన్నారు. రాష్ట్రంలోని వాహనాలు నడిపే ప్రతి ఒక్కరికి రోడ్డు భద్రత ప్రమాణాలు, పాటించాల్సిన నియమ నిబంధనలపై అవగాహన కల్పించాలని అన్నారు.రోడ్లపై ప్రమాదాలు జరిగినప్పుడు అంబులెన్స్ ఏ ఆసుపత్రికి తీసుకుని రావాలి ఒక ప్రణాళిక ఉండాలని, దీనిపై అవగాహన కల్పించాలని అధికారులకు ఆయన సూచించారు. ప్రతి జిల్లా స్థాయిలో ఉన్న రోడ్డు సేఫ్టీ కౌన్సిల్ సమావేశం నిర్వహించి, ఆక్సిడెంట్ ప్రోన్ ఏరియా గుర్తించాలని, అక్కడ అవసరమైన చర్యలు చేపట్టాలని అన్నారు.ప్రతి పాఠశాల పరిసరాలలో ఎటువంటి ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు పాటించాలని అన్నారు. పాఠశాలల్లో విద్యార్థులకు చిన్నతనం నుంచి ట్రాఫిక్ రూల్స్ పై అవగాహన ఉండాలని అన్నారు. రోడ్డు భద్రత ప్రమాణాలపై లోకల్ ఎఫ్ఎం రేడియో, కేబుల్ చానల్స్ లో టెలికాస్ట్ అయ్యేలా చూడాలని అన్నారు. రోడ్లు భవనాల శాఖ, పంచాయతీ రోడ్లు, జాతీయ రహదారుల్లో అవసరమైన సైన్ బోర్డులు ఉండేలా జిల్లా రవాణా శాఖ అధికారి పర్యవేక్షించాలని సూచించారు. ఈ వీడియో సమావేశంలో సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇళ్ల సర్వేను నిర్దిష్ట గడువులోగా పూర్తి చేయాలి

- ఇందిరమ్మ ఇళ్ల సర్వే ప్రగతి పై సమీక్షించిన..

- జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.

ఏటూరునాగారం (ములుగు) జనవరి04 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో:ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల సర్వేను అత్యంత పారదర్శకంగా నిర్వహించి నిర్దిష్ట గడువులోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఇందిరమ్మ ఇళ్ల సర్వే పురోగతిని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., అదనపు కలెక్టర్లు సి హెచ్ మహేందర్ జి, సంపత్ రావు లతో కలసి సమీక్షించి త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా అర్హులైన లబ్ధిదారులకు లబ్ధి చేకూర్చేందుకు మొబైల్ యాప్ సర్వేను పకడ్బందీగా నిర్వహించాలన్నారు. ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. క్షేత్రస్థాయిలో ఇబ్బందులు, ఇప్పటివరకు సేకరించిన వివరాలను ఆన్లైన్లో అప్లోడ్ చేసిన వివరాల గురించి అధికారులతో తెలుసుకున్నారు. వివరాలను పరిశీలించి అధికారులకు పలు సూచనలు ఇచ్చారు. తక్కువగా ఇందిరమ్మ ఇళ్ల సర్వే నమోదులో వెనుకంజలో ఉన్న మండలాల ప్రత్యేక అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకుని త్వరగా పూర్తి అయ్యేలా చూడాలని కలెక్టర్ ఆదేశించారు. అన్ని గ్రామస్థాయిలో పెండింగ్లో ఉన్న దరఖాస్తులను పూర్తి చేయాలన్నారు. పీఎం ఆవాస్ యాప్లో సర్వేయ ర్లు ప్రభుత్వ మార్గదర్శకాలను అనుసరించి తప్పిదాలకు తావులేకుండా వివరాలను సేకరించి ఇందిరమ్మ యాప్లో లాగిన్ అయ్యి వివరాలను పక్కాగా నమోదు చేయాలన్నారు. నిర్ణీత గడువులోగా సర్వేను పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. అంతకుముందు మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం అమలు తీరు క్లస్టర్ల వారిగా పని దినాలు, చేపడుతున్న పనులు, తదితర అంశాల పై కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు, ఆర్డీఓ, మండల ప్రత్యేక అధికారులు, ఎపిడి, ఎంపిడిఓ లు, ఎం పి ఓ,లతో సమగ్రంగా సమీక్షించారు.ఈ సందర్భంగా కలెక్టర్ నర్సరీలు, వనమహోత్సవం, తదితర అంశాల పై అన్ని మండలాల ఎంపిడిఓ లు ఆయా మండలాల్లో సాధించిన లక్ష్యాల ను అడిగి తెలుసుకున్నారు.మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం కింద నిర్దేశించిన లక్ష్యాలను గడువు లోగా పూర్తి చేయాలనీ ఆదేశించారు. జిల్లాలో మహిళా సంఘాలకు బ్యాంకు లింకేజి, శ్రీనిధి ద్వారా అర్హత కలిగిన సంఘాలకు రుణాలనువచ్చే జనవరి 31 లోగా టార్గెట్ ప్రకారం రుణాలను పంపిణీ చేపట్టాలని తెలిపారు. లక్ష్యానికి అనుగుణంగా పంపిణీ చేయాలని తెలిపారు. అదే విధంగా రుణాల పంపిణీ తో పాటు రికవరీ వంద శాతం చేయాలని తెలిపారు.క్షేత్ర స్థాయి సిబ్బందితో సమీక్షించాలని, రికవరుల పై ప్రత్యేక శ్రద్ధ కనబరాచాలని తెలిపారు. ఈ సందర్భంగా ఆయా మండలాల్లో సాధించిన లక్ష్యాల ను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు.ఈ సమావేశం లో ఆర్డీఓ వెంకటేష్, ఎల్డిఎం, ఏ పి డి, మండల ప్రత్యేక అధికారులు, తహశీల్దార్లు, ఎంపిడి ఓ లు, ఎం పి ఓ లు, ఏ పి ఓ లు, ఏ పి ఎంలు, సి సి లు, ఎస్ బి ఎం, టి ఎ లు, తదితరులు పాల్గొన్నారు.

గార్ల ఏరియాలో మోటర్ల చోరీ...

- చోరీలను పట్టుకున్న గార్ల పోలీసులు.

గార్ల, జనవరి 4, నిజం న్యూస్:-ఈసం రాంబాబు సీమ వెంకటేశ్వర్లు ఈసం చుక్కయ్య సింగరేణి మండలం కు చెందిన వారు ఒక ముఠాగా ఏర్పడి రాత్రి సమయాలలో బావులను ఇళ్లను లక్ష్యంగా చేసుకొని మోటార్ దొంగతనాలు చేస్తున్నారు. అయితే గార్ల ఏరియాలోని సిరిపురం, మర్రిగూడెం గార్ల, చుట్టుపక్కల గ్రామాలలో, మోటర్, సైకిల్ మోటార్లు, దొంగతనాలు చేసి రోడ్డుపై పెట్టి తరలించుటకు సదరు వ్యక్తులు కుట్రలు పన్ను తుండగా గార్ల పోలీసులు పెట్రోలింగ్ చేస్తుండగా అనుమానం వచ్చి పట్టుకొని విచారించగా నేరాలు ఒప్పుకోవడం జరిగినట్లు, వీటి విలువ సుమారు ఒక లక్ష రూపాయల వరకు ఉంటుందని, గార్ల బయ్యారం సీఐ బి, రవి కుమార్ తెలిపారు. ఇట్టి వారు గతంలో కూడా అనేక దొంగతనాలకు పాల్పడినట్లు కేసులు కూడా నమోదు అయినట్లు గార్ల ఎస్ఐ షేక్ రియాజ్ పాషా తెలిపారు.

వాహనదారులు ప్రభుత్వ నిబంధనలు పాటించాలి

- ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి ఎస్సై సంతోష్

డోర్నకల్ నియోజకవర్గ ఇన్చార్జి మరిపెడ జనవరి 04 నిజం న్యూస్ వాహనదారులు సేఫ్టీకి ప్రాధాన్యత ఇవ్వాలని తమపైన ఆధారపడిన కుటుంబ సభ్యుల సంక్షేమం కోసం ఆలోచించాలని మరిపెడ సెకండ్ ఎస్సై గంధ్ర సంతోష్ అన్నారు.శనివారం మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో మండల పరిధిలోని వాహనదారులకు రోడ్డు భద్రత పై అవగాహన కల్పించారు.రోజురోజుకు వాహనాల సంఖ్య విపరీతంగా పెరగడంతో రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా చోటు చేసుకుంటున్న ప్రస్తుత తరుణంలో రోడ్డు భద్రతపై ప్రతి ఒక్క వాహనదారుడు శ్రద్ధ వహించాలని,ప్రభుత్వ నిబంధనలు పాటిస్తూ సేఫ్టీకి ప్రాధాన్యత ఇస్తూ వాహనాలు నడపాలని,ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని,ఇన్సూరెన్స్ ప్రీమియం సమయం ప్రకారం చెల్లించాలని,నిబంధనలు పాటించని వారిపైన ప్రస్తుత చట్టం ప్రకారం అధిక జరిమానా పడే అవకాశం ఉన్నందున జాగ్రత్త వహించాలని వాహనదారులను ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో ఆయన వెంట హెడ్ కానిస్టేబుల్ కాటయ్య,కానిస్టేబుల్ స్వామి,ఇతర సిబ్బంది సందీప్,వాహనదారులు,తదితరులు పాల్గొన్నారు.

మాకుల ఆలయం లో ప్రత్యేక పూజలు

డోర్నకల్ నియోజకవర్గ ప్రతినిధి మరిపెడ జనవరి 4 నిజం న్యూస్ ధనుర్మాసం పురస్కరించుకుని మున్సిపల్ కేంద్రంలోని సుప్రసిద్ధ స్వయంభు మాకుల శ్రీ వేంకటేశ్వర ఆలయంలో శనివారం భక్తుల రద్దీ తో కిటకిటలాడింది. మహా విష్ణువును భక్తిమార్గం ద్వారా సులభంగా తన పాశురాల ద్వారా కీర్తనం చేసి స్వామిలో అమ్మవారు లీనమైన తీరు భక్తులకు అర్చకులు నల్లన్ చక్రవర్తుల లక్ష్మణ చార్యులు వివరించారు. హరినామ సంకీర్తన ద్వారా జగన్నాథుని చేరుకోవచ్చని గోదాదేవి లోకానికి చా టిందన్నారు. పరమ పవిత్రమైన ధనుర్మాస లో స్వామి వారిని కొలిచిన వారికి ఇహ పర బాధలు తొలగి శాంతి సౌభాగ్యం కలుగుతాయని తెలిపారు. కార్యక్రమంలో వుల్లి శ్రీను, దిలీప్,ముది రెడ్డి రవీంద్ర రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ట్రేడ్ యూనియన్ ఆధ్వర్యంలో కార్మిక సమస్యలు పరిష్కారం

- బీసీడబ్ల్యూఎఫ్-సిఐటియు మండల సహాయ కార్యదర్శి సూరబోయిన బిక్షం

డోర్నకల్ నియోజకవర్గ ఇన్చార్జి మరిపెడ జనవరి 04 నిజం న్యూస్ కార్మిక సమస్యల పరిష్కారం కోసం సిఐటియు ట్రెడ్ యూనియన్ ద్వారా సమస్యలు పరిష్కారం అవుతాయని బీసీ డబ్ల్యూ ఎఫ్ సిఐటియు మండల సహాయ కార్యదర్శి సూరబోయిన బిక్షం అన్నారు. శనివారం మరిపెడ పట్టణంలో భవన నిర్మాణ కార్మిక సంఘం కార్మికుల సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపట్టారు. కార్మికుల హక్కుల కోసం నిరంతరం పోరాడుతున్న సంఘం సిఐటియు అన్నారు. సంఘం ద్వారా కార్మిక సమస్యలు పరిష్కరించుకున్నామని పేర్కొన్నారు. ప్రతి కార్మికుడు లేబర్ కార్డు తీసుకోవాలని లేబర్ కార్డు ద్వారా కార్మికుల కుఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సురబోయిన స్వరాజ్యం, సిదుముల్లా వెంకన్న, తుమ్మనబోయిన వెంకన్న, గంధసిరి వెంకన్న, బానోత్ శంకర్, భూక్యా బాలు నాయక్, బానోత్ జమ్మల నాయక్, భానోత్ వెంకన్న, తదితరులు ఉన్నారు.

నూతన అంబులెన్స్ సేవలను ప్రారంభించిన ఎమ్మెల్యే డా.మురళీ నాయక్

- అత్యవసర వాహనాల జిల్లా కో ఆర్డినేటర్ బత్తిని మహేష్

గూడూరు ప్రతినిధి జనవరి 04 నిజం చెబుతాం గూడూరు మండలానికి ... అత్యాధునిక సౌకర్యాలతో రూపొందించిన నూతన 108,102 అంబులెన్స్ సేవలను జెండా ఊపి ప్రారంభించిన గౌరవ మహబూబాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే డా.భూక్యా మురళీ నాయక్ అనంతరం ఎమ్మెల్యే ని వైద్య అధికారులు శాలువాతో సత్కరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే డా.మురళీ నాయక్ మాట్లాడుతూ పేద ప్రజలకు మరింత ఆరోగ్య సేవలు అందించడానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక దృష్టిసరించారు, మారుమూల ప్రాంతంలోని ప్రజలకు ఆరోగ్య సేవలు అందించడానికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుంది అని ఎమ్మెల్యే డా. మురళీ నాయక్ అన్నారుఈ విధంగా వైద్య శాఖ మంత్రివర్యులు దామోదర్ రాజనర్సింహ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారుతెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రోడ్డు ప్రమాదాలు, ఇతర ప్రమాదాలు జరిగినప్పుడు క్షతగాత్రులను ఆసుపత్రులకు చేర్చేందుకు 108 వాహనాలను ఏర్పాటు చేయడం జరిగింది అన్నారు.గర్భిణులు, బాలింతలు వైద్య సేవల కోసం ప్రైవేట్ వాహనాలను ఆశ్రయించకుండా 102 (అమ్మ వాహనం) అంబులెన్స్ సేవలను సద్వినియోగం చేసుకోవాలన్నారు.రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రవ్యాప్తంగా పేద ప్రజల ఆరోగ్య రక్షణకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతుంది అని,ఆపద సమయంలో ఈ అంబులెన్స్ దోహదపడుతుందని తెలిపారు.అలాగే ఆపద సమయం లో అత్యవసర వాహనాల ను మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అత్యవసర వాహనాల జిల్లా కో ఆర్డినేటర్ బత్తిని మహేష్ అన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు మండల నాయకులు, అధికారులు, కార్యకర్తల తో పాటు పైలట్ లు శ్రీకాంత్, ప్రశాంత్, అనిల్ ఈ ఎం టి లు శ్రీనివాస్, బుచ్చిరెడ్డి తది తరులు పాల్గొన్నారు

పార్టీలకతీతంగా సంక్షేమ పథకాలు ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి

వరంగల్ ప్రతినిధి జనవరి 4 నిజం చెపుతా%శీ% వరంగల్ పరకాల పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో 17వ డివిజన్ కు సంబంధించిన కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులను ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పరకాల శాసనసభ్యులు ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి పంపిణీ చేయడం జరిగింది. కల్యాణ లక్ష్మి షాది ముబారక్ సంబంధించిన లబ్ధిదారులను 17వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పసునూరి వేణుగోపాల్ (సాల్మన్) ఆధ్వర్యంలో పరకాల క్యాంపు పట్టణంలో ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి చేతుల మీదుగా చెక్కులు పంపిణీ చేయడం జరిగింది. రేవూరి ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ పార్టీలకతీతంగా సంక్షేమ పథకాలు అందించడమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యమని పరకాల శాసనసభ్యులు ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి అన్నారు. ఎల్ఓసి ఇలా ద్వారా ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి చెక్కులను పంపిణీ చేయడం జరిగింది గత ప్రభుత్వంలో లబ్ధిదారులకు కనీసం సీఎం నిధులు కూడా ఇవ్వలేదని కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక పెండింగ్ వాటిని కూడా మంజూరు చేసి లబ్ధిదారులకు అందజేయడం జరుగుతుంది అన్నారు. ముందు ముందు ప్రతి పేద కుటుంబానికి పేద ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం నుండి షాదీ ముబారక్ చెక్కులు గాని కళ్యాణ లక్ష్మి చెక్కులు గాని ఇందిరమ్మ ఇండ్లు గాని పార్టీలకతీతంగా ప్రజలకు అందుబాటులో ఉంటాయని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు డివిజన్ సమన్వయ కమిటీ సభ్యులు తాటికాయల రాజు వడ్డే కోటేశ్వర్ ఇందిరమ్మ కమిటీ సభ్యులు ఎల్లపురం భరత్ పసునూరి శ్రావణ్ కుమార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు

గిరిజనతండా జోలికొస్తే తరిమికొడతాం గిరిజన గ్రామ పంచాయతీల జోలికి రావద్దు

-ఎన్ టి వి ఎస్ రాష్ట్ర అధ్యక్షులు బానోత్ రామన్న నాయక్

వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలని పత్తి నాయక్ తండ గ్రామపంచాయతీలో గిరిజన విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సమావేశంలో నవ తెలంగాణ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు బానోతు రామన్న నాయక్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర సాధనలో లంబాడి గిరిజన ప్రజలు క్రియాశీల పాత్ర పోషించడం జరిగింది. నర్సంపేట నియోజకవర్గంలో 40,000వేలపై బడి లంబాడి ఓట్లు దండుకొని లంబాడీలకే ద్రోహం తలపెడుతున్న స్థానిక ప్రజాప్రతినిధులారా ఖబర్దార్.. లంబాడి ప్రజల ఓట్లతో రెండు సార్లు శాసనసభకు ఎన్నికై పాము తన పిల్లలకు మింగినట్టు మా లంబాడీ ఓట్లు దండుకొని మా మీదే కక్షపూరితమైన కుట్ర పన్న డం నీకు తగునా..? ఇప్పటికైనా మీయొక్క మొండి వైఖరిని మార్చుకొని చెన్నారావుపేట మండలంలోని పత్తి నాయక్ తండ గ్రామపంచాయతీని గత ప్రభుత్వం 2018 సంవత్సరంలో నూతన గ్రామపంచాయతీ గా ఏర్పాటు చేసి ఐదు సంవత్సరాలపాటు మా తండాలో మా రాజ్యం అనే నినాదంతో గ్రామ అభివృద్ధికి పాటుపడుతున్న గ్రామపంచాయతీని అభివృద్ధి చేయడం జరిగింది ఈ క్రమంలో తమ స్వార్థ రాజకీయాల కోసం గ్రామ పంచాయితీ విలీనానికి కుట్ర పన్నడం సరైన ధోరణి కాదని ఇప్పటికైనా మీ వైఖరి మార్చుకోకుంటే మీకు ఏ లంబాడీతండాల్లో రానివ్వకుండా తరిమి తరిమి కొడతామని మీకు రాజకీయ సమాధిని చేస్తామని వారు హెచ్చరించారు. మీ అంగ బలం డబ్బు బలం అధికార బలంతో స్థానిక అధికారులతో ఎంపీడీవో తో దొంగ తీర్మానాలు చేయించి గిరిజన లంబాడీల మధ్య చిచ్చు రేపే ప్రయత్నం చేస్తున్నటువంటి స్థానిక ఎమ్మెల్యే ఇకపై గిరిజనులపట్ల సానుకూలంగా ఉండాలని ఉన్నత జిల్లా అధికారుల అదేశాలు లేకుండా, గ్రామ సభ నిర్వహించ కుండానే దొంగ తీర్మానాలు చేసి పంపించిన గిరిజన ద్రోహి స్థానిక ఎంపీడీవో పైతక్షణమే చర్యలు తీసుకొని వారిని సస్పెండ్ చేయాలని డిమాండ్ చేస్తూన్నాం. లేనిపక్షంలో గిరిజన విద్యార్థులు, యువతీయువకులు వివిధ గిరిజన ప్రజ సంఘాల మేధావులతో పెద్ద ఎత్తున రాష్ట్ర స్థాయిలో ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని వారు పేర్కొన్నారుఈ కార్యక్రమంలో టి ఎన్ ఎస్ ఎఫ్ జిల్లా కార్యదర్శి ధరవత్ సుభాస్

నాయక్, భూక్యా కళ్యాణ్ నాయక్, భూక్యా మంగిలాల్, బోడ మురళీ నాయక్, శంకర్ నైక్, స్వామి నాయిక్ తదితరులు పాల్గొన్నారు.

డిపెండెంట్ ఉద్యోగాల వయోపరిమితి పెంపు ఘనత ఏఐటీయూసీదే

- కార్మికుల సొంతింటి కల నెరవేర్చే దిశగా చర్చిస్తున్నాం
- ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాజ్ కుమార్ గారు

జయశంకర్ భూపాలపల్లి (నిజం చెపుతాం) జనవరి 4: కార్మికుల సొంతింటి కల 10 లక్షల వడ్డీ లేని రుణాల కోసం యాజమాన్యంతో చర్చించడం జరిగిందని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్ అన్నారు.శనివారం కేటీకే -1గనిలో ఏఐటీయూసీ పిట్ సెక్రటరీ ఏ.సదయ్య అధ్యక్షతన గేట్ మీటింగ్ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ప్రధాన కార్యదర్శి కొరిమి.రాజ్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ సింగరేణిలో నూతన గనులు ఏర్పాటు చేయడం ఎంతో అవసరమని, ఈ విషయంపై యాజమాన్యంతో చర్చించడం జరిగిందని త్వరలోనే నూతన గనుల ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. అలాగే గుర్తింపు సంఘంగా గెలిచిన అనతి కాలంలోనే పలు డిమాండ్లను సాధించడం జరిగిందని తెలిపారు. అందులో భాగంగా డిపెండెంట్ ఉద్యోగాల వయోపరిమితి 40 సంవత్సరాల వయసుకు పెంచడం పెంచడం జరిగిందని వివరించారు. అలాగే టెక్నీషియన్లకు, మైనింగ్ సూపర్వైజర్లకు సర్ఫేస్ లో సూటబుల్ జాబ్ ఇవ్వడం, గతంలో మైనింగ్ సర్టిఫికెట్ ఆలస్యం కావడం వల్ల ఉద్యోగాలు పోయిన జేఎంఈటి లకు తిరిగి ఉద్యోగాలు ఇప్పించడం ఏఐటీయూసీ కూడా ఘనతే అని తెలిపారు. అంతేకాకుండా గుర్తింపు సంఘం ఎన్నికల్లో ఇచ్చిన హామీల్లో భాగంగా 20 లక్షల వడ్డీ లేని రుణం, సొంత ఇంటి స్థలం కోసం, పెర్క్స్ మీద ఇన్కమ్ టాక్స్ రీంబర్స్మెంట్, టెక్నీషియన్లకు హెల్పర్లను ఇవ్వడం కోసం యాజమాన్యం దృష్టికి తీసుకుపోవడం జరిగిందని, దానికి యాజమాన్యం సానుకూలంగా స్పందించిందని తెలిపారు. మెడికల్ కాలేజీలో కార్మికుల పిల్లలకు ప్రత్యేక కోటా, రిటైర్మెంట్ అయిన కార్మికులకు అలాగే వివిధ ఏరియాలో పనిచేస్తూ ఒకచోట ఇల్లు ఉన్న కార్మికులకు కూడా ఏరియా వారికి ఆ ఏరియాలోనే మందులు పంపిణీ చేసే విధంగా యాజమాన్యంతో మాట్లాడడం జరిగిందన్నారు. గైర్హాజరు వల్ల ఉద్యోగం కోల్పోయిన కార్మికులకు వన్ టైం సెటిల్మెంట్ కింద ఒకేసారి ఉద్యోగాలు ఇప్పించేలా యూనియన్ మేనేజ్మెంట్ తో మాట్లాడడం జరిగిందని అన్నారు. మారుపేర్ల విషయంలో కూడా యాజమాన్యంతో చర్చించిందని ఈ విషయంపై యాజమాన్యం సానుకూలంగా స్పందించి తర్వాత స్ట్రక్చర్ కమిటీ మీటింగ్లో మాట్లాడదాం అని చెప్పడం జరిగిందని,గుర్తింపు సంఘం ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి ఒక్క హామీని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ తప్పకుండా నెరవేరుస్తుందని, యూనియన్ చేసే పోరాటాలకు వివిధ కార్యక్రమాలకు ఆర్థిక అందించాలని కోరారు. భవిష్యత్తులో కూడా ఇదే సహకారం కార్మికులు యూనియన్ కి అందించి అండగా ఉండాలని ప్రతినిత్యం కార్మికులకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రటరీ జి శ్రీనివాస్ మరియు సుధాకర్ రెడ్డి కాంట్రాక్ట్ వర్కర్, ఇంచార్జ్ నూకల చంద్రమౌళి, బ్రాంచ్ ఆర్గనైజ్ సెక్రటరీ గుడేటి ఐలయ్య,రాజయ్య, భైరవేణి కొమురయ్య, అసిస్టెంట్ పిట్ సెక్రటరీ ఎం.డీ హైమద్ ఖాన్, వర్క్ మెన్ ఇన్స్పెక్టర్ లు నరేష్, సంతోష్, షిఫ్ట్ ఇన్చార్జిలు మరియు మైన్స్ కమిటీ సభ్యులు, సేఫ్టీ కమిటీ సభ్యులు, టెంపుల్ కమిటీ, క్యాంటీన్ కమిటీ సభ్యులు,పిట్ కమిటీ సభ్యులు,కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

మోకాళ్లపై కూర్చొని నిరసన చేసిన సమగ్ర శిక్ష ఉద్యోగులు

- 27వ రోజుకు చేరిన సమగ్ర శిక్షా ఉద్యోగుల నిరవధిక సమ్మె

జయశంకర్ భూపాలపల్లి (నిజం చెపుతాం) జనవరి 4: శాసనసభ ఎన్నికల ముందు ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ సమగ్ర శిక్ష ఉద్యోగులకు ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు సమగ్ర శిక్ష ఉద్యోగులు మోకాళ్లపై కూర్చొని నిరసన తెలిపారు. యూటీఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు నక్క తిరుపతి, కుమారస్వామి, జిల్లా బాధ్యులు రామయ్య, పీఆర్సీ రాష్ట్ర అధ్యక్షుడు పెండ్యాల దేవరాజు మద్దతు తెలిపారు. న్యాయమైన సమస్యలు తీర్చాలని డిమాండ్ చేస్తూ సమగ్ర శిక్షా ఒప్పంద ఉద్యోగులు చేపట్టిన నిరసన దీక్ష శనివారం 26వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా సంఘం రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు కంకల రాజయ్య, జిల్లాఅధ్యక్షులు చాంద్ పాషా, ప్రధాన కార్యదర్శి తోకల వేణు మాట్లాడుతూ.. సమగ్ర శిక్ష ఉద్యోగులను రెగ్యులరైజేషన్ చేయాలని, ఉద్యోగులకు 10 లక్షల హెల్త్ కార్డులు, సమగ్ర శిక్ష మహిళా ఉద్యోగులకు 108 రోజులు వేతనం తో కూడిన ప్రసూతి సెలవులు, 61 సంవత్సరాలు నిండిన ఉద్యోగులకు 20 లక్షల రిటైర్మెంట్ బెనిఫిట్స్. మరణించిన ఉద్యోగ కుటుంబాలకు 15 లక్షలు ఎక్స్రేషియా చెల్లించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ మహిళా ఉద్యోగుల మాదిరిగా అన్ని రకాల సెలవులు ప్రభుత్వం వెంటనే ప్రకటించి, వారి జీవితాలలో వెలుగులు నింపాలని విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. సమగ్ర శిక్ష ఉద్యోగులు చాలీచాలని వేతనంతో అత్యంత దుర్భర పరిస్థితులలో జీవనం గడుపుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. రెగ్యులర్ చేయాలని, లేనిపక్షంలో పే స్కేల్ ప్రకటించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జిల్లా బాధ్యులు మహేందర్ రెడ్డి, చంద్రకళ, నరేష్, రాజు, తిరుపతి, సుదర్శన్, కనకలక్ష్మి, సతీష్, రాజు, కుమార్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క పర్యటనను విజయవంతం చేయాలి ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి

వరంగల్ ప్రతినిధి జనవరి 3 నిజం చెప్పుతా%శీ% వరంగల్ గీసుకొండ మండలం మొగిలిచర్ల గ్రామంలో నూతన సబ్ స్టేషన్ శంకుస్థాపన కు మరియు సభ స్థలాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ ఆదివారం డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క మొగిలిచర్ల గ్రామంలో విద్యుత్ సబ్ స్టేషన్ శంకుస్థాపన చేయనున్నారని అన్నారు ఈ సందర్భంగా సబ్ స్టేషన్ ఏర్పాట్లను సభ స్థలం ఏర్పాట్లను పగడ్బందీగా నిర్వహించాలని పార్కింగ్ స్థలాన్ని మరియు సభకు హాజరై వారికి ఇబ్బందులు కలగకుండా చేపట్టవలసిన జాగ్రత్తలపై సూచనలు చేశారు. పరకాల నియోజకవర్గం ప్రజా ప్రతినిధులు మహిళలు పార్టీ నాయకులు కార్యకర్తలు యువకులు భారీగా తరలి వచ్చి ఉపముఖ్యమంత్రి పర్యటన విజయవంతం చేయాలని కార్యకర్తలకు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు యువకులు కార్యకర్తలు మహిళలు తదితరులు పాల్గొన్నారు

అధికారుల చిన్నచూపు అంధకారంలో గ్రామస్తులు

- సమస్యను పరిష్కరించాలని కోరిన రైజింగ్ స్టార్ యూత్ సభ్యులు:

తంగళ్లపల్లి, జనవరి 4, (నిజం చెపుతాం) రైసింగ్ స్టార్ యూత్ ఆధ్వర్యంలో టెక్స్టైల్ పార్క్ ఇందిరమ్మ కాలనీ గ్రామం సారంపల్లి ఫ్లాట్స్ లో వీధి దీపాలు వెలిగేలా చర్యలు తీసుకోవాలని గ్రామ పంచాయతీ అధికారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా రైజింగ్ స్టార్ యూత్ అధ్యక్షుడు శ్రీరాముల రమేష్ చంద్ర మాట్లాడుతూ,కార్మిక నిలయం అయినటు వంటి ఇందిరమ్మ కాలనీ గ్రామం టెక్స్టైల్ పార్క్ లోని సారంపల్లి ఫ్లాట్స్ లో, గత కొన్ని రోజులుగా వీధి దీపాలు వెలగాక పోవడం వల్ల గ్రామంలో చిమ్మని చీకటి నెలకొన్నదని, ఇప్పుడు చలికాలం కావడంతో తొందరగా చీకటి పడుతుంది చీకట్లో ప్రజలు ఎటు వెళ్లలేక ఇబ్బందులు పడుతున్నారని పని నిమిత్తం ఇతర ప్రాంతాలకు వెళ్లి వచ్చే మహిళలు వృద్ధులు ప్రజలు ఈ చీకట్లో ప్రమాదం బారిన పడుతున్నారని కాలనీలో పూర్తిగా చీకటి ఉండడంతో విష పురిత పాములు తేళ్లు పిచ్చి కుక్కలు సంచరిస్తూ ప్రజలందరినీ భయ భ్రాంతులకు గురి చేస్తున్నాయని, అందువల్ల ప్రజల క్షేమం దృష్టిలో పెట్టుకొని భవిష్యత్తులో ఎలాంటి ప్రమాదాలు జరగకుండా ఉండాలంటే వెంటనే స్ట్రీట్ లైట్ వెలిగేలా సమస్యను పరిష్కరించాలని వినతి పత్రం ఇవ్వడం జరిగింది. కానీ గ్రామ పంచాయతీ కార్యదర్శి సెలవులో ఉండడం వల్ల సంబంధిత గ్రామ పంచాయతీ కారోబార్ రాజ మహేందర్ కి వినతి పత్రం అందివ్వడం జరిగింది. ఇట్టి సమస్యను కార్యదర్శి గారి దృష్టికి తీసుకువెళ్లి సమస్యను పరిష్కారం జరిగే విధంగా చూస్తానని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా కొండి వేణు, కారంపూరీ వినయ్, వంగ శ్రావణ్, కారంపూరీ ప్రశాంత్, ఎం.డి సల్మాన్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు

డాక్టర్ పేర్రాజు దినవాహి (2001 బ్యాచ్) జ్ఞాపకార్థం ఆంకాలజీ ఐసియు ప్రారంభం...

కాకినాడ జిల్లా కాకినాడ సిటీ నిజం బ్యూరో (రామరాజు) జనవరి 4 :- జనవరి 2025: డాక్టర్ పేర్రాజు దినవాహి (2001 బ్యాచ్) జ్ఞాపకార్థం కాకినాడ ప్రభుత్వ జనరల్ హాస్పిటల్, క్యాన్సర్ బ్లాక్‌లో అంకాలజీ ఐసీయూ ప్రారంభించబడింది. ఈ అత్యాధునిక ఐసీయూ చుట్టుపక్కల ప్రాంతంలోని రోగులకు అధునాతన ఆంకాలజీ ఐసీయూ సర్వీసు సేవలను అందించడం లక్ష్యంగా పెట్టుకుంది. ప్రారంభోత్సవ కార్యక్రమంలో కాకినాడ అర్బన్ ఎమ్మెల్యే వనమాడి వెంకటేశ్వరరావు (కొండబాబు), కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం వెంకటేశ్వరరావు (నానాజీ),జిజిహెచ్ సూపరింటెండెంట్ డా.లావణ్య కుమారి వివిధ విభాగాల వైద్య నిపుణులు పాల్గొన్నారు.అదనంగా, మెడిసిన్ బ్లాక్ లో డయాలసిస్ యూనిట్‌లో ఆర్వో ప్లాంట్‌ను ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో డిఎంఈ,రంగరాయ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డివిస్వివిఎల్ నరసింహం పాల్గొన్నారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ గవర్నమెంటు హాస్పిటల్ లో మౌలిక సదుపాయాలను బలోపేతం చేయడం యొక్క ప్రాముఖ్యతను నొక్కిచెప్పారు మరియు వారి అంకితభావం మరియు సహకారం అందించినందుకు రామ్ కోసా మరియు 2001 బ్యాచ్ రంగారాయన్‌లకు (థండర్స్) కృతజ్ఞతలు తెలిపారు.ఆసుపత్రిలో వైద్య సంరక్షణ మరియు సహాయ సేవలను మెరుగుపరిచే ప్రయత్నాలను కొనసాగించాలని సూచించారు..

మానుకోటలో 107 సర్వే నంబర్ లో 1000 కోట్ల ప్రభుత్వ భూమిని ప్రభుత్వం తక్షణమే స్వాధీనం చేసుకోవాలి...

- పూర్తి ఆధారాలతో స్థానిక తహసీల్దార్ గారికి వినతి పత్రం అందజేసిన ఎల్ హెచ్ పీఎస్ (లంబాడి హక్కుల పోరాట సంఘం) రాష్ట్ర అధ్యక్షులు గుగులోతు భీమా నాయక్.
- మహబూబాబాద్ పట్టణంలోని 107 సర్వే నంబర్ లో 1.34 గుంటల ప్రభుత్వ భూమిని ఆక్రమించిన బడా చోర్ కు అప్పుడు సహకరించింది ఎవరు? ఇప్పుడు సహకరిస్తున్నది ఎవరు ?.
- ఎక్కడో ముక్కు మొహం తెలియనీ వారు మహబూబాబాద్ లో వ్యాపారం నిమిత్తం వచ్చి 1000 కోట్ల ప్రభుత్వ భూమిని దర్జాగా అక్రమిస్తే మానుకోట మొనగాళ్లు ఎక్కడ నిద్ర పోయారు?.
- సర్వేనెంబర్ 110 లో, 106 లో ప్రైవేట్ వ్యక్తుల భూములను కూడా భూములతో పాటు గ్రీన్ లాండ్ భూములను కూడా ఆక్రమించుకున్నాడు.
- 1000 కోట్ల ప్రభుత్వ భూమిని ప్రభుత్వమే స్వాధీనం చేసుకోవాలి
- లేనియెడల 1000 మందితో మేమే అక్రమా ఆస్తులను కూలగొట్టి పేదలకు పంచుతాం.
- ప్రపంచ బ్యాంకు దగ్గర వేల కోట్ల అప్పులు తీసుకురావడం కంటే - ఈలాంటి కబ్జాదారులను బొక్కలో వేస్తే తెలంగాణ రాష్ట్ర అప్పులు మొత్తం తీరుతాయి.
- తెలంగాణ రాష్ట్రంలో సంక్షేమ పథకాలు అమలు అవ్వాలంటే రాష్ట్రంలో ఇలాంటి కబ్జాదారుల లిస్టు రాష్ట్రం మొత్తం తీయండి రేవంత్ రెడ్డి. బిమీరే మరో 25 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా కొనసాగుతారు.
- ఆనాడు అధికార టిఆర్ఎస్ పార్టీకి తొత్తుగా వున్నాడు - నేడు కాంగ్రెస్ తొత్తుగా మారాడు (అంటే ఏ పార్టీ అధికారం లోకి వస్తె ఆ పార్టీలో చేరుతాడు).
- వేల కోట్ల ప్రభుత్వ భూములు అన్యక్రాంతమవుతున్నాయని అసెంబ్లీలో మొత్తుకునే కాంగ్రెస్ ఎంఎల్ఏ లు ఇతని పై చర్యలకు అనుమతి ఇస్తారా? లేదా అనేది వేచి చూడాలి.

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, జనవరి 4.(నిజం న్యూస్)మహబూబాబాద్ పట్టణం కేంద్రంలోని 107 సర్వే నంబర్ లో 1.34 ఒక ఎకరం 34 గుంటల భూమిని దర్జాగా కబ్జా చేసి, ప్రభుత్వానికి రావలసిన ఆదాయాన్ని కొల్లగొట్టి గత 30 సంవత్సరాల నుండి అనుభవిస్తున్న బడా చొర్ ను తక్షణమే పిడియాక్ట్ అమలు చేసి జైలుకు పంపాలని గుగులోతు భీమా నాయక్ డిమాండ్చేశారు.మహబూబాబాద్ నడిరోడ్డున ఆనుకొని ఉన్న 1.34 గుంటలలో కోట్ల రూపాయల ప్రభుత్వ భూమిని ఆక్రమించుకొని, ఆ భూమిలో రైస్ మిల్లు, షాపింగ్ కాంప్లెక్స్ దర్జాగా కట్టుకొని, నెలకు కిరాయి ఒక కోటి రూపాయల వసూలు చేస్తూ ప్రభుత్వాన్ని మోసం చేస్తున్న అతన్ని గుర్తించి తక్షణమే ప్రభుత్వం అట్టి భూమిని స్వాధీనం చేసుకోవాలి అని అన్నారు.అప్పటి కలెక్టర్ కూల్చివేతకు ఆదేశాలు ఇచ్చిన ఇప్పటివరకు స్పందించకపోవడం అంటే అధికారుల నిర్లక్ష్యం వలన ప్రభుత్వం భూములు కోల్పోతున్నాము అని అవేదన వ్యక్తం చేశారు.సామాన్యులు పేదలు, జానెడు జాగలో గుడిసెలు వేసుకుంటే గుడిసెలు కూల్చడానికి చేతులు అవుతాయి,కానీ ఇలాంటి బడా చోర్ దర్జాగా కబ్జా చేస్తే అధికారుల చేతులు ఎందుకు రావడం లేదు అని ప్రశ్నించారు.తక్షణమే ఈ భూమిపై విచారణ జరిపించి ప్రభుత్వం భూమిని స్వాధీనం చేసుకోవాలని, లేనియెడల లంబాడి హక్కుల పోరాట సంఘం ఆధ్వర్యంలో ఉద్యమం రాష్ట్రవ్యాప్తంగా తీసుకెళ్తామని హెచ్చరించారు.ఈ పోరాటం ప్రభుత్వానికి అప్పజెప్పేంత వరకు దశలవారీగా నిర్వహిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎల్ హెచ్ పీఎస్ జిల్లా సలహాదారుడు బాణోత్ విష్ణు నాయక్,డోర్నకల్ నియోజకవర్గ ఇన్చార్జి మంగిలాల్ నాయక్, ఎల్ ఎస్ ఓ జిల్లా అధ్యక్షుడు శివ వర్మ నాయక్,వికలాంగుల విభాగం రాష్ట్ర అధ్యక్షుడు రాందాస్ నాయక్,బాలు నాయక్, మానుకోట పట్టణ ఇన్చార్జి సోమజి నాయక్, జిల్లా నేతలు శ్రీను నాయక్,జిల్లా యువజన విభాగం అధ్యక్షులు జవహర్ లాల్ నాయక్,విద్యార్థి విభాగం ఎల్ ఎస్ ఓ ఉపాధ్యక్షుడు వెంకటేష్ నాయక్,భూక్యా రవి నాయక్, గార్ల మండల ఇన్చార్జి రమేష్ నాయక్,సుధాకర్ నాయక్,వీరన్న నాయక్,భూక్యా రమేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

ట్రాఫిక్ నిబంధనలు ప్రతి ఒక్కరికీ తెలిసి ఉండాలి...

- రాష్ట్ర రోడ్డు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో జనవరి 04 (నిజం చెపుతాం)రోడ్డు ప్రమాదాలను నివారించడానికి ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతగా భావించాలి – రాష్ట్ర రోడ్డు రవాణా శాఖ, బి.సి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్,ట్రాఫిక్ నిబంధనలు పాటించడమే కాకుండా రోడ్డు ప్రమాదాలు జరగకుండా ప్రతి ఒక్కరూ ఒక సామాజిక బాధ్యతగా భావించి అరికట్టేందుకు కృషిచేయాలని రాష్ట్ర రవాణా, బి.సి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ సూచించారు.శనివారం మధ్యాహ్నం రోడ్డు భద్రత మాసోత్సవాల పై హైదారాబాద్ నుండి జిల్లా కలెక్టర్లు, ఎస్పీ, సంబంధిత శాఖల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రతి సంవత్సర రోడ్డు భద్రతా వారోత్సవాలు నిర్వహించేదని, రోడ్డు భద్రతా పై అత్యంత ప్రాధాన్యత దృష్ట్యా దీనిని రోడ్డు భద్రత మాసోత్సవాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా నెల రోజుల పాటు రాష్ట్రంలోని అన్ని జిల్లాలు, మండలాలు, గ్రామాల్లో రోడ్డు భద్రతా, ట్రాఫిక్ నిబంధనల పై ప్రజలకు అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని ఆదేశించారు. అన్ని స్కూల్, కళాశాలల్లో ట్రాఫిక్ ట్రాక్ ఏర్పాటు చేసి విద్యార్థులకు ట్రాఫిక్ నిబంధనలు, రోడ్డు భద్రతా పై అవగాహన కల్పించాలని సూచించారు.కార్యక్రమంలో పాల్గొన్న ఆర్ అండ్ బి స్పెషల్ చీఫ్ సెక్రటరీ వికాస్ రాజ్ మాట్లాడుతూ చాలా మందికి ట్రాఫిక్ రూల్స్ తెలియవని అడ్డదిడ్డంగా వాహనాలు నడపటం వల్ల అనేక రోడ్డు ప్రమాదాలు జరిగి ప్రతిరోజూ ప్రాణాలు కోల్పోతున్నారని తెలిపారు. అందువల్ల ప్రమాదాల నివారణకు ప్రజలకు, విద్యార్థులకు అవగాహన కల్పించటం, ర్యాలీలు ఏర్పాటు చేయటం వంటి కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. కళాశాలకు, పాఠశాలల్లో ట్రాఫిక్ నిబంధనల పై అవగాహన కల్పించాలని సూచించారు. రోడ్డు ప్రమాదాలు జరిగినప్పుడు దగ్గరలో ఉన్న ఆసుపత్రికి తరలించేందుకు ప్రాంతాల వారీగా లింక్ ఏర్పాటు చేసి అక్కడి ప్రజలు, వ్యాపారస్తులకు అవగాహన కల్పించాలని సూచించారు. ప్రమాదం జరిగిన వెంటనే 108 కు సమాచారం ఇవ్వడం, దగ్గరలోని ఆసుపత్రికి క్షతగాత్రులను తరలించడం పై అవగాహన కల్పించాలని సూచించారు. కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి మాట్లాడుతూ జిల్లాలో రోడ్డు భద్రత మాసోత్సవాలు పకడ్బందీగా నిర్వహించేందుకు ప్రణాళికలు చేయడం జరిగిందన్నారు.బ్లాక్ స్పాట్ గుర్తించి సైన్ బోర్డులు ఏర్పాటు చేయడం, విద్యాలయాల్లో విద్యార్థులకు ట్రాఫిక్ నిబంధనల పై అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. నిబంధనలు పాటించని వాహన దారుల పై జరిమానాలు వేసేందుకు చర్యలు తీసుకోవాలని పోలీస్, రవాణా శాఖ అధికారులను ఆదేశించారు. రోడ్డు భద్రతా కమిటీ సమావేశాలు తరచుగా నిర్వహించి ఎప్పటికప్పుడు సమీక్ష నిర్వహించడం జరుగుతుందన్నారు. వాహనపై పరిమితికి మించి ప్రయాణం చేయడం, రాంగ్ రోడ్ డ్రైవింగ్, హెల్మెట్ ధరించని, ర్యాష్ డ్రైవింగ్ చేసేవాళ్లను గుర్తించి జరిమానాలు విధించాలని ఆదేశించారు.జిల్లా ఎస్పీ రావుల గిరిధర్, అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్, డిఎస్పీ వేంకటేశ్వర రావు, ఆర్డీఓ సుబ్రమణ్యం, ఆర్.టి. ఓ మానస, పంచాయతీ రాజ్ ఈ ఈ మల్లయ్య, రోడ్లు భవనాలు డి. ఈ సీతారామాంజనేయులు, ఎన్.ఐ.సి. ఐ.ఆర్.ఎ.డి. నుండి మురళీ కృష్ణ, డి.యం ఆర్టీసీ తదితరులు పాల్గొన్నారు.

వినియోగదారుల చైతన్య సదస్సు...

- జిల్లా వినియోగదారుల సంఘాల సమాఖ్య మరియు కొమ్ము చారిటబుల్ ట్రస్ట్

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో జనవరి 04 (నిజం చెపుతాం)వనపర్తి జిల్లా కేంద్రంలో ఉమెన్స్ డిగ్రీ కాలేజ్ నందు తెలంగాణ రాష్ట్రం వినియోగదారుల సంఘాల సమస్య (క్యాట్కో) మరియు కొమ్ము చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నేడు వినియోగదారుల చైతన్య సదస్సు ఏర్పాటు చేయడం జరిగింది. వనపర్తి జిల్లా వినియోగదారుల సంఘాల సమాఖ్య ద్వారా ప్రోగ్రాం చేయడం జరిగింది.ప్రపంచవ్యాప్తంగా టెక్నాలజీ రంగంలో ఏఐ సృష్టిస్తున్న సంచలనాలు అందిరికీ తెలిసిందే. ముఖ్యంగా ఏ అవసరం వచ్చినా సాఫ్ట్‌వేర్ కంపెనీ ఏఐ టూల్స్‌నే ఆశ్రయిస్తున్నాయి. ఈ నేపథ్యంలో వినియోగదారులను ఈ-కామర్స్ మోసాల నుంచి రక్షించడానికి భారతదేశ ప్రభుత్వం కీలక చర్యలు తీసుకుంది. ఏఐ టూల్స్ ద్వారా మోసాలకు అడ్డుకట్ట వేయనుంది. ఆహార, వినియోగదారుల వినియోగదారుల రక్షణను బలోపేతం చేయడానికి అనేక రక్షణ చర్యలను తీసుకుంటున్నట్లు ఇటీవల ప్రకటించారు. ఇందులో ముఖ్యంగా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ద్వారా హెల్ప్‌లైన్, మోసపూరిత మార్కెటింగ్ పద్ధతులను గుర్తించే సాధనాలు అభివృద్ధి చేస్తున్నట్లు వివరించారు. ముఖ్యంగా ప్రధాన ఈ-కామర్స్ కంపెనీలు ఆన్‌లైన్ షాపింగ్ భద్రతను పెంచే విధంగా ఈ చర్యలు తీసుకున్నారు. ఏఐ ఎనేబుల్డ్ నేషనల్ కన్స్యూమర్ హెల్ప్‌లైన్, ఈ-మ్యాప్ పోర్టల్, జాగో గ్రాహక్ జాగో మొబైల్ అప్లికేషన్ వంటి నూతన వినియోగదారుల రక్షణ చర్యలను ప్రభుత్వం రూపొందించింది. దీంతో ప్రముఖ కంపెనీలైన రిలయన్స్ రిటైల్, టాటా సన్స్, జొమాటోతో సహా ప్రముఖ ప్లాట్‌ఫారమ్‌లు ఈ భద్రతా చర్యలను తమ యాప్స్‌లో అందిస్తామని పేర్కొన్నారు. వినియోగదారుల వివాదాల పరిష్కారాన్ని వేగవంతం చేయడంలో గణనీయమైన పురోగతి సాధించామని జాతీయ వినియోగదారుల దినోత్సవ కార్యక్రమంలో శంకర్ లాల్ శౌర్య అన్నారు.ఈ ఏడాది జనవరి నవంబర్ మధ్య జాతీయ కమిషన్‌లో దాఖలైన6,587 కేసులలో 3,628 కేసులను దేశంలోని త్రీ-టైర్ వినియోగదారుల కోర్టు వ్యవస్థ ద్వారా జిల్లా,రాష్ట్ర, జాతీయ స్థాయిలలో పరిష్కరించినట్లు పేర్కొన్నారు. ప్రభుత్వానికి సంబంధించిన ఈ-దాఖిల్ పోర్టల్ 2020లో ప్రారంభించారు. జూన్ 2023లో దేశవ్యాప్తంగా విస్తరించారు. కర్ణాటక, పంజాబ్ మరియు రాజస్థాన్ వంటి రాష్ట్రాలతో పాటు అనేక జిల్లాల్లో ఆన్‌లైన్ ఫిర్యాదుల కోసం 100 శాతం స్వీకరణను సాధించింది.పెరుగుతున్న ఈ-కామర్స్ కొనుగోళ్లు ప్రజలను ఆకర్షిస్తున్నప్పటికీ, వినియోగదారుల భద్రత, మోసాలకు అడ్డుకట్ట వేయడమే తమ లక్ష్యమని క్యాట్కో స్టేట్ ప్రెసిడెంట్ శంకర్ లాల్ చౌరాస్య పేర్కొన్నారు. ముఖ్యంగా సరోగేట్ ప్రకటనలను నియంత్రించేందుకు ఇటీవల వినియోగదారుల రక్షణ అథారిటీ (సీపీఏ) కొత్త మార్గదర్శకాలను రూపొందిస్తుంది. ఇప్పటికే ఉన్న నిబంధనలను పాటించని 13 కంపెనీలకు నోటీసులు జారీ చేసిందని, వినియోగదారుల రక్షణే ముఖ్యమని వివరించారు. ఈ కార్యక్రమంలో చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ కొమ్ము వెంకటేశ్, టీటీయు జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రతాప్ రెడ్డి. ఉమెన్స్ కాలేజీ ప్రిన్సిపల్ ఈశ్వరయ్య, వైస్ ప్రిన్సిపల్ రామరాజు, ప్రవీణ నాగర్ కర్నూలు జిల్లా కన్స్యూమర్, శ్రీనివాస్ రెడ్డి క్యాట్కో పిఆర్ఓ.బంకల రవీందర్ కన్స్యూమర్ యాక్టివిస్ట్,అరవింద్ కన్స్యూమర్ యాక్టివిస్ట్ రెడ్డి, పాల్గొన్నారు

ఘనంగా రెడ్డి సంఘము అధ్యక్షులు రామారెడ్డి పుట్టినరోజు వేడుకలు

నిజం న్యూస్,బిక్కవోలు,జనవరి:04 తూర్పుగోదావరి జిల్లా అనపర్తి నియోజికవర్గం బిక్కవోలు మండలం బలభద్రపురం గ్రామంలో శుక్రవారం నాడు రెడ్డిసంఘం ప్రెసిడెంట్ మరియు శ్రీ అయ్యప్పస్వామి ఆలయ చైర్మెన్ సబ్బేళ్ళ రామారెడ్డి పుట్టినరోజు వేడుకలు పలుచోట్ల ఘనంగా నిర్వహించారు. ముందుగా చేరువువీధి యూత్ ఆధ్వర్యంలో మాజీ సర్పంచ్ కర్రి సత్యనారాయణ రెడ్డి రామారెడ్డికి పూలమాల వేసి శాలువా తో సత్కరించి అక్కడ యూత్ వారిచే ఏర్పాటు చేయబడిన కేక్ కట్ చేయించిపుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు..అలాగే కృష్ణుడు గుడి వద్ద సూరిబాబు ఆధ్వర్యంలో రామారెడ్డి పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు..ఈ వేడుకలు లో ఎంపీటీసీసబ్బేళ్ళసుజాతావీరరాఘవరెడ్డి,బుల్లిరాజు గారి వెంకటరెడ్డి, మరియుచెరువువీధి యూత్ పాల్గొన్నారు

భువనగిరి ఎమ్మెల్యే కుంభంకు నూతన సంవత్సర శుభాకాంక్షలు

- వీరవేల్లి ముదిరాజ్ మత్స్యకార సంఘం కమిటీ

యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో జనవరి 04(నిజం చెపుతాం)భువనగిరి మండల పరిధిలోని వీరవెల్లి గ్రామానికి చెందిన ముదిరాజ్ మత్స్యకార సంఘం నాయకులు భువనగిరి శాసన సభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డిని వీరవేల్లి ముదిరాజ్ మత్స్యకార సంఘం నాయకులు శనివారం హైదరాబాద్ లోని తన నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా వీరవెల్లి ముదిరాజ్ మాత్స్యకార సంఘం నాయకులు వీరవేల్లి గ్రామంలో ఉన్న చెరువులోకి డ్రైనేజి ద్వారా నీరు వచ్చి చేరుతుందని వాటి ద్వారా నీరు కలుషితం అవుతుందని తెలిపారు. డ్రైనేజీ వాటర్ ని తొలగించి కలుషితం కాకుండా అండర్ గ్రౌండ్ డ్రైనేజిని1500మీటర్లు తొలగించాలని కోరారు. అలాగే గ్రామంలో పలు అభివృద్ధి పనులకు సహకరించాలని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డిని కోరారు. గ్రామ అభివృద్ధికి సహకరిస్తానని నాయకులకు ఎమ్మెల్యే కుంభం మాట ఇచ్చిసానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాత్స్య శాఖ అధ్యక్షులు సోకం రాజశేఖర్ ముదిరాజ్ ఉపాధ్యక్షులు బీమరి మచ్చేందర్, కార్యదర్శి సోకం వేమన కృష్ణ, గ్రామశాఖ అధ్యక్షులు రేగు శ్రీశైలం, సభ్యులు బీమరి మల్లేష్, తమ్మల నిలయ్యే పాల్గొన్నారు.

అభివృద్ధి విషయంలో జోరు మీదున్న ఎమ్మెల్యే నల్లమిల్లి

- నల్లమిల్లి నేతృత్వంలో అభివృద్ధి పథంలో అనపర్తి

- అనపర్తి అభివృద్ధి ప్రదాతగా కొనియాడబడుతున్న వైనం

తూర్పుగోదావరి జిల్లా (అనపర్తి)జనవరి 4..,చల్లా శ్రీనివాస్.. జిల్లా ఇంచార్జ్.. నిజం న్యూస్..అనపర్తి నియోజకవర్గాన్ని అక్షర క్రమంలోనే కాక అభివృద్ధి పథంలో కూడా ముందుకు తీసుకెళ్లాలనే సంకల్పంతో ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి నిరంతర కృషి చేస్తున్నట్లు నియోజవర్గ ప్రజలు చర్చించుకుంటున్నారు. ఇటీవల సీఎం చంద్రబాబును కలిసి కొంకుదురు వంతెన నిర్మాణానికి తక్షణమే రెండు కోట్లు నిధులు మంజూరయ్యేలా కృషి చేసిన ఎమ్మెల్యే నల్లమిల్లి ఘనతను పార్టీలకతీతంగా అందరూ అభినందిస్తున్నారు. అలాగే గోదావరి జిల్లాలలో ఎరువుల కోసం రైతులు ఎదుర్కొంటున్న సమస్యను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకురావడంలో ఎమ్మెల్యే నల్లమిల్లి పూర్తిగా సఫలీకృతమాయ్యారని రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఎన్నికల అనంతరం కూటమి ప్రభుత్వం ఏర్పడి, ఆరు నెలలు గడిచిన తర్వాత ముఖ్యమంత్రి చంద్రబాబుతో ఎక్కువ పర్యాయాలు భేటీ అయిన ఎమ్మెల్యే నల్లమిల్లి కావడం విశేషం. సమావేశమైన ప్రతిసారి కూడా సీఎం చంద్రబాబు నల్లమిల్లి ప్రతిపాదనలకు సానుకూలంగా స్పందించడం కొసమెరుపు. అనపర్తి నియోజకవర్గ అభివృద్ధి ప్రధాతగా ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి పేరు గ్రామ గ్రామాన మారు మ్రోగుతుందని నల్లమిల్లి అభిమానులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. నియోజవర్గ వ్యాప్తంగా సీసీ రోడ్ల నిర్మాణం వేగవంతంగా జరుగుతుందని, గోకుల్ షెడ్ల నిర్మాణం కూడా ఊపందుకుందని కూటమి నాయకులు తెలియజేస్తున్నారు. మొత్తం మీద నియోజవర్గం వ్యాప్తంగా నల్లమిల్లి మార్కు స్పష్టంగా కనిపిస్తుందని చర్చ జోరుగా జరుగుతుంది.

మాల మహానాడు జిల్లా అధ్యక్షురాలుగా ఎన్నికైన చప్పిడి సావిత్రి

హుజూర్ నగర్ జనవరి 4 నిజం చెపుతాం న్యూస్మాల మహానాడు జాతీయ అధ్యక్షులు జి చెన్నయ్య ఆదేశాల మేరకుత్వరలో మాలమహానాడు జిల్లా అధ్యక్షురాలు ఎన్నిక - సప్పిడి సావిత్రిమాల మహానాడు జాతీయ అధ్యక్షులు జి చెన్నయ్య ఆదేశాల మేరకు సూర్యాపేట జిల్లా మాలమహానాడు ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరిగింది ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ బీజేపి ప్రభుత్వం రాజ్యాంగంలోని ఒక్కో పేజీ నిచింపుతూ రాజ్యాంగాన్ని మార్చేదిశగా అడుగులు వేస్తుందని దానికి వ్యతిరేకంగా ఎస్సీ, ఎస్టీ బీసీ లు ఏకం కావాలని కోరారు ఇందుకు అనుగుణంగా మాలమహానాడు ముఖ్య కార్యకర్తల నిర్ణయం మేరకు త్వరలో సూర్యాపేట జిల్లా మహిళా అధ్యక్షురాలిని నియమించనున్నట్లు మహిళ రాష్ట్ర కార్యదర్శి సప్పిడి సావిత్రి తెలిపారు

రవీంద్ర భారతిలో సావిత్రిబాయి పూలే ఫౌండేషన్ ఆధ్వర్యంలో అవార్డు గ్రహీతలు

హుజూర్ నగర్ జనవరి4 నిజం చెపుతాం న్యూస్రవీంద్ర భారతిలో సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం సావిత్రిబాయి పూలే ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన సావిత్రిబాయి పూలే అవార్డు గ్రహీతలు హుజూర్నగర్ నియోజకవర్గం నుంచి డాక్టర్ నాగేంద్రరావు ఈ ఎన్ ఐ హాస్పిటల్, డాక్టర్. గంపల శిరీష, సాయి లక్ష్మి ఈ పంచాయతీ కంప్యూటర్ ఆపరేటర్, సావిత్రిబాయి పూలే అవార్డు గ్రహీతలు.కు నిర్వహణ కమిటీ విన్నపం ఒక పోరాటం వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షురాలు చీకూరి లీలావతి మాట్లాడుతూ సావిత్రిబాయికి భారతరత్న ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు అదేవిధంగా బీసీ బడుగు బలహీన వర్గాల నిరుపేద ఆడపిల్లలు ప్రభుత్వ స్కూళ్లలో చదువుతున్నారు వారి ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని అవసరానికి అవసరమైన ఆర్గానిక్ పాడ్స్ని అందించాలని విద్యార్థుల ఆరోగ్యం మంచి గా ఉంటేనే విద్యను అభ్యసించగలుగుతారు సావిత్రిబాయి పూలే కల నెరవేరుతుంది. రాష్ట్ర ప్రభుత్వం సేవా దృక్పథం చేసే ఎన్ జి ఓ లకి ఒక ఎమ్మెల్సీ ప్రకటించాలి చీకూరి.లీలావతి సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు ఈ కార్యక్రమంలో కల్పనా దత్త సావిత్రిబాయి పూలే ఫౌండేషన్ అధ్యక్షులు మీనం గోపి, చైర్మన్ పరమేశ్వరి, నికిత తదితరులు పాల్గొన్నారు

మండల స్థాయి సావిత్రిబాయి జాతీయ మహిళా ఉపాధ్యాయ దినోత్సవ పురస్కారము అందుకొనడం అదృష్టం

- బి సైదా నాయక్ మండల విద్యాధికారి

హుజూర్ నగర్ జనవరి 4 నిజం చెపుతాం న్యూస్ హుజూర్ నగర్ మండల విద్యాశాఖ ఆధ్వర్యంలో మండల విద్యాధికారి అధ్యక్షతన మండల స్థాయి సావిత్రిబాయి అవార్డు పురస్కార కార్యక్రమం స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేయడం జరిగినది.ఈ పురస్కార అవార్డుకి గవర్నమెంట్ హై స్కూల్ హెచ్ఎం పి జయవాణి దేవినీ ఎంపిక చేసి ఎంఈఓ మండల స్థాయి గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయ సంఘాల మండల నాయకులు కలిసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 41 సంవత్సరంలు సర్వీసు పూర్తవడం సావిత్రిబాయి పురస్కారం అందుకున్న జయవాణి దేవిని మండల నోడల్ అధికారి బీరవెల్లి శ్రీనివాస్ రెడ్డి అభినందించారు.ఈ కార్యక్రమంలో గెజిటెడ్ ఉపాధ్యాయులు నలబోలు శ్రీనివాసరెడ్డి,పెనుగొండ శ్రీనివాస్,జవహర్,సంఘ నాయకులు ఎస్టియూ నాయకులు అత్తి వెంకటేశ్వర్లు,పిఆర్టియు నాయకులు మాతంగి ప్రభాకర్ రావు పాల్గొని స్థానిక ప్రభుత్వ మహిళా ఉపాధ్యాయులను కూడా సన్మానించారు ఈ కార్యక్రమంలో విద్యార్థులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

సూర్యాపేట జిల్లా స్థాయిసోషల్ స్టడీస్ టాలెంట్ టెస్ట్ లో విద్యార్థిని ప్రణవి కి ఫస్ట్ ర్యాంక్

నేరేడుచర్ల జనవరి 4, నిజం చెపుతాం న్యూస్: సూర్యాపేట జిల్లా స్థాయి లో ఈరోజు నిర్వహించిన సోషల్ స్టడీస్ టాలెంట్ టెస్ట్ లో దిర్శించర్ల జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలవిద్యార్థిని దామరచర్ల ప్రణవి ఫస్ట్ ర్యాంక్ సాధించి రాష్ట్రస్థాయి సోషల్ స్టడీస్ టాలెంట్ టెస్ట్ కు ఎంపికైనందుకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం.ఈ.ఓ. పుట్లూరి సత్యనారాయణ రెడ్డి ఉపాధ్యాయులు జూకూరి శ్రీనివాస్ శ్రీదేవి వి శ్రీనివాస్ చల్లప్రభాకర్ రెడ్డి ఏ అశోక్ ఎన్ విజయకుమార్ సైదాబీ బి శ్రీనివాస్ నెల్సన్ రాములు ఇందిర విద్యార్థిని నీ అభినందించారు.

ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇల్లలు ఇవ్వాలి

- మండల సిపిఎం పార్టీకార్యదర్శి సిరికొండ శ్రీను సమావేశంలో తెలిపారు.

నేరేడుచర్ల, జనవరి 4 (నిజం చెపుతాం న్యూస్)బీనేరేడుచర్ల సిపిఎం పార్టీ కార్యాలయం అరిబండిభవన్లో మాట్లాడుతు సిపిఎం మండల కార్యదర్శి సిరికొండ శ్రీను పేదలకు ఇందిరమ్మ ఇల్లులు ఇవ్వాలని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం నిరుపేదలకు అందించే ఇందిరమ్మ ఇండ్ల పంపిణీలో రాజకీయాలకు అతీతంగా లబ్ధిదారులను ఎంపిక చేయాలని సీపీఎం పార్టీ మండల కార్యదర్శి సిరికొండ శ్రీను అన్నారు. శనివారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. ఇందిరమ్మ ఇండ్ల కోసం ప్రజలు ఎంతో కాలం నుండి ఎదురు చూస్తున్నారని అన్నారు. ప్రతి నియోజకవర్గానికి పదివేల ఇండ్లు కేటాయించాలని, గత ఉమ్మడి రాష్ట్రంలో నిర్మించిన ఇందిరమ్మ ఇండ్లకు నేటి వరకు బిల్లులు రాలేదని ప్రభుత్వం స్పంధించి వాటికి కూడా బిల్లులు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఇంటి స్థలం లేని వారికి ప్రభుత్వమే భూమి కొనుగోలు చేసి పంపిణీ చేయాలన్నారు. సమావేశంలో అల్వాల శ్రీధర్, చలసాని అప్పారావు, బుడిగ ధనుంజయ, పర్సనబోయిన సైదులు, శ్రీనివాస్ బొప్పన విలోచనారాణి, రాములమ్మ,వెంకటయ్య, తదితరులు పాల్గొన్నారు.

ఏఐటీయూసీ నాయకుడిని పరామర్శించిన జడ శీను

హుజూర్ నగర్ జనవరి 4 నిజం చెపుతాం న్యూస్సివిల్ సప్లై హమాలి యూనియన్ హుజూర్నగర్ గోదాం అధ్యక్షులుగా సుధీరగ కాలం పనిచేసినటువంటి కొత్తపల్లి లక్ష్మయ్య ఈ మధ్యకాలంలో (పెరాలసిస్)అనారోగ్యంతో బాధపడుతున్న లక్ష్మయ్య ను వారి ఇంటి వద్ద పరామర్శించి వారి ఆరోగ్య విషయాలను తెలుసుకున్నారు ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి మేకల శ్రీనివాసరావు జిల్లా అధ్యక్షులు జడ శ్రీనివాస్ గోదాం హమాలి యూనియన్ నాయకులు జక్కులమల్లయ్య బానోతు సైదులు తదితరులు వారు సంపూర్ణ ఆరోగ్యంలుగా కోలుకోవాలని వారు ఆకాంక్షించారు

చందమల్ల మంగమ్మ కు సన్మానం చేసిన ఉపాధ్యాయులు

నేరేడుచర్ల జనవరి 4 (నిజం చెపుతాం న్యూస్): సూర్యాపేట జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలలనందు మధ్యాహ్న భోజన నిర్వాహకురాళ్లకు నిర్వహించిన జిల్లాస్థాయి వంటల పోటీలనందు పాఠశాల తరపున పాల్గొని జిల్లా స్థాయి ద్వితీయ బహుమతి సాధించిన సందర్భంగా పాఠశాల మధ్యాహ్న భోజన నిర్వాహకురాలు చందమల్ల మంగమ్మను ఉపాధ్యాయని ఉపాధ్యాయులు సత్కరించి అభినందించారు ప్రధానోపాధ్యాయులు బట్టు మధు మాట్లాడుతూ పాఠశాల విద్యార్థులకు ప్రభుత్వం కల్పిస్తున్న మధ్యాహ్న భోజన పథకమును తమ సంఘ సభ్యురాళ్లతో కలిసి 15 ఏళ్లుగా నిర్వహిస్తూ విద్యార్థులకు రుచికరమైన పౌష్టికాఆహారము వడ్డిస్తున్న చందమల్ల మంగమ్మ ఇటీవల జిల్లా విద్యాశాఖ నిర్వహించిన జిల్లా స్థాయి వంటల పోటీల్లో ద్వితీయ బహుమతి పొందడం ఆనందదాయకమన్నారుపాఠశాలలలో చక్కగామధ్యాహ్న భోజనం నిర్వహించేవారిని విద్యార్థులు ఎప్పటికీ గుర్తుంచుకుంటారని అన్నారు కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఏం సైదులు రషీద్ ఖాన్ జానకిరాముడు శౌరి వెంకటేశ్వరరావు అన్నపూర్ణ నరసింహారావు, మాధవి, నాగమణి, ఎన్ వి, భానుమతి ,వెంకటరెడ్డి, బికోజి రామ్మూర్తి బాలు శ్రీనివాస్ రెడ్డి శ్రీనివాసరావు లాల్ విజయలక్ష్మి సరస్వతి వీటి పాల్గొన్నారు.

ఒంటి కాలుపై నిల్చుని వినూత్న రీతిలో నిరసన తెలిపిన సివిల్ సప్లై హమాలీలు :...

కామారెడ్డి జిల్లా బాన్సువాడ నియోజకవర్గం జనవరి 4 (నిజం చెపుతాం న్యూస్) బాన్సువాడ ఎంఎల్ఎస్ పాయింట్ వద్ద సివిల్ సప్లై హమాలీల నిరవధిక సమ్మె నాలుగవ రోజుకు చేరింది. హమాలి రేట్ల పెంపుపై జీవో విడుదల చేయాలని ఇతర సమస్యల పరిష్కారం కై శనివారం నాడు సివిల్ సప్లై హమాలీలు ఒంటి కాలు పై నిల్చుని వినూత్న రీతిలో నిరసన కార్యక్రమం తెలియజేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఏ ఐ టి యు సి జిల్లా ఉపాధ్యక్షుడు దుబాస్ రాములు మాట్లాడుతూ హమాలి కార్మికుల సమస్యలు పరిష్కారం అయ్యేవరకు ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పుట్టి సాయిలు, గువ్వ సాయిలు, బక్కని బాలరాజ్, బిహనుమాన్లు, ఆర్ హనుమాన్లు, గంపల సాయిలు, రాపర్తి సాయిలు, జై భూమయ్య, ధర్మం చిన్న సాయిలు, భూదవ్వ తదితరులు పాల్గొన్నారు

పెయింటింగ్ వర్కర్స్ కి లేబర్ ఇన్సూరెన్స్ కార్డుల పంపిణీ

- మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కొణతం చిన్న వెంకటరెడ్డి.

నేరేడుచర్ల జనవరి 4, నిజం చెపుతాం న్యూస్: రాజీవ్ గాంధీ బిల్డింగ్ పెయింటింగ్ వర్కర్స్ యూనియన్ మీటింగ్ నిర్వహించడ జరిగింది. నేరేడుచర్ల పెయింటింగ్ యూనియన్ అధ్యక్షుడు సయ్యద్ హుస్సేన్ అధ్యక్షతన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కొణతం చిన్న వెంకటరెడ్డి మునిసిపల్ చైర్మన్ బచ్చలకూరి ప్రకాష్ పెయింటింగ్ వర్కర్స్ యూనియన్ కి అండగా ఉండి లేబర్ ఇన్సూరెన్స్ కార్డులు పంపకం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఐ ఎన్ టి యు సి మండల అధ్యక్షుడు నన్నెపంగా శీను, యూనియన్ ప్రధాన కార్యదర్శి సందీప్, ట్రెజరీ ఇంజమూరిమల్లయ్య,, కార్యవర్గ సభ్యులు పున్నయ్య బండ నాగేష్, శ్రీరాములు తదితరులు పాల్గొనడం జరిగింది.

రాఘవా పూర్‌లో ఉచిత పశు వైద్య శిభిరం

సంగా రెడ్డి నారాయణ ఖేడ్ ప్రతినిధి జనవరి 04 (నిజం చెపుతాం)న్యాల్కల్ మండలం రాఘవాపూర్ గ్రామం లో శనివారం నాడు జిల్లా పశు ఘణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో పశు సంవర్ధక శాఖ సహకారం తో ఉచిత పశువైద్య శిభిరం నిర్వహించడం జరిగిందని న్యాల్కల్ మండల పశు వైద్యాధికారి డాక్టర్ ఘణేస్ అన్నారు.ఈ సందర్భంగా గ్రామం లోని గల పునర్ ఉత్పత్తికి యోగ్య మైన పశువులను పరీక్షించి తగిన మందులు అందజేశారు. మరియు పాడి పశువుల పోషణ. దూడల ఆరోగ్య సమస్యల పై రైతులకు అవగహన కల్పించారు. ఈ కార్యక్రమంలో 6 పశువులకు గర్భస్థ పరీక్షలు. 9 పశువులకు సాధారణ చికిత్సలు. 2 పశువులకు గర్భదారణ టీకాలు 20 దూడలకు నట్టలనివారణ మందులు వేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో డా ఘణేస్ తో పాటు గోపాల మిత్ర సూపర్ వైజర్ తుక్కారెడ్డి. గోపాల మిత్రలు చంద్రయ్య. జనార్దన్ రెడ్డి. ధనరాజ్. ఉసెని. గ్రామ పాడి రైతులు పాల్గొన్నారు

చర్లపల్లి రైల్వే టర్మినల్ ప్రారంభోత్సవానికి ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఆహ్వానించిన రైల్వే అధికారులు

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ జనవరి 4 (నిజం చెబుతాం) జనవరి 6 వ తేదీ (సోమవారం) ప్రారంభం కానున్న చర్లపల్లి న్యూ టెర్మినల్ కి రావాల్సిందిగా ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ని మర్యాద పూర్వకంగా కలిసి ఆహ్వానించిన రైల్వే అధికారులు.

మల్లాపూర్ డివిజన్ ప్రజలకు అందుబాటులో మల్లాపూర్ థీమ్ పార్క్ - పనులను పరిశీలించిన ఎమ్మెల్యే బండారి, కార్పొరేటర్ పన్నాల,

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ జనవరి 4 (నిజం చెబుతాం)మల్లాపూర్ డివిజన్ పరిధిలో సుమారు నాలుగు కోట్ల రూపాయలతో అత్యాధునిక హంగులతో, ఆహ్లాదమైన థీమ్ పార్కులో జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి స్థానిక కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వచ్చే సంక్రాంతి పండుగ తరువాత థీమ్ పార్కును ప్రారంభించుకుందామని తెలిపారు, నియోజకవర్గంలో అత్యంత సుందరంగా తయారవుతున్న థీమ్ పార్క్ పనులు త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులో కి తీసుకుని రావాలని అధికారులను ఆదేశించారు. అలాగే కొన్ని సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి ఇంజినీరింగ్ అధికారి ఏ ఈ శ్రవంతి, స్థానిక నాయకులు తండా వాసుగౌడ్, ఫైళ్ల ప్రవీణ్, పద్మరెడ్డి, దయాకర్ రెడ్డి, బుసాని రఘు, ప్రభాకర్ రెడ్డి, నర్సింగ్ రావు, శీలం ప్రవీణ్,రఘు పాల్గొన్నారు.

రోడ్డు భద్రతపై అవగాహన మాసం



మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ జనవరి 4 (నిజం చెబుతాం) రోడ్డు భద్రతపై అవగాహన నెలలో భాగంగా ఉప్పల్ ఎక్స్ రోడ్లో క్యాబ్ డ్రైవర్లు సీటు బెల్టు అవగాహన సీట్ బెల్ట్ ఉల్లంఘించిన డ్రైవర్లతో ఉప్పల్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ లక్ష్మీ మాధవి మాట్లాడుతూ గతంలో కూడా సీట్ బెల్ట్ గణేశా అదే కార్యక్రమాన్ని చేయడం జరిగిందని చెప్పింది డ్రైవర్ తో పాటు పక్కన కూర్చున్న వాళ్లు కూడా స్టేట్మెంట్ పెట్టుకోవాలని అనివార్య కారణాల వల్ల ఏదైనా జరిగితే సీట్ బెల్ట్ తో పాటు కారులో ఉండే బెడ్ రూమ్లో మనిషిని కాపాడుతాయని అవగాహన కల్పించడం జరిగింది ఈ కార్యక్రమంలో ఉప్పల్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ లక్ష్మీ మాధవి ఆర్ ఎస్ ఐ నరేష్ ఏ ఎస్ ఐ మాధవరావు అందుబాటులో ఉన్న పీఎస్ ఏఆర్ సిబ్బందితో అవగాహన కార్యక్రమం నిర్వహించారు,

సీతక్క కు ఘనస్వాగతం పలికిన షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

- 35కోట్ల రూపాయలతో పలు అభివృద్ధి కార్యక్రమాలు

షాద్ నగర్ నిజం చెపుతాం జనవరి 4 రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ కేశంపేట్ రోడ్డు ముఖ్య కూడలి వద్ద మంత్రి సీతక్కకు షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఘన స్వాగతం పలికారు.మధురాపురం గ్రామ ప్రజల మధుర జ్ఞాపకాన్ని గుర్తుంచుకుంటానని తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్, గిరిజన సంక్షేమ, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క ఆనందం వ్యక్తం చేశారు. శనివారం రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గం ఫరూక్ నగర్ మండలం మధురపురం గ్రామంలో పలు అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాల కార్యక్రమాల కోసం పర్యటించారు. స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఆధ్వర్యంలో జరిగిన పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొనడానికి వచ్చిన మంత్రి సీతక్క, కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డిలకు గ్రామస్తులు భారీ స్వాగతాన్ని ఏర్పాటు చేశారు. గ్రామ మహిళలు ఊరి పొలిమేరలో బోనాలతో స్వాగతం పలికారు. మంత్రికి మహిళలు తిలకం దిద్ది గ్రామంలోకి ఆహ్వానించారు. గ్రామంలో సుమారు 8 కోట్ల రూపాయల నిధులతో కమ్మదనం నుండి మధురాపురం, షేరిగూడ వరకు బిటి రోడ్డు నిర్మించేందుకు మంత్రి చేతుల మీదుగా ఎమ్మెల్యే శంకర్ తో కలిసి శంకుస్థాపన చేశారు. అదేవిధంగా గ్రామంలో కమ్యూనిటీ హాల్ భవనాన్ని మంత్రి, ఎమ్మెల్యే శంకర్ ఇరువురు కలిసి ప్రారంభించారు. లాంఛనంగా ప్రారంభించారు.మహిళా సంఘాల అభివృద్ధి కోసం రూ 50 కోట్ల చెక్కును మంత్రి చేతుల మీదుగా అందజేశారు. అదేవిధంగా మహిళా సమాఖ్య భవనాన్ని ప్రారంభోత్సవం చేశారు. గ్రామంలో ప్రజలు మంత్రి సీతక్కకు కనివిని ఎరుగని రీతిలో స్వాగతం పలుకుతూ పూలవర్షం కురిపించారు. ప్రజలు చూపిన ఆదరాభిమానాలకు ఎమ్మెల్యే శంకర్ స్పందిస్తూ ఇంత పెద్ద ఎత్తున తమకు స్వాగత సత్కారాలు ఏర్పాటు చేసిన గ్రామ ప్రజలకు రుణపడి ఉంటానని గ్రామాన్ని అన్ని విధాల అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. గ్రామంలో ఇంత పెద్ద ఎత్తున ప్రజలు ప్రతి ఇంటి నుండి తరలి రావడం శుభ సూచకమని ఎమ్మెల్యే శంకర్ స్పష్టం చేశారు.మంత్రి సీతక్క మాట్లాడుతూ,, మహిళలు అన్ని రంగాల్లో ఆర్థికంగా అభివృద్ధి చెందాలనే మహిళ శక్తి,ఈవెంట్ మేనేజ్మెంట్ పథకాలు చేపడుతున్నట్లు గిరిజన సంక్షేమ శాఖ మంత్రి సీతక్క తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహిళల క్షేమం గురించి ఆలోచించే ఉచిత బస్సుని ఇవ్వడం జరిగింది. ఇన్ని పథకాలని అమలు చేస్తున్న మన ముఖ్యమంత్రిని గత ప్రభుత్వం నాయకులు ఓర్వలేక పోతున్నారు అనడంలో ఎలాంటి సందేహం లేదన్నారు. గత ప్రభుత్వంలో వాళ్ళు చేసింది ఏమి లేదు. షాద్ నగర్ నియోజకవర్గం డెవలప్మెంట్ సిసి రోడ్డు బిటి రోడ్లు ఇచ్చే బాధ్యత నాది కాబట్టి తప్పకుండా చేస్తానని మాట ఇచ్చారు.నియోజకవర్గ పరిధిలోని మధుల పూర్,నందిగామ మండలంలోని అప్పరెడ్డి గూడ,వీర్లపల్లి, చేగురు గ్రామపంచాయతీ లలో పలుఅభివృద్ధి కార్యక్రమలలో పాల్గొన్నారు. ప్రభుత్వం పేద,మధ్య తరగతి మహిళల కోసం ఎన్నో పథకాలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీసుకొని వచ్చారని దీనిపై బీఆర్ఎస్ కళ్ళలో నిప్పులు పోసుకున్నారని వాపోయారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డి,నీరటి వాసు కాశీనాథ్ రెడ్డి శ్యాంసుందర్ రెడ్డి, విశ్వం, చెన్నయ్య, పురుషోత్తం రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, జిల్లా పరిషత్ సీఈవో కృష్ణారెడ్డి, మరో అధికారి

సురేష్, షాద్ నగర్ ఆర్డిఓ సరిత, ఎంఆర్ఓ పార్థసారధి, ఎంపీడీవో బన్సిలాల్, వ్యవసాయ శాఖ అధికారి నిశాంత్ కుమార్, తదితర ప్రభుత్వ శాఖలకు సంబంధించిన అధికారులు తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలలు,కళాశాలలో వసతుల కల్పనకు కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట

- ఏఎంసీ మాజీ చైర్మన్ బట్టు కిషన్ రెడ్డి..

మాడ్గుల డిసెంబర్ 04 (నిజం చెపుతాం):తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటు అనంతరం పదేండ్ల బిఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో పట్టించుకునేవారు కరువై సర్కారు బడులు,ప్రభుత్వ జూనియర్,డిగ్రీ కళాశాలల్లో కనీస వసతులు కరువై పేద, మధ్యతరగతివర్గాల విద్యార్థులు ఇబ్బందులు పడ్డారని మాజీ ఏఎంసీ చైర్మన్ మాడ్గుల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బట్టు కిషన్ రెడ్డి అన్నారు.మండలం లోనికొల్కులపల్లి జడ్.పి.హెచ్.ఎస్, ఎంపిపిఎస్ లలో మా సొంత నిధులతో పాటు,కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి25 లక్షల రూపాయలు,మన ఊరు మనబడి ద్వారా 50 లక్షలు, వందేమాతరం ఫౌండేషన్ ద్వారా 20 లక్షల రూపాయలతో పాటు పలువురు ఎన్ ఆర్ ఐలు, దాతల సహకారంతో కోటి రూపాయలకు పైగా నిధులతో వివిధ అభివృద్ధి పనులు చేపట్టినట్లు ఆయన చెప్పారు.మాడ్గుల మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాల,ఎంపిపిఎస్ తో పాటు కస్తూర్బాగాంధి బాలికల విద్యాలయం, జె.పి.నగర్,పెద్ద మాడ్గుల , నర్సాయపల్లి మండలపరిషత్ ప్రాథమిక పాఠశాలల్లో వసతుల కల్పన,అధనపు గదుల నిర్మాణం,మరమ్మతు పనులకు కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, అభ్యుధయ భారత్ ఫౌండేషన్ చైర్మన్ సూధిని పద్మారెడ్డి ల చొరవతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి10 కోట్ల 43 లక్షల రూపాయల నిధులు మంజూరుచేయడం హర్షదాయకం అని ఆయన పేర్కొన్నారు.వసతుల కల్పనకు 8.43 కోట్లు మంజూరు చేయగా

ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అధనపు గదుల నిర్మాణం, మరమ్మతులకు 2కోట్ల రూపాయలు మొత్తంగా10.43 కోట్ల రూపాయల నిధులు మంజూరుతో పాఠశాలలో మెరుగైన వసతులు అందుతాయని చెప్పారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో నిధుల మంజూరు కోసం కృషిచేసిన ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి,అభ్యుధయ భారత్ ఫౌండేషన్ చైర్మన్ సూధిని పద్మారెడ్డి లకు,మాడ్గుల మండల ప్రజలందరి తరపున కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు కాంగ్రెస్ మండల అధ్యక్షులు, ఏఎమ్ సి మాజీ చైర్మన్ బట్టు కిషన్ రెడ్డి చెప్పారు.

వినాయక్ నగర్‌లో కొనసాగుతున్న సీవరేజీ పనులను పరిశీలించిన కార్పొరేటర్ సీఎన్ రెడ్డి

జూబ్లీహిల్స్ జనవరి 04 (నిజం చెపుతాం న్యూస్)జూబ్లీహిల్స్ నియోజకవర్గం రహమత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ సీఎన్ రెడ్డి ఇటీవల వినాయక్ నగర్‌లో జరుగుతున్న మురుగునీటి పారుదల పనులను పరిశీలించారు 9.40 లక్షల విలువైన ఈ ప్రాజెక్ట్ కొత్త పైప్‌లైన్ వేయడం ద్వారా ఈ ప్రాంతంలో డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరచడం లక్ష్యంగా పెట్టుకుంది నివేదికల ప్రకారం పనులు తుది దశకు చేరుకున్నాయి ఈ తనిఖీలో సీఎన్ రెడ్డి వెంట కాంట్రాక్టర్ స్థానిక నాయకులు సింగరి శ్రీనివాస్ కేశవులు ఉన్నారు ఈ ప్రాంతంలో దీర్ఘకాలికంగా ఉన్న పౌరసమస్యలను పరిష్కరించాల్సిన అవసరాన్ని కార్పొరేటర్ పర్యటన తెలియజేస్తుందివినాయక్ నగర్‌లో మురుగునీటి పారుదల పనులు నగరంలోని డ్రైనేజీ మౌలిక సదుపాయాలను మెరుగుపరచడానికి విస్తృత చొరవలో భాగంగా ఉన్నాయి సమర్థవంతమైన వ్యర్థాల నిర్వహణ పారిశుద్ధ్య వ్యవస్థల అవసరాన్ని ఇతర ప్రాంతాలలో ఇలాంటి ప్రాజెక్టులు చేపట్టబడ్డాయి సీఎన్ రెడ్డి వంటి స్థానిక నాయకులు కార్పొరేటర్ల ప్రమేయం కమ్యూనిటీ సమస్యలను పరిష్కరించడంలో అభివృద్ధి ప్రాజెక్టులు నివాసితుల అవసరాలకు అనుగుణంగా ఉండేలా చేయడంలో నిబద్ధతను ప్రదర్శిస్తుంది.

గోల్కొండ కోట శ్రీ జగదాంబిక మహంకాళి (ఎల్లమ్మ తల్లి) గుడి హుండీ లెక్కింపు...-1,25,394 రూపాయలు

గండిపేట్, జనవరి 4 (నిజం చెపుతాం): గోల్కొండ కోట శ్రీ జగదాంబిక మహంకాళి (ఎల్లమ్మ తల్లి) దేవాలయం హుండీ లెక్కింపు కొనసాగింది. ఆలయం ఈవో వసంత ఆధ్వర్యంలో ఈ హుండీ లెక్కింపు కొనసాగింది. ఈ హుండీ లెక్కింపు మూడు నెలల తర్వాత లెక్కింపు కొనసాగిందని ఈవో తెలిపారు. హుండీ లెక్కింపులో 1,25,394 రూపాయలు ఆదాయం వచ్చినట్లు పేర్కొన్నారు. ఈ హుండీ లెక్కింపులో అర్చకులు సర్వేష్, మాజీ చైర్మన్ కే. అరవింద్, వృత్తి పని వారి సంఘం అధ్యక్షులు శివశంకర్, సంగం సభ్యులు ఆర్. నర్సింగ్ రావు, సాయిబాబా, శంకర్ పటేల్, నవీన్, సురేష్ తోపాటు తదితరులు పాల్గొన్నారు.

ఎంపీ రఘునందన్ రావు ను కలిసిన భాజపా నాయకులు

గండిపేట్ జనవరి 4 (నిజం చెపుతాం): మెదక్ పార్లమెంట్ సభ్యులు రఘునందన్ రావు ను శనివారం ఆయన నివాసం లో మర్యాదపూర్వకంగా కార్వాన్ బిజెపి నాయకులు కలిశారు.బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర సీనియర్ నాయకులు అర్జున్ కుమార్, బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యాలయం సహకార దర్శి ప్రభు పూజారి, నరేష్ రెడ్డి ప్రదీప్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

సీఎం సహాయ నిధి పేద ప్రజలకు వరం

- ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి..

మాడ్గుల జనవరి 04 (నిజం చెపుతాం): సీఎం సహాయనిది పేద ప్రజలకు వరం అని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు.మాడ్గుల మండలంలోని నల్ల చెరువు గ్రామానికి చెందిన కేంచ వెంకటమ్మకు సీఎం సహాయ నిధి నుండి మంజూరైన 18 వేల రూపాయల చెక్కును హైదరాబాదులోని ఎమ్మెల్యే నివాసంలో బాధిత కుటుంబ సభ్యులకు శనివారం అందజేశారు. అదేవిధంగా నల్లచెరువు గ్రామానికి చెందిన వడ్డేపల్లి నవీన్ గౌడ్ నూతన సంవత్సరం సందర్భంగా ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డిని కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపినట్టు ఆయన వివరించారు.ఈ కార్యక్రమంలో సురేందర్ రెడ్డి,మాజీ వార్డ్ సభ్యులు శ్రీశైలం,వెంకటయ్య, కృష్ణ,శివ గౌడ్,కట్ట శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

రహదారి భద్రతా మాసోత్సవాలు...

భద్రాచలం జనవరి 4 (నిజం చెబుతాం న్యూస్) ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:రవాణా శాఖ, భద్రాచలం యూనిట్ కార్యాలయం ఆధ్వర్యం లొ, జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాలు -2025 సందర్భముగా,సంగం వెంకట పుల్లయ్య ,ఎం వి ఐ ఆధ్వర్యం లొ జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలొప్రదానోపాధ్యాయురాలు రమ సమక్షంలొ ఇంపాక్ట్ సంస్థ మోటివేషనల్ స్పీకర్ జవ్వాది వేంకటేశ్వర బాబు చే విద్యార్థినులకు రోడ్డు ప్రయాణ భద్రత మీద అవగాహన కార్యక్రమం నిర్వహించ బడినది.రోడ్ ప్రమాదమనగా ఏమిటి? ప్రమాదాలు ఎలా జరుగుతాయి? ప్రమాదాలలొ రకములు, ప్రమాదములకు హేతువులు, సిగ్నల్ లైట్లు పనిచేసేవిధానము, రోడ్డు పైన వేసే లైన్ల వివరాలు, ఉపయోగాలు, రోడ్డు పక్కన ఎర్పాటు చేసే సైన్ బోర్డుల రకాలు, వాటి ఉపయోగాలు, మానవ తప్పిదాలైన మద్యం సెవించి వాహనం నడపటం, సెల్ ఫోన్ డ్రైవింగ్, రాష్ డ్రైవింగ్, అతి వేగంగా వాహనం నడపటము, హెల్మెట్ లేకుండా నడపటము, సీటు బెల్టు లేకుండా నడపటము, రాంగ్ రూట్ లో ప్రయాణము చేయడము, రాంగ్ సైడ్ నుంచి ఓవర్ టేక్ చేయడం వలన కలిగే నష్టాలు, వాహనం సిగ్నల్స్ వాడటం వలన ఉపయోగాలు తెలియజేయడమైనది.అదే విధంగా ఎం వి ఐ మాట్లాడుతూ.. ప్రమాద రహిత భారత దేశంగా తీర్చిదిద్దడానికి.ఇంటి నుంచి బయటకు వెళ్ళేది, క్షేమంగా మళ్ళీ ఇంటికి తిరిగి రావడానికె అనిమరువకండి,రోడ్డు ప్రమాదం అనేది దేవుడిచ్చిన పాపం కాదు, మానవుడు చేసుకున్న పాపం, అని తెలియ

జేశారు.విధ్యార్థినులు నేర్చుకున్న విషయాలను ఆచరిస్తూ, ఇంటిలో బందువులకు, మిత్రులకు తెలియజెయాలని కోరినారు.సుమారు 200 మంది విధ్యార్థినులు, ఉపాధ్యాయినిలు పాల్గొన్నారు.

ఏబీవీపీ నూతన కార్యవర్గం ఎన్నిక

మాడ్గుల జనవరి 04 (నిజం చెపుతాం)అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ కడ్తాల్ నగర నూతన కమిటీని తెలంగాణ రాష్ట్ర ఏబీవీపీ సంయుక్త కార్యదర్శి కందాడి శ్రీరామ్ ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్టు ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు క్యామ శ్రీకాంత్ తెలిపారు. కడ్తాల్ నూతన కార్యవర్గ కార్యదర్శిగా నేనావత్ పవన్, ఉపాధ్యక్షులుగా ఉమేష్, సంయుక్త కార్యదర్శిగా శ్రీకాంత్, స్టూడెంట్ ఫర్ డెవలప్మెంట్ కన్వీనర్ గా అఖిల్, క్రీడా కన్వీనర్ గా గణేష్, విద్యార్థి సేవ కన్వీనర్ గా దశరథం, కార్యవర్గ సభ్యులుగా నరేందర్, సందీప్ పవన్, దిలీప్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్టు క్యామ శ్రీకాంత్ వివరించారు.ఈ కార్యక్రమంలో కర్తల్ మండల కేంద్రంలోని వివిధ పాఠశాలల, కళాశాలల విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

నెహ్రూ కప్‌లో ఫైనల్స్‌కి చేరిన కేఎన్ఆర్ లెవెన్,డార్క్ లెవెన్ జట్లు...

భద్రాచలం జనవరి 4 (నిజం చెబుతాం న్యూస్) ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:భద్రాచలం జూనియర్ కళాశాల క్రీడా మైదానంలో తాళ్లూరి భారతి దేవి జ్ఞాపకార్థం, తాళ్లూరి పంచాక్షరయ్య చారిటబుల్ ట్రస్ట్ సౌజన్యంతో నడుస్తున్న 29 వ నెహ్రూ కప్ ఫ్రైజ్ మనీ క్రికెట్ టోర్నమెంట్ లో భాగంగా శనివారం నాడు జరిగిన పోటీలలో డార్క్ లెవెన్, కొత్తగూడెం జట్టు, కే ఎన్ ఆర్, భద్రాచలం జట్టు ఫైనల్ కు చేరుకున్నాయి. శనివారం ఉదయం జరిగిన మ్యాచ్ లో ముందుగా టాస్ ఓడి బ్యాటింగ్ చేసిన భద్రాద్రి స్పోర్ట్స్ జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్లకు 168 పరుగులు సాధించారు. ఈ జట్టులోని ర్లోటక్స్ 64 పరుగులు,నాగేంద్ర గౌడ్ 23 పరుగులు చేశారు. 169 పరుగుల విజయ లక్ష్యంతో బ్యాటింగ్ ప్రారంభించిన కే ఎన్ ఆర్ భద్రాచలం జట్టు 19.5 ఓవర్లలో 169 పరుగులు సాధించి విజయం సాధించి ఫైనల్ లో అడుగు పెట్టారు. ఈ జట్టులోని ప్రతీక్ 54 పరుగులు, వినయ్ గౌడ్ 46 పరుగులు, చాంద్ పాషా 22 పరుగులు సాధించారు. ఈ మ్యాచ్ లో మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ గా వినయ్ గౌడ్ కు ఐటిసి పిఎస్ పిడి యూనియన్ నాయకులు సానికొమ్ము శంకర్ రెడ్డి, పర్యావరణ ప్రేమికులు గోళ్ళ భూపతిరావు, నెహ్రూ కప్ గౌరవ సలహాదారులు ఎస్.కె అజీమ్ లు అందించారు.మధ్యాహ్నం జరిగిన రెండవ మ్యాచ్లో వైఎంసిసి ఇల్లందు జట్టు టాస్ గెలిచి ముందుగా బ్యాటింగ్ చేశారు. నిర్ణీత 20 ఓవర్లలో 143 పరుగుల స్కోర్ సాధించారు. 144 పరుగుల విజయ లక్ష్యంతో బ్యాటింగ్ ప్రారంభించిన డార్క్ లెవెన్ కొత్తగూడెం జట్టు ఒక బంతి మిగిలి ఉండగా 144 పరుగులు సాధించి విజయం సాధించారు. డార్క్ లెవెన్ జట్టులోని పైడిపల్లి శ్రీనివాస్ కు మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డును భద్రాచలం పట్టణ ఎస్సై విజయలక్ష్మి, భద్రాచలం గవర్నమెంట్ హాస్పిటల్ సూపరింటెండెంట్ రామకృష్ణ, ప్రముఖ కాంట్రాక్టర్ బిలిపిల్లి రంగారెడ్డి లు అందజేశారు.ఈ కార్యక్రమంలో నెహ్రూ కప్ ఫౌండర్ తోటమల్ల వెంకట బాలయోగి, అధ్యక్షులు అట్లూరి శ్రీధర్, ఉపాధ్యక్షులు గుమ్ములూరి శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి దాట్ల శ్రీనివాసరాజు, కన్వీనర్ ఎస్.కె సలీం,

కోశాధికారి కుంచాల సదానందం, సహాయ కార్యదర్శి మడిపల్లి నాగార్జున, ఉదయ్, రమేష్, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

బి.ఆర్ అంబేద్కర్ గారి ఐటిఐ కాలేజీ ప్రిన్సిపాల్ మర్యాదపూర్వకంగా కలిసినటువంటి హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ టీం

తల్లాడ జనవరి 4(నిజం చెప్తాం) ఈరోజు తమిళనాడు పాండిచ్చేరి రాష్ట్రం యానం జిల్లా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పాలిటెక్నికల్ కాలేజీ జ్యోతిరావు పూలే ఐటిఐ కాలేజీ నీ మర్యాదపూర్వకంగా కలిసి నటువంటి హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ నేషనల్ ప్రెసిడెంట్ డాక్టర్ బొడ్డపాటి దాసు హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ నేషనల్ ఉమెన్స్ వింగ్స్ ప్రెసిడెంట్ ఏనుముల రుక్మిణి హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ తెలంగాణ స్టేట్ ప్రెసిడెంట్ తేల్లూరి చిన్న ఏసు అదే విధంగా గత నాలుగు సంవత్సరాల నుండి చట్టాలపై వాటి హక్కులపై సమాచార హక్కు చట్టం వినియోగదారులకు చట్టం బాల్య వివాహ చట్టం బాల కార్మిక చట్టం విద్యా హక్కు చట్టం ఫోక్సు చట్టం తదితర చట్టాలపై గత నాలుగు సంవత్సరాలు నుండి దీర్ఘంగా పనిచేస్తున్న సమయంలో కాకినాడ పట్టణములు నందు అవేర్నెస్ మీటింగ్లు చూసినటువంటి పాండిచ్చేరి విద్యావంతులు ప్రొఫెసర్ మా పాండిచ్చేరి రాష్ట్రంలో మీయొక్క అవేర్నెస్ మీటింగ్లు పెట్టగలరని అడగగా వెంటనే స్పందించి డాక్టర్ బోటపాటి దాసు ఈరోజు యానం జిల్లాలో మీటింగు పెట్టడం జరిగినది

శ్రీ అభయాంజనేయస్వామి దేవాలయ ట్రస్ట్ బోర్డ్ కమిటీని నియమించిన ఎమ్మెల్యే తెల్లం

భద్రాచలం జనవరి 4 (నిజం చెబుతాం న్యూస్) ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:భద్రాచలం నియోజకవర్గశాసనసభ్యులుప్రజాసేవకులు డా??తెల్లంవెంకట్రావు,సూచనలమేరకు భద్రాచలం పట్టణంలోని ప్రముఖ శ్రీ అభయాంజనేయ స్వామి వారిదేవాలయ కమిటీ చైర్మన్'గాగూడూరి వివివి సుదర్శన్ రావునిట్రస్ట్ బోర్డ్ డైరెక్టర్లుగా 1.చుక్కా సుధాకర్ 2.చేగొండి శ్రీనివాస్ 3. చుక్కా సతీష్ కుమార్ 4.బచ్చు సాగర్ 5.పరిసె రాఘవరావు 6. ముత్యాల వెంకటరమణలను నియమిస్తూ,ఆలయ ప్రాంగణంలో ఆ ఆంజనేయ స్వామివారి ఆశీస్సులు పొందుకునేలా కొత్తగా దేవునిసేవలోనిమగ్నమయ్యేందుకు కొలువుదీరిన నూతన సభ్యులతో ప్రమాణం చేయించడం జరిగింది.ఈ కార్యక్రమంలో.స్థానిక భద్రాచలం మండల నాయకులు రత్నం రమాకాంత్ బొంబోతుల రాజీవ్, కొండిశెట్టి కృష్ణమూర్తి, అరికెళ్ళ తిరుపతిరావు పెద్దినేని శ్రీనివాస్ ఎండి నవాబ్ , చింతాడి చిట్టిబాబు, నర్రా రాము భీమవరపు వెంకటరెడ్డి, చింతాడి రామకృష్ణ, మామిడి పుల్లారావు,యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ ఉపాధ్యక్షులు గాడి విజయ్, పుల్లగిరి నాగేంద్ర, గాడి రాజేష్, ఆకుల రామకృష్ణ, ప్రవీణ్, అరుణ్ భక్తులుపాల్గొన్నారు.

పంచాయతీ కార్మికుడికి ఆర్థిక సహాయం....

భద్రాచలం జనవరి 4 (నిజం చెబుతాం న్యూస్) ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:పట్టణంలోని నాలుగో వార్డ్ పరిధిలోని ప్రజలు మరోసారి వారి ఔరత్యాన్ని చాటుకున్నారు. తమ ఆరోగ్యాన్ని సైతం లెక్కచేయకుండా పారిశుద్ధ్య పనులు నిర్వహిస్తున్న పంచాయతీ కార్మికులకు అండగా నిలిచారు. వివరాలు కెళ్తే పట్టణ పరిధిలోని నాలుగో వార్డ్ మాజీ వార్డ్ మెంబర్ బండారు శరత్ బాబు నేతృత్వంలో వార్డు అభివృద్ధి కమిటీ సభ్యులు తమ నివాస గృహాల వద్ద పారిశుద్ధ్య పనులు నిర్వహిస్తున్న పంచాయతీ కార్మికుడు పూజారి శ్రీనివాస్ అనారోగ్య బారిన పడిన విషయాన్ని తెలుసుకొని అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో 12,500 కార్మికుడు అందించి ఆదర్శంగా నిలిచారు. ఈ సందర్భంగా మాజీ వార్డ్ మెంబర్ బండారు శరత్ బాబు మాట్లాడుతూ అనునిత్యం పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుతున్న పంచాయతీ కార్మికులకు ప్రతి ఒక్కరు అండగా ఉండాలని కోరారు. నాలుగో వార్డ్ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో కరోనా సమయంలో కూడా పంచాయతీ కార్మికులకు ఆర్థిక సహకారాన్ని అందించామని అదేవిధంగా తర్వాత కాలంలో కూడా పంచాయతీ కార్మికులకు అనేక రూపాలలో సహాయ సహకారాలు అందించామని గుర్తు చేశారు. కార్మికుడైన పూజ శ్రీనివాస్ అనారోగ్య భారీన పడిన విషయాన్ని అభివృద్ధి కమిటీ సభ్యులు దృష్టికి తీసుకుని వెంటనే అందరూ స్వచ్ఛందంగా సహాయం అందించేందుకు ముందుకు వచ్చారని భవిష్యత్తులో కూడా ఈ వార్డు కమిటీ ఇదే ఐక్యతతో మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐడియా రవికుమార్ గంగిరెడ్డి రమణారెడ్డి పి వరబాబు కే మల్లేశ్వరరావు ఆర్ రాముడు సిహెచ్ మధుసూదన్ రావు సిహెచ్ ప్రసాద్ సిహెచ్ తేజస్విని వనమా వీరభద్రరావు ఎస్టి ఫిరోజ్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల జీవితాలతో శ్రీ చైతన్య విద్య సంస్థల ఆటలు...

- ఫీజుల కోసం విద్యార్థులను వేధిస్తున్న యాజమాన్యం

భద్రాచలం జనవరి 4 (నిజం చెబుతాం న్యూస్) ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:భద్రాచలం పట్టణంలోని శ్రీ చైతన్య విద్యాసంస్థల యాజమాన్యం విద్యార్థుల జీవితాలతో ఆటలాడుతున్నారు. ఫీజులు విషయంలో విద్యార్థులను ఎటువంటి ఇబ్బందులు గురి చేయవద్దని విద్యాశాఖ అధికారులు ఇన్ని జీవోలు విడుదల చేసిన మాకేం పట్టదు అన్నట్టుగా వ్యవహరిస్తూ ఫీజులు కట్టకపోతే పరీక్షలు రాసేది లేదని విద్యార్థులను మానసిక శోభకు గురి చేయడమే కాకుండా ఆ పాఠశాల ఉపాధ్యాయులు సకాలంలో ఫీజులు చెల్లించలేని విద్యార్థులను శారీరకంగా కూడా హింసిస్తున్నారని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. విద్యా హక్కు చట్టం ప్రకారం తీసుకోవాల్సిన ఫీజుల కంటే అధికంగా వసూలు చేయడమే కాకుండా ఏజెన్సీ చట్టాలను తుంగతుర్తి ఈ ప్రాంతంలో కార్పొరేట్ విద్య పేరుతో నాసిరేఖపు విద్యను అందిస్తూ లక్షల్లో ఫీజులు వసూలు చేస్తున్న శ్రీ చైతన్య విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలని విద్యార్థులు తల్లిదండ్రులు కోరుతున్నారు. అర్హత లేని ఉపాధ్యాయులను నియమించుకొని ఫలితాలలో వెనక పడుతున్న శ్రీ చైతన్య విద్యాసంస్థలు ఫీజులు వసులో మాత్రం ముందంజలో ఉంటున్నారు. విద్యా హక్కు చట్టం ప్రకారం 25% ఎస్టి, ఎస్సీ బీసీ విద్యార్థులకు ఉచిత విద్యను అందించాల్సిందిగా కనీసం ఒక్కరి కూడా ఉచిత విద్య ఏమో గాని కనీసం ఫీజులు రాయితీలు కూడా కల్పించకపోగా పాత్రికేయుల పిల్లలు కూడా ముక్కు పిండి ఫీజులు వసూలు చేస్తున్నారంటే శ్రీ చైతన్య స్కూల్ యాజమాన్యం ఏ స్థాయిలో చట్టాలను ఉల్లంఘిస్తుందో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. పాఠశాల నిర్వహణ కూడా హస్తవ్యస్తంగా ఉండటంతో పాటు కనీసం సేఫ్టీ వాళ్ళు కూడా లేకపోవడం అంతేకాకుండా చైతన్య విద్యాసంస్థల బస్సులు కూడా శిథిలవసరకు చేరి ప్రమాదకరంగా ఉన్నప్పటికీ ఇటు విద్యాధికారులు గాని ఇటు రవాణా శాఖ అధికారులు గానీ చైతన్య స్కూల్ వైపై కన్నెత్తి కూడా చూడకపోవటం విమర్శలకు తామునిస్తుంది. పాత్రికేయులకు 50 శాతం ఫీజులో రాయితీ ఇవ్వాలని జీవో ఉన్నప్పటికీ చైతన్య యాజమాన్యం మాత్రం పాత్రికేయులను అవమానిచ్చే పద్ధతిలో వారి పిల్లల్ని టార్గెట్ చేసి ఫీజు కట్టకపోతే పరీక్ష రాయించమని వేధింపులు గురి చేస్తున్నారంటే ప్రభుత్వ జీవులపై చైతన్య విద్యాసంస్థలకు ఎటువంటి గౌరవం ఉందో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. ఇప్పటికైనా ఉన్నత అధికారులు చైతన్య విద్యా సంస్థలపై చర్యలు తీసుకోకపోతే పలు ప్రెస్క్లబ్బుల పాత్రికేయులు స్వచ్ఛంద సంస్థల నిర్వాహకులు గిరిజన సంఘం నాయకులు చైతన్య విద్యాసంస్థలపై ఉన్నత అధికారులకు ఫిర్యాదు చేసేందుకు సిద్ధమవుతున్నారని తెలుస్తుంది.

జిసిసి కార్మికుల సమస్యలు పరిష్కరించకుంటే సమ్మె ఉధృతం చేస్తాం...

- సిఐటియు నాయకులు బండారు శరత్ బాబు...
- 4 వ రోజు సమ్మెను ప్రారంభించిన ప్రముఖ వ్యాపారవేత్త పల్లంటి దేశప్ప

భద్రాచలం జనవరి 4(నిజం చెబుతాం న్యూస్) ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:జిసిసి కార్మికులు సమస్యలు పరిష్కరించకుంటే సమ్మెను ఉధృతం చేస్తామని సిఐటియు పట్టణ నాయకులు బండారు శరత్ బాబు హెచ్చరించారు. నాలుగో రోజు సమ్మె శిబిరాన్ని ప్రముఖ వ్యాపారవేత్త లయన్ పల్లంటి దేశప్ప పూలమాలలు వేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో సిఐటియు నాయకులు బండారు శరత్ బాబు మాట్లాడుతూ బిసిసి కార్మికుల ఎగుమతులు దిగుమతులు రేకుల కు సంబంధించిన ఒప్పందాన్ని ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని లేని పక్షంలో సమ్మెను ఉధృతం చేస్తామని అన్నారు. భద్రాచలం ఏజెన్సీలో గిరిజన సహకార సంస్థ ద్వారా సివిల్ సప్లై అందించు ధాన్యం అన్ని రేషన్ షాపులకు చేరవేసే కార్మికులకు చెల్లించాల్సిన ఎగుమతి దిగుమతి రేట్లు ఒప్పందం ప్రకారం ఇవ్వకుండా అధికారులు మేన మీసాలు లెక్కపెడుతున్నారని విమర్శించారు. తక్షణమే జిసి కార్మికుల సమస్యలు పరిష్కరించాలని లేనిపక్షంలో సమ్మెను ఉధృతం చేస్తామని, జీసీ కార్మికుల సమ్మెకు మద్దతుగా అన్ని రంగాల కార్మికులను కూడగడతామని హెచ్చరించారు. ప్రముఖ వ్యాపారవేత్త పల్లంటి దేశప్ప సమ్మెను ప్రారంభించి కార్మికులకు సంఘీభావాన్ని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు గడ్డం స్వామి నకిరేకంటి నాగరాజులు పాల్గొనగా, జిసిసి కార్మికులు ప్రసాదు, శేషు, లోకేష్, రామారావు, ముత్తయ్య, పాండు, మోహన్, రవి, వీర్రాజు తదితరులు దీక్షలో కూర్చున్నారు.

పేద దళితులకు పక్కా ఇల్లు ఇవ్వాలి

- అధ్యక్షుడు అల్లాడి పాల్ రాజ్

భద్రాచలం జనవరి 3 (నిజం చెబుతాం న్యూస్)ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మాల మహానాడు ఆధ్వర్యంలో స్థానిక ఏం సి కాలనీలో మీటింగు జరిగింది ఈ సమావేశానికి భద్రాద్రి జిల్లా అధ్యక్షుడు అల్లాడి పాల్ రాజ్ హాజరై మాట్లాడుతూ ఇల్లు లేని నిరుద్యోగులకి ఈ గవర్నమెంట్లు గత 30 సంవత్సరాలుగా ఇల్లు లేకుండా జీవించే ఈ దళితుల కష్టాలు ఎప్పుడు తీరతాయి, గత పది సంవత్సరాల లో డబల్ బెడ్ రూమ్ ఇస్తారని చెప్పి ఎదురుచూస్తూ ఈన్ని సంవత్సరాలు దాటిన తర్వాత ఈ గవర్నమెంట్ లోనైనా ఇల్లు వస్తదని ఎదురుచూస్తూ కాలక్షేపం చేస్తున్న, ఈ దళితులు మొర ఆలకించేది ఎవరు ఇల్లు లేని ఈ దళిత పేదల గోస పట్టించుకునే నాధుడే కరువయ్యాడు, ఇంకా డబల్ బెడ్ రూములు కట్టేది లేదని ఈ అభాగ్యులకు ఇల్లు రావని ఆయన ఆవేదన వ్యక్త పరిచారు గత ప్రభుత్వంలో ఇల్లు రాక ఇబ్బంది పడుతున్న ఈ దళితులకి ఈ ప్రభుత్వం లోనైనా దళిత పేదల కు ఇందిరమ్మ ఇల్లు వస్తాయని ఎదురుచూపు చూస్తూ ఆశలు పెట్టుకున్న వారందరికీ కన్నీరే మిగిలిందని, భద్రాచలంలో డబుల్ బెడ్ రూములు ఎప్పుడు కడతారు ఈ నిరుపేదలకు ఎప్పుడు ఇల్లు ఇస్తారని చెప్పి ఆయన ఆవేశం వ్యక్తం చేశారు, ఈ కార్యక్రమంలో ప్రమీల రాజు బర్ల రామకృష్ణ సుజాత కనకరాజు మేరీ శ్యాము సాగర్ శాంతి ఏసు తదితరులు పాల్గొన్నారు.

లిఫ్ట్ 4 పైపులైన్ పొడిగించాలని పినపాక ఎమ్మెల్యే పాయం కి వినతి పత్రం అందజేత

- మొరంపల్లి బంజర్ ఆయకట్ట రైతులు

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి సత్యనారాయణ: జనవరి 4 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలం మొరంపల్లి బంజర్ గ్రామంలో శ్రీ వెంకటేశ్వర ఎత్తిపోతల పథకం 4 లిఫ్ట్ క్రింద దాదాపు 300 ఎకరాలకు సాగునీరు అందవలసి ఉన్నదని లిఫ్ట్ నుండి నీళు వచ్చిన తర్వాత సుమారుగా 3 కి!మీ! వరకు వెళ్లి రైతుల పొలాల్లోకి వెళుతున్నాయని ఈ క్రమంలో ఆయకట్టు క్రింద చివరి ఉన్న రైతులకు నీళ్లు అందడం లేదు అని దీనివలన రైతులు చాలా ఇబ్బంది పడుతున్నారని మా సమస్యకు పరిష్కారం కొరకు దారం పూర్ణమ్మ పొలం నుండి బత్తిన హరినారాయణ పొలం వరకు పైపులైన్ ను మంజూరు చేయగలరని ఈ పైపులైనుకు రెండు కుండీలు వాటికి గేట్ వాల్స్ ఏర్పాటు చేయగలరని వినతి పత్రాన్ని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు కి అందజేసిన మొరంపల్లి బంజర్ ఆయకట్ట రైతులు తక్షణమే స్పందించి పొలాల్లోకి వెళ్లే నీటిని పరిశీలించి తగు అధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరిస్తానని తెలియజేసిన పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు ఈ యొక్క కార్యక్రమానికి బూర్గంపాడు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, రైతులు, కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు

మహాత్మ జ్యోతిరావు పూలే బీసీ వెల్ఫేర్ బాలికల పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ

- తెలంగాణ రాష్ట్ర అటవీ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ పాదెం వీరయ్య

భద్రాచలం జనవరి 4 (నిజం చెబుతాం న్యూస్) ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:విద్యార్థులకు నాణ్యమైన భోజనం,మెరుగైన మౌలిక సదుపాయాలు అందించే బాధ్యత మాది,మాప్రభుత్వానిది.భద్రాచలం నియోజకవర్గంలోని –ఎంజేపీటీబీసీ వెల్ఫేర్ బాలికల గురుకుల పాఠశాలను సందర్శించిన తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ పొదెం వీరయ్య పాఠశాలను, తరగతి గదులను, స్టోర్ రూమ్ను, వంటగదిని, వాష్ రూంలను, డ్రైనేజీని క్షుణ్ణంగా పరిశీలించడం జరిగింది.పాఠశాల భవనంలో విద్యార్థులు ప్రశాంతంగా చదువుకునే వాతావరణాన్ని కల్పించడానికి కొన్ని మార్పులకు సూచనలు చేయడం జరిగింది. త్వరలో భద్రాచలం నియోజకవర్గం కు యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ మోడల్.స్కూల్.మంజూరవ్వబోతుందని తెలియచేయడం జరిగింది.ఈ సందర్భంగా భోజన విరామ సమయంలో కళాశాల విద్యార్థినిలతో కలిసి ముచ్చటిస్తూ – భోజనం చేయడం జరిగింది.ఈ కార్యక్రమం భద్రాచలం పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించగా నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు హాజరవడం జరిగింది.విద్యార్థులు చన్నీళ్లతో స్నానం చేస్తున్న సమస్యను అధ్యాపకులు వారి దృష్టికి తీసుకురాగానే, త్వరలోనే సోలార్ హీటర్ ఏర్పాటుకు కృషి చేస్తామని తెలియచేయడం జరిగింది.

పంట పొలాలకు వేళ్ళాలంటే భయపడుతున్న గిరిజన రైతులు...

- స్థానిక ఎమ్మెల్యే, రాష్ట్ర మంత్రి వర్యులు పోంగులేటీ జర స్పందించండి.
- ఎస్సారెస్పీ కాల్వ దాటాలంటే కాలువలో మునిగి రైతులు వెళ్లాల్సిన పరిస్థితి.

తిరుమలాయపాలెం జనవరి 4 నిజం చెబుతాం న్యూస్,,,మండల పరిధిలోని బచ్చోడూ తండా గ్రామానికి చెందిన రైతులు తమ పంట పొలాలకు వెళ్లాలంటే తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. భక్త రామదాసు పథకంలో భాగంగా కాలువల ద్వారా చెరువులకు నీళ్లు నింపడం జరుగుతుంది. ఈ సందర్భంగా నిండిన కాలువ దాటి అవతల వైపు వ్యవసాయ పనుల నిమిత్తం కాలువ దాటాల్సి వస్తుంది.. ఈ సందర్భంగా గిరిజన రైతులు,కులీలు తమ పంట పొలాలకు వేళ్లే దారి లేక ఎస్సారెస్పీ కాల్వ దాటి అవతల వైపు వెళ్లాల్సీ వస్తుంది . కాల్వలో నీళ్లలో మునుగుతూ వెళ్లాల్సిన పరిస్థితి ఎదుర్కొవాల్సి వస్తుందనీ,వ్యవసాయ పనుల నిమిత్తం రైతులు,మహీళలు తమ పంట పొలాలకు వెళ్లాలంటే నీళ్లలో జలగాలు, పాములు వంటి కీటకాలు కుడుతున్నాయని. స్థానిక ఎమ్మెల్యే రాష్ట్ర మంత్రి పోంగులేటీ శ్రీనివాస్ రెడ్డి చొరవ తీసుకొని తమ సమస్యను పరిష్కరించాలని కోరుతున్నారు.

అమరావతికి మారనున్న దశ...

రాజధాని అమరావతి పనులను కూటమి ప్రభుత్వం పరుగులు పెట్టిస్తోంది. ఇప్పటికే సీఆర్డీఏ భవనం పనులను సీఎం చంద్రబాబు పునఃప్రారంభించారు. ఇప్పుడు ఐకానిక్ భవనాల నిర్మాణంపై దృష్టి సారించింది. గవర్నమెంట్ కాంప్లెక్స్‌లో భాగమైన జీఏడీ టవర్స్, హెచ్ఓడీ టవర్స్, హైకోర్టు, అసెంబ్లీ భవనాల ర్యాఫ్ ఫౌండేషన్లు గతంలోనే పూర్తయ్యాయి.ఆంధ్రప్రదేశ్ రాజధానిగా అమరావతి నిర్మాణం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రాష్ట్ర ప్రభుత్వం ఏకంగా 60 వేల కోట్ల రూపాయల అంచనాలతో తొలిదశ పనులకు ఏపీ ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. రాజధాని ప్రాంతంలో మౌళిక సదుపాయల కల్పనకు ఈ టెండర్లు ఆహ్వానించింది. ఆసియన్ డెవలప్‌మెంట్ బ్యాంక్ ఆర్థిక సహకారంతో ఈ పనులు ప్రారంభించనుంది.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రాజధాని అమరావతి నిర్మాణ పనుల పునరుద్ధరణకు ప్రతిష్టాత్మకంగా , వడివడిగా అడుగులు వేస్తోంది. నూతన సంవత్సరంలో ప్రపంచ బ్యాంకు, ఏషియన్ డెవలప్‌మెంట్ బ్యాంకు(యె డి బి) నిధుల సహకారంతో మౌలిక సదుపాయాల అభివృద్ధి పనులకు సంబంధించిన ఈ–టెండర్ల ప్రక్రియను ప్రారంభించింది. సీఆర్‌డీఏ (ఈ మేరకు పక్కా ప్రణాళికలు తయారు చెసి వాటిని సమయబద్ధంగా అమలు చేసేందుకు సన్నాహాలను ప్రారంభించి. రహదారులు, డ్రెయిన్లు, మంచినీటి సరఫరా, విద్యుత్, ప్లాంటేషన్ వంటి ప్రాథమిక అవసరాలపై ప్రత్యేక దృష్టి పెడుతోంది ప్రభుత్వం. ముందుగా వాటిపైనే దృష్టి సారించింది. కార్యాచరణకు సిద్ధమైంది. ప్రజల అవసరాలకు అనుగుణంగా నూతన మౌలిక సదుపాయాల కల్పన చేయాలన్న లక్ష్యంతో ముందుకు వెళ్తోంది.

తొలుత సీఆర్డీఏ చేపట్టనున్న గృహనిర్మాణ ప్రాజెక్టులో జీ+18 విధానంలో 12 టవర్లలో 1,200 ఫ్లాట్లు నిర్మిస్తారు. మొత్తం నిర్మాణ ప్రాంతం 20,89,260 చదరపు అడుగులు. హ్యాపీనెస్ట్ ప్రాజెక్టు నిర్మాణాన్ని గత ప్రభుత్వం ఆధ్వర్యంలో 2018లో ప్రారంభించాలని ప్రకటించగా, చాలా మంది ఆ ఫ్లాట్ల కోసం బుకింగ్ కూడా చేసుకున్నారు. అయితే నిధుల లేమి, ప్రభుత్వం మార్పు తదితర కారణాల వలన ఈ ప్రోజెక్ట్ నిర్మాణం కార్యాచరణ దాల్చలేదు.రాజధాని నిర్మాణంలో భాగంగా మొత్తం రూ.1,206 కోట్లు వ్యయంతో ప్రధాన మౌలిక సదుపాయాల ఏర్పాటుకు టెండర్లు ఆహ్వానించారు. జోన్ 5బీ పరిధిలో రూ. 603 కోట్లతో రహదారులు, డ్రెయిన్లు, మంచినీటి సరఫరా, సీవరేజీ వ్యవస్థ, దక్ష్, ప్లాంటేషన్ పనులు చేపడతారు. ఈ పనులు తుళ్లూరు, అబ్బరాజుపాలెం, బోరుపాలెం, దొండపాడు, రాయపూడి గ్రామాలను కవర్ చేస్తాయి. అంతేకాక వరదనీటి నిర్వహణ కోసం రూ. 1,585.96 కోట్లు కేటాయించగా వీటికి రెండు మూడు రోజుల్లో టెండర్లను పిలవబోతున్నారు..జనాభా పెరిగి, ట్రాఫిక్ రద్దీ భరించలేని స్థాయికి చేరి, దాన్ని తగ్గించేందుకు, కొత్త ప్రాంతాలకు అభివృద్ధిని విస్తరించేందుకు చాలా నగరాల్లో ఔటర్ రింగ్‌రోడ్డులు నిర్మించారు. అమరావతి ఓఆర్ఆర్ మాత్రం దానికి పూర్తిగా భిన్నం. అమరావతితో పాటు చుట్టుపక్కల ప్రాంతాలూ ప్రణాళికాబద్ధంగా అభివృద్ధి చెందాలన్న లక్ష్యంతో రాజధానికి, ఓఆర్ఆర్‌కు ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేసింది.అమరావతి అవుటర్ రింగ్ రోడ్డుని ఎక్కువ మలుపులు లేకుండా నిర్మించేందుకు ప్రభుత్వం యోచిస్తోంది. ఇటీవల ఓఆర్ఆర్ అలైన్‌మెంట్‌పై ఎన్హెచ్ఏఐ, ఆర్ అండ్ బీ, సీఆర్డీఏ అధికారులతో సమీక్షించిన ముఖ్యమంత్రి ఫనల్ అలైన్మెంట్ను నిర్ణయించగా, ఓఆర్ఆర్ అలైన్‌మెంట్‌కి సీఆర్డీఏ ఇప్పటికే ఎన్ఓసీ జారీ చేసింది. ఆర్ అండ్ బీ శాఖ కూడా ఎన్ఓసీ జారీ చేస్తే, ఆ ప్రతిపాదనను ఎన్హెచ్ఏఐ కేంద్ర ఉపరితల రవాణా శాఖ ఆమోదం కోసం పంపిస్తుందని అధికార వర్గాలు తెలిపాయి. ఈ ప్రక్రియ రెండు మూడు నెలలలోనే పూర్తయ్యి. అవుటర్ రింగ్ రోడ్ పనులను సత్వరమే ప్రారంభించాలని ప్రభుత్వం యోచిస్తోంది.రాజధానిలోకి ప్రవేశించడానికి ఎంట్రన్స్‌గా ఉన్న సీడ్ యాక్సెస్ రహదారికి సమాంతరంగా మరో రెండు రోడ్లను కూడా ఇదే స్థాయిలో అభివృద్ధి చేసి జాతీయ రహదారి ఎన్హెచ్–16 కి అనుసంధానం చేయాలని అధికారులు నిర్ణయించారు. దీనికి సంబంధించిన ప్రణాళికలు శరవేగంగా సిద్ధం చేస్తున్నారు. సీడ్ యాక్సెస్ రోడ్డుకు సమాంతరంగా ఉండే ఈ–11, ఈ–13 రోడ్లను కూడా జాతీయ రహదారికి అనుసంధానం చేయనున్నారు. ఇది పూర్తయిన తర్వాత అమరావతికి అన్ని ప్రాంతాల నుండి సత్వరమే చేరుకోవచ్చు.

– కథనం: సి.హెచ్.ప్రతాప్